ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
18-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 290 పేజీలు: 14 వెల: 6.50


**బిజెపి నేత నవనీత్ కౌర్‌పై పార్టీ ర్యాలీలోనే దాడులు**

**హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష సక్సెస్**

5లో

# రాష్ట్రానికి పెట్టుబడుల వరద



**● విశాఖలో రూ. 84 వేల కోట్ల ప్రాజెక్టును 29న ప్రారంభించనున్న ప్రధాని మోడీ ● 25 వేల ఉద్యోగాలకు అవకాశం ● రూ. 30 లక్షల కోట్లు లక్ష్యంగా చర్యలు ● కొత్త పారిశ్రామిక విధానాలకు భారీగా స్పందన: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో తీసుకుని వచ్చిన విధానాలు, ప్రణాళికలకు మంచి స్పందన లభిస్తోందని సిఎం నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వేర్వేరు పోస్టుల్లో చంద్రబాబు పలు విషయాలు వెల్లడించారు. ఆయన నూతన పారిశ్రామి విధానాల అమలులోకి తీసుకుని వచ్చిన తరువాత జాతీయ అంతర్జాతీయ స్దాయిలో పెట్టుబడులు అనుహ్యంగా భారీ వచ్చాయన్నారు.రూ 84 వేల కోట్ల పెట్టుబడితో 25 వేల ఉద్యోగాలు కల్పించే భారీ ప్రాజెక్టుకు నవంబర్ 29న విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేస్తున్నట్లు ప్రకటించారు.

ఎపి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పాలసీలపై సీఎం చంద్రబాబు సభా ముఖంగా ప్రకటన చేశారు. గడిచిన ఐదేళ్లలో 227 ఎంవోయూలు జరిగినా పైసా పెట్టుబడి రాష్ట్రానికి రాలేదని సిఎం చంద్రబాబు అన్నారు. పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు మనుగడ సాధించలేని పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి ఎపి దేశంలోనే నెంబర్ వన్‌గా ఉండాలనే ఈ పాలసీలు తీసుకువచ్చామని, ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతామని స్పష్టం చేశారు. రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల మందికి ఉపాధి రావాలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన అన్నారు. ప్రభుత్వ నూతన పాలసీలు అప్పుడే ఫలితాలను ఇస్తున్నాయని రెండు భారీ ప్రాజెక్టులు రాష్టానికి వచ్చాయని చంద్రబాబు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం ఎన్టీపీసీ సంస్థ ముందుకు వచ్చిందని ఈ నెల 29న విశాఖపట్నం జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారని సిఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. మూడు దశల్లో మొత్తం రూ. 84 వేల 700 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ ప్రాజెక్టు వస్తోందని, ఎన్టీపిసితో పాటు ఎపి జెన్కో కూడా సంయుక్తంగా ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉంటారని తెలిపారు.

రిలయన్స్ సంస్థ కూడా 65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందని, రాష్ట్రంలో పరిశ్రమలు వస్తే వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులకు ఉందని స్పష్టం చేశారు.ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలనేది ప్రభుత్వ విధాన మని, అదే సమయంలో రూ.83 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికిరావాలని ఆశిస్తున్నామని చంద్రబాబుతెలిపారు. 175 నియో >>2

## ఒంగోలు వద్ద ఘోర ప్రమాదం

### ముగ్గురు బాలురు మృతి

**ఒంగోలు, నవంబరు 17, ప్రభాతవార్త:** దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని, వేదనను మిగిల్చింది. తన లేని కుటుంబంలో తన ఇద్దరు బిడ్డలను చూసుకుని బ్రతుకుతున్న ఓ తల్లికి కుమారులు ఇద్దరి మృతి తీవ్ర మనోవేదనకు గురి చేసింది. మరో కుటుంబంలో ఇంటర్‌మీడియట్ చదువుతున్న విద్యార్థి చేతికి అందివస్తాడనుకున్న కుటుంబానికి ఆదివారం జరిగిన ప్రమాదంలో మృత్యువాతకు గురి కావడంతో వారి తల్లిదండ్రుల మనోవేదన అంతా ఇంతా కాదు. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలు నగర పరిధిలోని తొమ్మిదో డివిజన్ పరిధిలో కొప్పోలు గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు బాలురు మృతి చెందారు. ఈ విషాద సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. స్థానిక కొప్పోలు మాల పల్లెకు చెందిన పల్లెదార యశ్వంత్(17), అదే ప్రాంతానికి అన్నదమ్ములు అయిన వద్దే అశ్విన్(13), వద్దే వికాస్(11) ఒంగోలు పట్టణం నుంచి తిరిగి స్కూటీపై తమ ప్రాంతానికి తిరిగి వెళ్తున్నారు. ఈ క్రమంలో కొప్పోలు వచ్చిన ట్యాంక్ పక్క నుంచి వెళ్లే క్రమంలో ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వెనుక చక్రాలకింద స్కూటీతోసహా పడిపోయారు. ఈ ప్రమాదంలో యశ్వంత్, అశ్వినిలు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర >>2

# త్వరలో మరో ఆరు ఎయిర్‌పోర్టులు



### సాధ్యాసాధ్యాల అధ్యయనానికి 2.27 కోట్లు: మంత్రి జనార్ధన్ రెడ్డి

### ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో 9 అంశాలపై అధ్యయనం

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అదనంగా మరో 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధిలో భాగంగా.. ఆ ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం రూ.2.27 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని, అన్నవరం, తాడేపల్లిగూడెం, ఒంగోలు ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రతిపాదిత ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని, కార్గో సేవలను పెంచడం ద్వారా ప్రయాణీకులకు మరింత విస్తృతంగా సేవలు అందించాలన్న ఆలోచన సాకారం అవుతుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధి సాధ్యాసాధ్యాలపై ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించడం జరిగింద న్నారు. దీంతో ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదిత ఎయిర్ పోర్టుల అభివృద్ధికి తగిన భూమి గుర్తించి, నివేదికలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

దీనికి సంబంధించి కుప్పంలో 1501 ఎకరాలు, నాగార్జున సాగర్ - 1670 ఎకరాలు, తాడేపల్లి గూడెం-1123 ఎకరాలు, శ్రీకాకుళం-1383 ఎకరాలు, తుని - అన్నవరం 787 ఎకరాలు, ఒంగోలు - 657 ఎకరాలు ఎయిర్ పోర్టు అభివృద్ధికి తగిన భూమి అందు బాటులో ఉన్నట్లు కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదికను అందించడం జరిగింది. అనంతరం ప్రతిపాదిత 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి గుర్తించిన భూమిలో సాధ్యాసాధ్యాలపై ముందస్తు అధ్యయనంకు ప్రాథమికంగా 9 అంశాలకు సంబంధించి, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒక సాంకేతిక కమిటీ, అక్కడ అధ్యయనం చేయనుందన్నారు.ఈ అధ్యయనంలో 9 అంశాలు (ప్రతిపాదిత భూమిలో 84 వ్యవస్థ, రెవెన్యూ మ్యాప్, ప్రతిపాదిత భూమి లైన్ డైయాగ్రమ్ స్కెచ్, ప్రతిపాదిత భూమి విండోర్స్ డయాగ్రమ్, కాంటూర్ మ్యాప్, ప్రతిపాదిత సైట్ లో ప్లాన్ చేయబడిన క్రిటికల్ ఎయిర్ క్రాఫ్ట్ టైప్, 1:50000 లో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్, గత 10 ఏళ్లలో మెటలార్జికల్ డిపార్ట్ మెంట్ డేటా, టైప్ ఆఫ్ ఆఫరేషన్స్ డిసైర్డ్ ప్రతిపాదిత ఎయిర్ పోర్టు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన భూమిలో అధ్యయనం చేయనున్నారు. ఈ అధ్యయనం చేయడానికి ఒక్కో ఎయిర్ పోర్టుకు రూ. 37.87 లక్షలు ఖర్చు అవుతోందని.. మొత్తంగా ఈ 6 ఎయిర్ పోర్టులకు కలిపి దాదాపుగా రూ. 2.27 కోట్లు వ్యయం అవుతోందన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు మొత్తంగా రూ. 2.27 కోట్లతో ఈ 6 ఎయిర్ పోర్టుల అభివృద్ధికై సాధ్యాసాధ్యాల అధ్యయనం చేయడానికి నిధులు కేటాయించినట్లు మంత్రి తెలియజేయడం జరిగింది. ఈ నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ఒక నిర్ణయానికి రానుంది. మరోవైపు ఇప్ప టికే నెల్లూరు ఎయిర్ పోర్టుకు సంబంధించి, ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా తగిన భూమికోసం అధ్యయనంచేయడం, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడం జరిగింది.



## ప్రధాని మోడీకి నైజీరియా అత్యున్నత పురస్కారం

### 'ఆర్డర్ ఆఫ్ ది నైజర్'ను ప్రదానం చేసిన అధ్యక్షుడు

**అబూజా, నవంబరు17:** ప్రధాని నరేంద్రమోడీకి పశ్చిమాఫ్రికా దేశంనైజీరియా తమ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. 'ది ఆర్డర్ ఆఫ్‌ది నైజర్' పేరిట ఉన్న ఈ అత్యున్నత పురస్కారం ఆయనకు ప్రధానంచేసింది. 1969లో క్వీన్ ఎలిజబెత్‌కు నైజీరియా ప్రభుత్వం ఈ పురస్కారం ప్రధానంచేసింది. ఆ తర్వాత ఈ గౌరవం అందుకున్న విదేశీ ప్రముఖుడిగా భారత ప్రధాని నరేంద్రమోడీకి స్థానం దక్కింది. విదేశాల్లో మోడీకి ఉన్న అత్యున్నత అంతర్జాతీయ అవార్డుల్లో 17వ పురస్కారంగా భారత విదేశాంగ వెల్లడించింది అబూజా చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఫెడరల్ క్యాపటల్ టెరిటరీ మంత్రి నైసోమ్ ఎజెన్‌వో సాదర స్వాగతం పలికి జ్ఞాపికను అందచేసారు. భారత ప్రధానిపై వారికున్న నమ్మకం, >>2



## 'మిస్ యూనివర్స్'గా డెన్మార్క్ సుందరి

### మొదటి, రెండో రన్నరప్‌లుగా నైజీరియా, మెక్సికో యువతులు

**కొపెన్‌హ్యాగెన్, నవంబరు 17:** ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన అందాల సుందరి పోటీల్లో మిస్ యూనివర్స్‌కు ఎంతోప్రాధాన్యత ఉంది. తాజాగా జరిగిన ఈపోటీల్లో డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా కెజార్ హెల్విగ్ గెలిచారు. మిస్ యూనివర్స్ 2024 కిరీటం అందుకున్నారు. మెక్సికో వేదికగా ఈపోటీలుజరిగాయి. 125 మంది పోటీపడగా 21 ఏళ్ల విక్టోరియా కెజార్ విజయం సాధించారు. నైజీరియాకు చెందిన చిడిమ్మ అడెట్షినా,మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్‌ట్రాన్ మొదటిరెండో రన్నరప్‌లుగా నిలిచారు. గతవిజేత షెన్నిస్ ఫలాసియోష్ విజేతకు కిరీటం అందచేసారు. కొత్తశకం ఆరంభం అయింది. 73వ విశ్వసుందరిగా గెలుపొందినందుకు అభినందనలు, ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో స్ఫూర్తి నింపేలా మీ ప్రయాణం సాగాలని కోరుకుంటున్నామని మిస్‌యూనివర్స్ టీమ్ వెల్లడించింది. ఆమెకు ఫ్యాషన్ ప్రియులు అభినందనలు తెలిపారు. మరోవైపు ఈ పోటీల్లో భారత్ తరపున రియా సింఘా పాల్గొన్నారు. టాప్ 5లోనూ ఆమె నిలవ >>2



ఆదివారం రామ్మూర్తినాయుడి పాడెను మోస్తున్న సిఎం చంద్రబాబు

## రామ్మూర్తి నాయుడుకు కన్నీటి వీడ్కోలు

### తమ్ముడి పాడె మోసిన చంద్రబాబు

### తండ్రి అంత్యక్రియలు జరిపిన రోహిత్

### నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

**చంద్రగిరి, నవంబరు17 ప్రభాతవార్త:** మాజీ ఎంఎల్‌ఎ నారా రామ్మూర్తి నాయుడు పార్థీవదేహానికి అశ్రునయనాల నడుమ అంతిమ వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వయాన తమ్ముడు, మాజీ ఎంఎల్‌ఎ నారా రామ్మూర్తి నాయుడు హైదరాబాద్ ఎఐజి ఆసుపత్రిలో గుండె సంబంధిత వైద్య చికిత్సలు పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో ఆయన భౌతికకాయాన్ని నారా కుటుంబ సభ్యులు మంత్రి లోకేష్, బ్రాహ్మిణి సహా ఆదివారం ప్రత్యేక విమానంలో రేణిగుంట తీసుకు రాగా, ఎయిర్‌పోర్టు నుండి చంద్రగిరి ఎంఎల్‌ఎ పులివర్తి నాని అంబులెన్స్‌లో నారావారిపల్లికి తీసుకువచ్చారు. పార్థివదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఇంటి ఆవరణలో పెట్టారు. చంద్రబాబు, భువనేశ్వరీ, నారా లోకేష్, నారా బ్రాహ్మిణి, కుటుంబ సభ్యులు రామ్మూర్తి నాయుడు పార్థివ దేహంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులర్పించారు. నారా రామ్మూర్తి నాయుడు తనయులు నారా గిరీష్, నారా రోహిత్ తండ్రి పార్థివదేహం వద్ద కన్నీటిపర్యంతమవుతుండగా పెదనాన్న చంద్రబాబు ఓదార్చి ధైర్యం చెప్పారు. మధ్యాహ్నం చేపట్టిన అంతిమ యాత్రలో చంద్రబాబు, లోకేష్, పులివర్తి నాని పాడెను మోసుకుని తల్లి దండ్రులు అమ్మణమ్మ, ఖర్జూరనాయుడు సమాధుల చెంతకు >>2

# 'హాయ్' చెప్పండి.. ధాన్యం కొనేస్తాం



### వాట్సప్ సందేశం కూడా ఇవ్వచ్చు: మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, నవంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.ఎక్స్‌వేదికగా ఆయన ఈ విషయం తెలిపారు. రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని, 7337359375 నెంబర్‌ను ఇందుకు కేటాయించామన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు నెంబర్‌కు హై అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్‌తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియచేశారు. "రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత... రైతుపేరును ధృవీకరించాల్సి ఉంటుంది. అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాల్సి ఉంటుంది. తరువాత ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి మూడు ఆప్షన్లు ఇస్తారు. దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలి. ఆ పైన ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. అనంతరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారు అన్నది అక్కడ నమోదు చేయాల్సి ఉంటుంది.

అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుంది. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి బాదరబందీ లేకుండా అమ్ముకోవచ్చు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్‌తో రైతు సులభంగా స్లాట్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్థమయ్యే >>2



## ఢిల్లీలో మరింతగా వాయు కాలుష్యం

### దట్టమైన మంచుతో విమానాలు ఆలస్యం

**న్యూఢిల్లీ, నవంబరు 17:** దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో వాయునాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. ఐదోరోజు కూడా వాయునాణ్యత సూచీ 428గా నమోదయింది. అత్యంత తీవ్రస్థాయి అధ్వాన్నస్థితికి చేరినట్లు అధికారులు వెల్లడించారు. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో 800 మీటర్ల మేర దృశ్యాలు కనిపించని పరిస్థితి అలుముకుంది. దీనితో 107 విమానసర్వీసులు ఆలశ్యం అయ్యాయని, మూడు రద్దుచేసినట్లు ఫ్లైట్‌రాడార్‌సంస్థ వెల్లడించింది. ఈ పరిస్థితులపై ఢిల్లీ ఎయిర్‌పోర్టు విమానాయాన సంస్థలు ప్రయాణీకులను అప్రమత్తంచేసాయి. వాతావరణశాఖ ప్రకారం జాతీయ రాజధాని ప్రాంతాల్లోని అనేక మానిటరింగ్ స్టేషన్లలో వాయునాణ్యతాసూచీ 400పైనే నమోదయింది. బవానాలో అత్యధికంగా 471, అశోక్‌విహార్, జహంగీర్‌పురిలో 466, ముండ్కా వజీర్‌పూర్‌లో 463గా వాయునాణ్యత సూచీ నమోదయింది. దీనితో ఈప్రాంతాలన్నీ కూడా సివియర్‌ప్లస్ వాయు నాణ్యతా కేటగిరీలోకి పడిపోయాయని అధికారులు వెల్లడించారు. ఢిల్లీలో కాలుష్యస్థాయిలు విపరీతంగా పెరుగుతుండటంతో ప్రజలు శ్వాసకోస కంటి సమస్యల బారినపడే అవకాశం >>2

# కొండపై రాజకీయ వ్యాఖ్యలకు చెక్!



### దేవుని దర్శనానికి వచ్చి నోరుపారేసుకుంటే కేసులే

### నేడు టిటిడి నూతన బోర్డు తొలిసమావేశం

**ప్రభాతవార్త ప్రతినిధి - తిరుమల:** వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వచ్చి తమ కోర్కెలు చెప్పుకుని,కష్టాలు తీర్చమని సామాన్య భక్తుల నుండి వివిఐపిలు వేడుకోవడం పరిపాటి. కోట్లాది మంది హిందూ భక్తుల పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని దశాబ్దకాలం క్రిందటే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రతిపాదనలు చేసింది. అయితే ఇది కార్యరూపం దాల్చలేదు. గత దశాబ్ధంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు, ప్రముఖులు ఆలయం వెలుపల రకరకాల రాజకీయ వ్యాఖ్యలు చేయడం, ఆరోపణలతో ఆలయ పవిత్రతను మంటగలుపుతున్నారు. దీన్ని గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం పెద్దలు కూడా పట్టించుకోలేదు. పైగా అప్పటి వైసిపి ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు కొండకు వచ్చి మరీ తమ నోరుపారేసుకున్న సందర్భాలు లెక్కలేకుండా పోయాయి. దీంతో సామాన్యభక్తులేగాక టిటిడి ఉద్యోగులు కూడా తీవ్రస్థాయిలో అసహనం వెలిబుచ్చారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమిలోని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండటం, ఇప్పటికే వెంకన్నకు ప్రియ భక్తుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమలకు వచ్చి స్వామివారి ఆశీస్సులందుకున్న సందర్భంలో తిరుమల >>2

**అంబులెన్స్‌కు దారి ఇవ్వలేదని యజమానికి 2.5 లక్షలు జరిమానా**

5లో

18-11pg2exHMNWJQE.qxd:18-11pg2exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1





ఆదివారం నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు భౌతికకాయంవద్ద నివాళర్పిస్తున్న సిఎం చంద్రబాబు దంపతులు

# రామ్మూర్తి నాయుడుకు కన్నీటి వీడ్కోలు

>> తీసుకువచ్చారు. మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణ, ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎంఎల్ఏలు డాక్టర్ కలికిరి మురళీమోహన్, గురజాల జగన్‌మోహన్, అమర్‌నాథ్ రెడ్డి, భాను ప్రకాష్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎంఎల్ఏ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి, తనయుడు పులివర్తి వినీల్, టిడిపి మిహిళథావిభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు తదితరులు నివాళులర్పించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు. ఒక మంచి మనస్సున్న నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయనతో తనకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వ హించగా, నారా రోహిత్ తండ్రి చితికిదహన సంస్కారాలు నిర్వహించారు.

## బీరేన్‌సింగ్ సర్కారుకు ఎన్పీపీ మద్దతు ఉపసంహారణ

**ఇంపాల్, నవంబరు 17:** మణిపూర్‌లో శాంతి భద్రతలను అదుపుచేయడంలో బీరేన్‌సింగ్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, అందువల్ల తాము మద్దతును ఉపసంహారించు కుంటున్నట్లు మేఘాలయ సిఎం కోన్రాడ్ సంగ్మా ఆధ్వర్యంలోనిఎన్పీపీ ప్రకటించింది. ఆదివారం బిజెపి ఆధ్వర్యంలోని ప్రభుత్వానికి ఈమేరకు సమాచారం అందించింది. అలాగే బిజెపి అధ్యక్షుడు జెపినడ్డాకురాసిన లేఖలో ఎన్పీపీ చీఫ్‌మేఘాలయ సీఎం సంగ్మా తనవాదనలు వినిపించారు. మణిపూర్ సంక్షోభాన్ని పరిష్క రించి సాధారణ స్థాయికి తీసుకురావడంలో బీరేన్‌సింగ్‌ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని ప్రస్తుత పరిస్థితిని గమనించి నేషనల్‌పీపుల్స్ పార్టీమణిపూర్‌లోని ప్రభు త్వానికి తన మద్దతును ఉపసంహారించుకోవా లనినిర్ణయించిదని, ఈనిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందనిసంగ్మా స్పష్టంచేసారు. 60 మంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో ఎన్పీపీకి ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. బిజెపిఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి సభలో 46 మంది సభ్యులున్నారు. బిజెపికి చెందిన డజనుకు పైగా ఎమ్మెల్యేల ఇళ్లు,ఆస్తులు లక్ష్యంగాచేసుకున్న నిరసనకారులు దాడులు చేసిన మరుసటిరోజు ఎన్పీపీ మద్దతు ఉపసంహారించుకుంది. అందువల్లనే మహారాష్ట్ర పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి హడా విడిగా తన పర్యటనమొత్తం రద్దుచేసుకుని ఢిల్లీ చేరుకుని మణిపూర్‌పై అత్యవసర సమీక్ష నిర్వహించారు. పోలీస్ బలగాలను అదనంగా నియమించాలనిచెప్పిన హోంమంత్రి రాష్ట్ర పరిస్థితిపై మణిపూర్ సీఎంతో సమీక్షచేసారు.

# ధాన్యం కొనేస్తాం

>> రీతిలో ఇవ్వడం విశేషం. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటలకు గంటలు రైతులు వేచి ఉండటం... ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా అని కొనుగోలు కేంద్రాల వద్ద బతిమిలాడుకోవడం వంటి విషయాలకు చెక్ పెడుతూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుంటూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానం తరహాలో ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ చేస్తోంది మా కూటమి ప్రభుత్వం. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం. వారి ఇబ్బందులను గ్రహించి సాంకేతికత వినియోగించి ధాన్యం కొనుగోలు సరళతరం చేశాము. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ కింద ఈ సేవలు రైతులకు ఎంతో మేలు చేస్తాయ"ని పేర్కొన్నారు.

# పెట్టుబడుల వరద

>> జకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక చేశామని తెలిపారు. గతంలో ప్రతీ రెవెన్యూ డివిజన్ లోనూ ఓ ఇంజనీరింగ్ కళాశాలను పెట్టి ఇంజనీర్లను తయారు చేశామని అన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని తెలిపారు. ఎంతవేగంగా అనుమతులు ఇస్తామన్నదే ప్రాతిపదికన పాలసీలు రూపొందాయని తెలిపారు. అమరావతిలో భూ సమీకరణ అనేది ఒక భూ సేకరణ మోడల్ అని, భూములు ఇచ్చిన రైతులు కూడా లాభపడాలని తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు మంజూరైందని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలోనూ ఓ పారిశ్రామిక ఎకో సిస్టం రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసారు. వ్యవసాయంతో సమానంగా ఎపిలో పరిశ్రమలు కూడా రావాలన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 10 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలన్నది తమ ప్రభుత్వ విధానమని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ లాంటి కొత్త ఇంధనాల ఉత్పత్తి చేసేలా కొత్త విధానం ఉపకరిస్తుందని వ్యాఖ్యానించారు. వ్యవసాయం చేసుకునే రైతులు కూడా సౌర విద్యుత్ ఫలకాలు పెట్టుకుని విద్యుత్ ఉత్పత్తి చేసి విక్రయించొచ్చన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం ఎన్టీపీసీ సంస్థ ముందుకు వచ్చిందన్న సీఎం, ఈ నెల 29 తేదీన గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారన్నారు. 1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదన్న సిఎం, ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా ఎపిలోనూ ఐటీని ప్రోత్సహించగలిగామని గుర్తు చేశారు. ప్రతీ నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే ఉన్నారంటే అప్పటి విధానపరమైన నిర్ణయమే కారణమన్నారు.2047 నాటికి దేశంలోనే ఎపి నెంబర్ వన్ రాష్ట్రంగా ఉండాలన్న ఉద్దేశంతో పారిశ్రామికవేత్తల కోసం ఉత్తమ పాలసీలు తీసుకొచ్చినట్లు తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చుకున్నామని, ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్ ఇలా అన్ని అంశాల్లోనూ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సీఎం వివరించారు. ప్రతీ కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతామని పేర్కొన్నారు. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రియల్ టైమ్ లోనే అనుమతులు జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 50 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల ద్వారా వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ పాలసీ అన్ని రాష్ట్రాల విధానాల్ని అధ్యయనం చేసి రూపొందించామని తెలిపారు. ఏ విధానమైనా 202429 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మొత్తంగా 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావాలన్నది తమ లక్ష్యం అని వెల్లడించారు. 20 లక్షల మంది ఉపాధి వచ్చేలా ఈ విధానాలు రూపొందించామన్నారు. 83 వేల కోట్ల మేర విదేశీ పెట్టుబడులు రావాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.

175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక చేశామని తెలిపారు. గతంలో ప్రతీ రెవెన్యూ డివిజన్ లోనూ ఓ ఇంజనీరింగ్ కళాశాలను పెట్టి ఇంజనీర్లను తయారు చేశామని అన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని తెలిపారు. ఎంతవేగంగా అనుమతులు ఇస్తామన్నదే ప్రాతిపదికన పాలసీలు రూపొందాయని తెలిపారు. అమరావతిలో భూ సమీకరణ అనేది ఒక భూ సేకరణ మోడల్ అని, భూములు ఇచ్చిన రైతులు కూడా లాభపడాలని తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 15వేలకోట్లు మంజూరైందని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలోనూ ఓ పారిశ్రామిక ఎకో సిస్టం రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసారు. వ్యవసాయంతో సమానంగా ఏపీలో పరిశ్రమలు కూడా రావాలన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 10 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలన్నది తమ ప్రభుత్వ విధానమని వివరించారు.

**29న గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన:**

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం ఎన్టీపిసి సంస్థ ముందుకు వచ్చిందన్న సిఎం, ఈ నెల 29 తేదీన గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారన్నారు. మొత్తం 84 వేల 700 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడితో ప్రాజెక్టు వస్తుందని, ఎన్టీపిసితో పాటు ఎపి జెన్కో కూడా సంయుక్తంగా ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉంటారని తెలిపారు. రిలయన్స్ సంస్థ కూడా 65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులకు ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగాలు, ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలు ఇచ్చేలా కొత్త విధానాలను రూపొందించామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. మొదటిగా వచ్చిన 200 పరిశ్రమలకు కూడా ప్రోత్సాహకాలు ఇచ్చేలా విధానాలు ఉన్నాయన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. అమరావతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తామన్నారుపారిశ్రామిక పార్కులు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఉంటాయని, పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఏపీని అభివృద్ధి పథంలో నిలుపుతామని సిఎం చంద్రబాబు చెప్పారు.



ఆదివారం నాగ్‌పూర్ బిజెపి ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కంగనా రనౌత్

# తిరుమలలో అన్యమత పాటల రీల్స్

## షికారీలుగా గుర్తించిన విజిలెన్స్, భక్తుల్లో దుమారం

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివారం మధ్యాహ్నం ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల పాపవినాశనంలో ముగ్గురు షికారీ మహిళలు అన్యమతానికి సంబంధించిన పాటల రీల్స్ చేశారు. ఈ రీల్స్‌ను వీడియోచేసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో పెద్ద దుమారం రేపింది. ఆదివారం సాయంత్రం ఈ ఘటనపై కొందరు భక్తులు తిరుమలలో విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. పాపవినా శనం అటవీ ప్రాంతంలో కొన్ని షికారీకుటుం బాలు నివాసముంటున్నాయి. ఇక్కడ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుం టున్నారు. ఆదివారం మధ్యాహ్నం ప్రాంతంలో ముగ్గురు షికారీ మహిళలు అన్యమతానికి సంబంధించి పాటల రీల్స్ చేశారు. దీన్ని అక్కడ ఉన్న కొందరు దుకాణాల వ్యాపారులు, భక్తులు గమనించి సెల్ ఫోన్‌లో వీడియో తీశారు. దీన్ని కొందరు సామా జిక మాధ్యమాల్లో పెట్టడంతో సాయంత్రానికి సంచలనం కలిగించి దుమారం రేపింది. ఇప్పటికే తిరుమలలో అన్యమత ప్రచారం జరగకుండా కఠినచర్యలు తీసుకుంటామని, అన్యమతస్తులను కొండపై నుండి తరిమేస్తామని తాజా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ప్రక టించిన వారంరోజులకు ఈ దుమారం రేగడంతో నేడు జరిగే బోర్డు సమావేశంలో ఎలాంటి నిర్ణ యాలు తీసుకుంటారనేది సంచలనమే. ఆది వారం మధ్యాహ్నం జరిగిన ఈ అన్యమత ప్రచారం పాటల రీల్స్ సంచలనం కలిగిం చడంతో టిటిడి విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగి ఆరా తీశారు. అన్యమతప్రచార రీల్స్ చేసిన వారిని అదుపులోకి తీసుకున్నారు.

# అత్యున్నత పురస్కారం

>> గౌరవానికి ప్రతీక అని విదేశాంగశాఖ వెల్లడించింది. దేశ అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానంమేరకు మూడుదేశాల పర్యట నలోభాగంగా ప్రధాని మోడీ ఆదివారం నైజీరియా చేరారు. ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధంపై చర్చలుజరిపారు. ఆ తర్వాత జి20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళతారు. అక్కడ వివిధ సభ్యదేశాధినేతలతో భేటీ అవుతారు. 18,19 తేదీల్లో రియో డీజనీరోలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి మోడీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తదితరులు హాజరు కానున్నారు. 19న మోడీ గయానాకు చేరతారు. ఆదేశ అధ్యక్షుడి ఆహ్వానంమేరకు వెళుతున్న ఆయన 21వ తేదీ వరకూ అక్కడ ఉంటారు.

# డెన్మార్క్ సుందరి

>> లేకపోయారు. విశ్వసుందరి కిరీటాన్ని అందుకున్న తొలి డెన్మార్క్‌భామగా విక్టోరియా రికార్డు నమోదుచేసింది. 2004లో సోబోర్గ్‌లో జన్మించిన ఆమె బిజినెస్ అండ్ మార్కెటింగ్‌లో డిగ్రీ పొందారు. వ్యాపారవేత్తగా మారారు. డ్యాన్స్ లోనూ శిక్షణ తీసుకున్నారు.మానసిక ఆరోగ్యం మూగ జీవాల సంరక్షణ వంటి విషయాలపై పోరాటం చేస్తున్నారు. అందాలపోటీల్లోకి అడుగు పెట్టాలనే ఉద్దేశ్యంతో మోడలింగ్‌లోకి వచ్చింది. మిస్ డెన్మార్క్‌గా తొలిసారి విజయం సాధించింది. 2022లో జరిగిన మిస్‌గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీల్లో టాప్ 20 స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది.

# వాయు కాలుష్యం

>> ఉందని, ఇతర అనారోగ్యసమస్యలు రావచ్చని నిపుణులు సూచిస్తున్నారు. దేశ రాజధానిలో వాయుకాలుష్య తీవ్రత ఇలాగే పెరిగితే అత్యవసరం కానినిర్మాణాలు కూల్చివేత లపై నిషేధం ఉంటుందని అధికారులు పేర్కొ న్నారు. మరోవైపు ఢిల్లీలోని నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్, ఫరీదాబాద్‌లలో వరుసగా వాయునాణ్యతాసూచీ 308,307, 372, 260గా నమోదు చేసారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 248744
2nd Prize Rs.7000/- 71594
3rd Prize Rs.3500/-
06497 08395 21539 32468 53883
64798 66461 81453 97867 99310
4th Prize Rs.200/-
0032 0937 1385 1815 6681
6969 7169 8560 8726 9764
5th Prize Rs.100/-
0110 1793 2918 3232 4752
5865 6544 8064 8206 8276
6th Prize Rs.50/-
0135 2193 4050 5733 6987 9130
0363 2239 4235 5755 7020 9157
0422 2353 4494 5782 7040 9173
0660 2393 4571 5848 7141 9182
0686 2569 4578 5913 7355 9187
0721 2825 4635 5927 7387 9219
0769 2880 4682 5970 7710 9228
0878 2923 4810 6035 7865 9343
1336 3236 4914 6285 7866 9431
1602 3240 4935 6290 7874 9463
1668 3357 4973 6401 7900 9568
1677 3508 5022 6429 7976 9614
1820 3684 5161 6550 8094 9776
1879 3729 5243 6593 8131 9869
2045 3939 5566 6801 8207 9903
2087 4022 5635 6864 8439
2119 4026 5683 6880 8734

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 277046
2nd Prize Rs.7000/- 32238
3rd Prize Rs.3500/-
18172 35835 44147 49200 53982
54837 62683 73227 90792 94397
4th Prize Rs.200/-
0795 2828 3362 3539 5819
5820 8710 9028 9303 9841
5th Prize Rs.100/-
2133 3042 3205 3784 6106
7484 7979 9197 9611 9771
6th Prize Rs.50/-
0161 1443 3750 5100 6804 8570
0312 1460 3779 5113 6869 8611
0315 1591 3812 5183 7092 8756
0332 1768 3903 5278 7169 9036
0477 2001 4143 5362 7199 9127
0486 2062 4157 5435 7256 9134
0610 2086 4201 5694 7376 9295
0611 2110 4203 5825 7433 9449
0628 2265 4246 5907 7452 9561
0753 2526 4385 5954 7552 9592
0904 2674 4432 6242 7639 9807
0937 2726 4467 6264 7720 9857
0943 3293 4505 6367 7870 9874
1258 3314 4957 6476 8015 9897
1346 3322 4996 6593 8027 9954
1367 3347 5028 6603 8057
1415 3562 5037 6734 8437

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 826923
2nd Prize Rs.7000/- 64620
3rd Prize Rs.3500/-
27087 29851 35239 42421 46818
50213 58629 70728 93457 94391
4th Prize Rs.200/-
0115 1113 1616 1735 3996
5324 5368 7528 7842 9226
5th Prize Rs.100/-
0883 1444 3383 4976 5524
6489 8060 8180 8701 9710
6th Prize Rs.50/-
0058 1003 3595 5331 6756 8407
0085 1107 3641 5496 6998 8416
0135 1150 3657 5594 7125 8465
0145 1247 3663 5689 7166 8578
0198 1606 3723 5707 7247 8640
0312 1721 3798 5788 7336 8719
0376 1730 3991 6068 7471 8785
0403 1795 4040 6105 7502 9056
0470 1856 4042 6113 7605 9225
0505 1954 4180 6118 7611 9466
0562 1975 4274 6142 7617 9505
0587 2291 4286 6285 7962 9530
0678 2668 4651 6339 8053 9835
0825 2726 4766 6387 8056 9848
0840 2842 4784 6421 8236 9896
0985 2986 4929 6544 8359
0992 3072 4994 6567 8405

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 719594
2nd Prize Rs.7000/- 00563
3rd Prize Rs.3500/-
08132 33691 35841 38738 43193
45747 62640 72009 87202 96961
4th Prize Rs.200/-
0584 1046 2948 3139 4877
5355 6275 6640 8090 8138
5th Prize Rs.100/-
1027 1645 2694 3490 4058
4943 5042 7552 9321 9832
6th Prize Rs.50/-
0064 1697 3288 4632 6309 8185
0068 1709 3402 4638 6478 8451
0423 1960 3428 4702 6502 8466
0454 1989 3446 5061 6691 8540
0574 2040 3510 5164 6742 8562
0748 2150 3573 5181 7076 8688
0753 2235 3597 5346 7098 8747
0840 2269 3677 5387 7106 8820
0976 2359 3801 5397 7199 8828
1011 2448 3844 5420 7233 9389
1091 2535 3880 5524 7262 9548
1162 2551 4088 5657 7333 9622
1200 2604 4131 5962 7346 9692
1219 2667 4283 5984 7743 9720
1230 3053 4308 6058 7830 9945
1582 3141 4580 6174 7957
1624 3202 4630 6220 8033

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 539381
2nd Prize Rs.7000/- 37476
3rd Prize Rs.3500/-
05363 42405 53306 63766 64477
68790 71653 83848 97720 97739
4th Prize Rs.200/-
0742 3158 3710 3863 4660
4728 5092 6451 7623 9687
5th Prize Rs.100/-
0605 1635 3400 5437 6030
6174 6673 8544 8769 9894
6th Prize Rs.50/-
0051 1597 3167 4949 6578 8099
0168 1627 3309 5201 6601 8111
0212 1688 3368 5319 6721 8366
0256 1898 3394 5362 6896 8613
0316 1920 3454 5486 7013 8735
0442 1934 3533 5624 7021 8749
0511 2078 3545 5756 7230 9041
0644 2153 3564 5800 7239 9117
0666 2223 3597 5816 7249 9302
0687 2237 3692 5835 7261 9363
0762 2328 3809 5926 7468 9572
0795 2387 3918 6050 7547 9707
0898 2454 4105 6111 7551 9758
0920 2484 4210 6213 7665 9928
0934 2561 4322 6291 7769 9951
0989 2875 4410 6343 7933
1170 2898 4923 6412 8031

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 146269
2nd Prize Rs.7000/- 26896
3rd Prize Rs.3500/-
01677 02612 10513 13955 47276
67409 77191 78731 79070 86810
4th Prize Rs.200/-
2138 5360 6132 6317 6525
7356 7497 8465 9393 9886
5th Prize Rs.100/-
2963 3086 3250 3803 3878
7476 8197 9039 9091 9975
6th Prize Rs.50/-
0219 2669 3959 4954 6708 8803
0275 2768 3963 4960 6805 8810
0318 2825 4012 4970 6866 9011
0829 2844 4113 5093 7114 9287
0834 2914 4284 5123 7291 9307
1057 3003 4291 5358 7380 9364
1296 3010 4298 5533 7434 9484
1481 3103 4333 5698 7520 9499
1602 3123 4350 5702 7589 9679
1763 3271 4363 5745 7718 9739
1943 3333 4412 5967 7871 9805
2003 3340 4456 6129 7961 9838
2117 3417 4662 6179 7970 9849
2244 3518 4756 6249 8365 9935
2376 3758 4771 6465 8422 9986
2597 3785 4899 6598 8469
2645 3894 4902 6634 8788

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 926458
2nd Prize Rs.7000/- 44222
3rd Prize Rs.3500/-
00220 00953 15814 16254 23496
34897 55872 55980 85500 94339
4th Prize Rs.200/-
2947 3273 4735 6642 7631
8812 9264 9362 9434 9899
5th Prize Rs.100/-
0002 0936 2470 2619 2703
3368 5281 6937 7147 7531
6th Prize Rs.50/-
0623 2428 4461 5509 6632 8126
0742 2480 4463 5658 6675 8147
0868 2505 4520 5676 6691 8256
1094 3139 4591 5728 6761 8525
1158 3246 4632 5799 6878 8846
1165 3314 4660 5805 6921 8928
1219 3376 4697 5826 7106 9045
1283 3389 4707 5978 7107 9081
1389 3516 4903 5994 7351 9219
1495 3545 4928 6002 7605 9240
1995 3676 4947 6191 7624 9411
2029 3835 4975 6273 7700 9499
2081 4104 5030 6279 7716 9629
2170 4165 5218 6374 7764 9747
2179 4191 5285 6489 7826 9819
2244 4301 5307 6597 7914
2286 4441 5361 6624 7968

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 191967
2nd Prize Rs.7000/- 04425
3rd Prize Rs.3500/-
06923 18206 24890 38733 39821
47668 60902 66241 69655 94608
4th Prize Rs.200/-
0927 1529 2560 3252 3320
3460 4101 6504 7717 8170
5th Prize Rs.100/-
0824 1443 2583 4614 4623
5010 5047 6745 8744 9382
6th Prize Rs.50/-
0252 1850 4376 5948 7020 8366
0319 2343 4438 6066 7048 8427
0328 2507 4440 6140 7159 8519
0444 2531 4562 6158 7217 8539
0567 2545 4570 6428 7314 8545
0590 2669 4655 6445 7491 8624
0628 2702 4746 6472 7590 8814
0647 2721 5092 6497 7767 9242
0689 2773 5124 6541 7806 9497
0867 2793 5230 6547 7908 9623
1036 2853 5310 6599 7978 9882
1183 2952 5353 6639 8057 9885
1196 3171 5583 6642 8076 9910
1206 3462 5652 6728 8146 9911
1274 3820 5666 6764 8258 9967
1713 3829 5842 6858 8275
1739 3983 5906 7002 8307

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 638150
2nd Prize Rs.7000/- 26176
3rd Prize Rs.3500/-
06179 15839 19153 20867 27888
36807 40690 57000 63554 86860
4th Prize Rs.200/-
0026 2016 2128 2377 2618
5670 6122 7249 7941 9702
5th Prize Rs.100/-
0123 0477 0536 1299 3753
5120 5625 6855 7460 9712
6th Prize Rs.50/-
0406 2186 3934 5713 6684 8254
0545 2275 3961 5748 6704 8516
0611 2432 4165 5840 6772 8691
0635 2528 4222 5874 6901 8735
0654 2662 4245 5933 6950 8763
0805 2696 4407 6047 6956 9070
0813 2782 4501 6153 7164 9127
0917 2938 4579 6177 7187 9182
1072 3171 4603 6334 7396 9439
1177 3250 4738 6420 7421 9443
1285 3335 4879 6522 7535 9725
1310 3340 5144 6562 7716 9729
1347 3444 5259 6607 7774 9795
1659 3491 5385 6613 7797 9859
1671 3525 5422 6644 7928 9915
1883 3679 5693 6658 8045
1902 3821 5710 6670 8218

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 772217
2nd Prize Rs.7000/- 62326
3rd Prize Rs.3500/-
00850 01717 07779 32915 41354
47960 74571 77886 81148 95156
4th Prize Rs.200/-
1056 1295 2050 3894 5365
6541 6639 7876 9384 9477
5th Prize Rs.100/-
1165 2597 3414 3553 3660
4034 5177 5855 6145 6448
6th Prize Rs.50/-
0018 1832 3374 5062 6959 8581
0151 1853 3515 5076 6986 8690
0268 1886 3538 5228 7066 8755
0296 2066 3664 5399 7257 8862
0355 2100 3775 5556 7325 8868
0421 2157 3830 5676 7391 8872
0438 2181 3862 5810 7396 9286
0453 2359 3871 6353 7672 9453
0467 2413 3954 6496 7731 9460
0873 2586 4185 6678 7799 9473
1050 2613 4351 6684 7983 9601
1079 2636 4418 6714 8032 9630
1191 2675 4503 6753 8081 9650
1609 2863 4556 6810 8214 9661
1616 2869 4745 6872 8245 9820
1669 2937 4817 6915 8267
1808 3224 4976 6923 8538

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 258783
2nd Prize Rs.7000/- 82861
3rd Prize Rs.3500/-
14552 25375 36255 47182 47553
69347 69653 71525 82426 93235
4th Prize Rs.200/-
0135 1626 4102 4513 4604
6103 6153 6167 7990 9386
5th Prize Rs.100/-
0261 0530 1720 3469 5621
6199 7864 8521 8575 9016
6th Prize Rs.50/-
0092 1162 3619 4806 6373 8029
0109 1214 3759 5025 6389 8228
0195 1225 3772 5070 6398 8462
0340 1332 3809 5088 6657 8612
0389 1909 3897 5465 6690 8726
0400 2081 3943 5503 6731 8873
0408 2167 4162 5536 6746 9125
0411 2277 4218 5612 7240 9323
0449 2309 4242 5850 7318 9338
0469 2342 4297 5877 7557 9388
0551 2510 4305 5913 7581 9432
0562 2598 4367 5957 7650 9503
0624 2714 4560 6015 7717 9722
0942 3091 4610 6037 7776 9758
0955 3109 4729 6191 7823 9793
0984 3498 4730 6279 7946
1120 3604 4781 6363 7972

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 135822
2nd Prize Rs.7000/- 92792
3rd Prize Rs.3500/-
13258 13815 24819 35191 46468
57631 68262 68691 79421 81575
4th Prize Rs.200/-
3320 3422 3669 3750 4007
5206 6192 6323 7628 9314
5th Prize Rs.100/-
0517 0620 0984 1027 2047
4873 5450 5615 6815 7743
6th Prize Rs.50/-
0010 2026 3600 5810 6941 8170
0077 2030 3629 5990 7008 8667
0174 2463 3682 5997 7073 8697
0196 2493 3728 6134 7117 8875
0516 2541 3866 6185 7187 8888
0528 2618 4037 6340 7258 8975
0532 2732 4229 6376 7336 9053
0585 2784 4304 6416 7516 9236
0666 2850 4462 6440 7650 9246
0820 2943 4906 6444 7675 9286
1249 2996 4914 6512 7700 9569
1266 3029 4922 6584 7727 9590
1294 3224 5015 6615 7744 9601
1307 3334 5155 6798 7878 9787
1316 3471 5163 6849 8004 9841
1819 3541 5378 6921 8096
1878 3561 5488 6924 8120

# ఒంగోలు వద్దఘోర ప్రమాదం

>> గాయాల పాలైన వికాస్‌ను స్థానికులు హటాహుటీన రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న తాలూకా సీఐ అజయ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ జరిగిన సంఘటన విషయాలను ఆ ప్రాంత వాసులను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేపట్టారు.

**కొత్తమాలపల్లిలో విషాదం**

ఈ ప్రమాదంలో మీతి చెందిన వద్దె అశ్విన్, వికాష్‌లు అన్నదమ్ములు, కొప్పోలు కొత్తమాలపల్లికి చెందిన బాలయ్య, కోటేశ్వరీల సంతానం అయిన ఈ ఇద్దరు చిన్నారులకు గత కొన్ని సంవత్సరాల కిందట తండ్రి బాలయ్య మరణించడంతో తల్లికోటేశ్వరి కూలి పనులకు వెళ్తూ తన బిడ్డలే ప్రపంచంగా బ్రతుకుతుంది. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కుమారులు మరణించడంతో ఆ తల్లి దుఖాన్ని ఆపడం ఎవరి తరం కావడం లేదు. ఎప్పుడు ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపే ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో చుట్టు పక్కల వారిని సైతం కన్నీరుపెట్టిస్తుంది. ఇదే క్రమంలో ఇదే ప్రాంతానికి చెందిన యశ్వంత్ కూడా మరణించడంతో ఆ కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

యశ్వంత్ తల్లిదండ్రులు బుచ్చిబాబు, పుష్పాంజలి కూలి పనులకు పోయి తన కుమారుడిని ఒంగోలులో చదివించుకుంటున్నారు. యశ్వంత్ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. చేతికి అంది వచ్చిన పిల్లాడు మృతి చెందడంతో వారి తల్లిదండ్రుల మనోవేదన వర్ణణాతీతంగా ఉంది. అక్కడికి వచ్చిన చూపరులను కంటతడి పెట్టిస్తుంది. తమ ప్రాంతానికి చెందిన మాలపల్లె అంతా విషాధఛాయలు అలుము కున్నాయి. తమ ప్రాంతానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో స్థానికులు జీర్ణించుకో లేకపోతున్నారు.

# రాజకీయ వ్యాఖ్యలకు చెక్!

>> పవిత్రతను కాపాడ తామని, ఇక్కడ గోవింద నామస్మరణ తప్ప మరో పదం వినిపించకూడదని స్పష్టంగా ఆదేశించారు. ఇప్పుడు తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా దేవునిపై ఎంతో విశ్వాసమున్న భక్తుడు బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్‌నాయుడు)బాధ్యతలు చేపట్టారు. ఆయన నేతృత్వంలోని ధర్మకర్తలమండలి సభ్యులు కూడా దాదాపు దేవునిపై భక్తివిశ్వాసాలు కలిగిఉన్నవారే ఉండటంతో తిరుమల పవిత్రతకు ప్రాధాన్యతనివ్వనున్నారు. ఇందులో భాగంగా సోమవారం(నేడు) తిరుమలలో జరిగే తొలి ధర్మకర్తలమండలి సమావేశంలో తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంలో భాగంగా కొండపై రాజకీయాలు మాట్లాడకూడదనే నిబంధనలు అమలుచేసే దిశగా చర్చించి నిర్ణయం వెలువడించనున్నారు.

**రాజకీయవ్యాఖ్యలు చేస్తే కేసు నమోదు:**

దేవుని దర్శనానికి వచ్చి ఆయన సన్నిధిలో రాజకీయాలు మాట్లాడకూడదనే నిబంధనను కూటమి ప్రభుత్వం అమలుచేసే దిశగా టిటిడి ధర్మకర్తలమండలికి సూచనలు చేసింది. అంతేగాక ఏ పార్టీకి చెందిన నేతలైనా, ప్రజాప్రతినిధులైనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తే కేసు నమోదు చేసేందుకు కూడా కీలకంగా ఆదేశాలు వెలువడించే దిశగా నేటి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు దేవుని సన్నిధిలో ప్రశాంతంగా భక్తితో వ్యవహరించాల్సింది పోయి రాజకీయాలు గురించి వ్యాఖ్యలు చేస్తున్నా టిటిడి అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అయితే తాజా నూతన ధర్మకర్తలమండలి రాజకీయ వ్యాఖ్యలు చేయకుండా చూడటమేగాక ఎవరైనా ఏ పార్టీకి చెందిన నేతలైనా రాజకీయాలు గురించి మాట్లాడితే ,కొండ దిగడానికి ముందే కేసులు పెట్టాలని ఆలోచన చేస్తోంది. ఇప్పటికే ఈ కోణంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు కూటమి పార్టీలు స్పష్టమైన సమాచారం తెలియజేసినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని టిటిడి అధికార వర్గాలు కూడా ధృవీకరిస్తున్నాయి. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చి దేవదేవుడిని దర్శించుకునే భక్తులు అంతే పవిత్రంగా భక్తితో కొండ దిగాలిగానీ రాజకీయాలు మాట్లాడటం మంచిదికాదనే సూచన చేస్తున్నారు. ముఖ్యంగా విఐపి బ్రేక్ దర్శనాలకు వస్తున్న ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు,ఎంఎల్‌సిలు ఇప్పుడు రాజకీయ వ్యాఖ్యలు చేయకుండా దూరంగా ఉండాలనేది నేడు జరిగే టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుని వెలువడించనున్నారు. మొత్తానికి తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు చేస్తే కేసులు తప్పవనేది స్పష్టమవుతోంది. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు కోటా, సుపథం కోటా టిక్కెట్లు దర్శనాలు ఖరారుచేసి ఆమోదించనున్నారు. ఇప్పటికే టిటిడి ధర్మకర్తలమండలిలో సభ్యుల దర్శనాల కోటాను ఆమోదించి ఆ దిశగా దర్శనాలు కేటాయిస్తున్న విషయం విదితమే. ప్రతిరోజూ సోమవారం నుండి గురువారం వరకు ఒక్కో బోర్డు సభ్యునికి 20 విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు, 300 రూపాయలు సుపథం దర్శనాలు 20 టిక్కెట్లు, వారంలో సుప్రభాతం 4 టిక్కెట్లు, కల్యాణోత్సవం వారంలో 4టిక్కెట్లు, తోమాల,అర్చన సేవలు వారంలో 2 టిక్కెట్లు ఇలా కేటాయించేలా ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి నాలుగునెలలకోసారి రెండు అభిషేక సేవ టిక్కెట్లు కూడా మంజూరుచేసేలా నిర్ణయం తీసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-11-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
తదియ సా.6.56
మృగశిర మ.3.48
వర్జ్యం : రా.11.53-1.26
దు.మ.12.24-1.09, 2) మ.2.39-3.24
శుభసమయం: ఉ.5.30-6.00, సా.5.30-6.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థికంగా బలం చేకూరు తుంది. ముఖ్యమైన కార్యక్రమమాలు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృషభం :** సంతానంనకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందు తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**మిథునం:** ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పొందుతారు. పట్టింది బంగారంగా వుంటుంది.

**కర్కాటకం :** భూ, గృహ యోగాలు పొందుతారు. శ్రమకు తగ్గ ఫలితం పొందుతారు. ప్రయాణాలు.

**సింహం:** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు విదేశీ పర్యటనలు పొందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** ఉద్యోగాలలో ఎదురైన అదనపు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వ హిస్తారు. ఆకస్మిక ధనలాభం.

**తుల :** ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**వృశ్చికం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** ఋణ బాధల నుండి బయటపడతారు. సంఘంలో గౌరవం పొందుతారు. వస్తులాభం.

**మకరం:** ముఖ్యమైన వనులలో అవాంతరాలు ఎదురై చికాకులు కలి గిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు.

**కుంభం:** అదనపు బాధ్యతలు మీద పడతాయి. విలువైన వస్తు, వస్త్రా భరణాలు కొనుగోలు చేసారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. ఆరోగ్యం మెరుగు పడుతుంది. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మంచినీటి ప్రాజెక్టుల పనులకు మళ్లీ టెండర్లు

## ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణాల్లో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు ఏషియన్ ఇన్‌ఫ్రాక్టర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు రుణంతో చేపట్టిన పనులను తిరిగి ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు సంబంధిత శాఖ చర్యలు చేపట్టింది.గత ప్రభుత్వంలో అసంపూర్తి చేసిన పనులను రద్దుచేసిన వాటికి మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించింది. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన ఈ ప్రాజెక్టు గడువు మరో రెండేళ్ల వరకు పొడిగింపునకు బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించింది. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం లక్షలోపు జనాభా ఉన్న 50 పట్టణాల్లో మంచినీటిఇ సమస్య పరిష్కారానికి రూ.5350.62 కోట్లతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. దీనికి రూ.3487.67 కోట్ల రుణం ఇచ్చేందుకు ఏఐబీ ముందుకొచ్చింది. ఇందులో ప్రభుత్వ వాటా రూ.1494.72 కోట్లు, పట్టణ స్థానిక సంస్థల వాటా రూ.362.23 కోట్లుగా నిర్ణయించారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం మంచితాగునీటి ప్రాజెక్టు పనులకు నిదులివ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. 2019 ఎన్నికల ముందు ప్రారంభించిన 17 ప్రాజెక్టుల్లో 2024 జూన్ గడువు ముగిసేనాటికి ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తిచేయలేకపోయింది. గత ఐదేళ్లలో చేసిన రూ.597.50 కోట్ల ఖర్చుపై ఏఐబీ తన వాటాగా రూ.333.76 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ తన వాటాగా రూ.142.91 కోట్లు కేటాయించింది. ఇందులో రూ.60.20 కోట్లే సింగిల్ నోడల్ ఎకౌంట్‌కు జమయ్యాయి. మిగతా రూ.82.71 కోట్లు జమ చేయలేదు. కాంట్రాక్టర్లు రూ.191.90 కోట్ల మేర బిల్లులను బకాయి పెట్టింది. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగా పనులు అసం పూర్తిగా నిలిచిపోయి, రిజర్వాయిర్లు, సంపులు అలంకారప్రాయంగా మారాయనే ఆరోపణలు న్నాయి. పలుచోట్ల పైపులైన్లు దెబ్బతిన్నాయి. కూటమి ప్రభుత్వం అసంపూర్తి పనులను రద్దు చేసి తాజా అంచనాలతో కొత్తగా టెండర్లు పిలవనుంది. దీనికి అనుగుణంగా గత మూడు నెలల్లో పెండింగ్ బిల్లులు రూ.125 కోట్ల వరకు చెల్లించింది. ఏఐబీ వాటా నిధులు ముందుగా విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుతో సంప్రదింపులు చేస్తోంది. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు సరిగా ఇవ్వకపోగా బ్యాంకు విడుదల చేసిన నిధులనూ ఇతర అవసరాలకు మళ్లించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను ఖర్చు చేశాకే తమ వాటా నిధులు విడుదల చేస్తామని బ్యాంకు షరతు పెట్టింది. రాష్ట్రవాటా నిధులు సమకూర్చేందుకు ఇతర బ్యాంకుల నుంచి రుణం తీసుకునే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.ప్రతిపాదిత 20 ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలంటే రాష్ట్ర వాటాగా రూ.1350 కోట్ల వరకు సమకూర్చాల్సి ఉంటుంది.

## వైఎస్సార్సీపై కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు

### మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాత వార్త:** ఉద్యోగుల సొమ్ము ఇతర అవసరాలకు వినియో గించారని కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. అప్పుల లెక్క విషయంలో గతప్రభుత్వంపై టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆయన హైదరాబాద్ సోమజిగూడా ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గన టీడీపీ హయాంలో పబ్లిక్ అకౌంట్లోని రూ.57,378 కోట్లు ఇతర పర్పస్లకు వాడారని, వైయస్ఆర్సీపీ హయాంలో ప్రభుత్వ అవసరాలకు వినియోగించిన పబ్లిక్ అకౌంట్ నిధులు రూ.655 కోట్లు మాత్రమేనని బుగ్గన వెల్లడించారు. గ్యారెంటీలు, కార్పొరేషన్ అప్పుల విషయంలోనూ టీడీపీ దుష్ప్రచారమే చేస్తోందని బుగ్గన మండిపడ్డారు. టీడీపీహయాంలో ఏటా అప్పుల వృద్ధి రేటు 22.63 శాతం ఉందని, అదే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏటా అప్పుల వృద్ధిరేటు 13.57 శాతం మాత్రమేనని స్పష్టం చేశారు.వైయస్ జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ డీబీటీ ద్వారానే ఇచ్చామని తెలిపారు.ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో అకౌంట్లో ఉందని, ఎవరికి ఇచ్చా మో బ్యాంక్ రికార్డ్స్ ఉందన్నారు. ఇక ఇందులో స్కామ్ అవకాశమే లేదన్నారు. అప్పుల లెక్కల విషయంలో కూటమి ప్రభుత్వం బాగా నటి స్తోందని రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. బ్యాంక్ అప్పు, ప్రభుత్వం ఇవ్వాల్సింది రెండు అప్పులు డబుల్ ఎంట్రీ చేసి లెక్కలు ఎక్కువ చెబుతున్నారని మండిపడ్డారు. రిజర్వ్ బ్యాంకు నుండి తీసుకున్న ఓపెన్ మార్కెట్ బారోయింగ్లో కూడా ప్రభుత్వం కంటే తక్కువ వడ్డీకే రుణాలు తెచ్చామని బుగ్గన పేర్కొన్నారు.

## ముంబై హైకోర్టు తీర్పుతో రైల్వే ఎన్నికలలో ట్రాక్ మెయింటెనర్ యూనియన్ 25వేల ఓట్ల చీలికతో ఫలితాలు తారుమారు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 17,ప్రభాతవార్త:** ముంబై హైకోర్టు న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో భారత రైల్వే కార్మికోద్యమ చరిత్రలో మరో నూతన శకం ఆరంభం కానున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. గ్రూడ్-డి,గ్రూప్-సి క్యాడర్‌తో పాటు దాదాపు 35శాతం మంది రైల్వే ట్రాక్ మెయింటెనర్‌లు(గ్యాంగ్‌మెన్‌లు) కేటగిరి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్‌ల సాధనకై భుజం..భుజం..కలిపి ఒక్కటిగా ఏర్పడి అఖిల భారత రైల్వే ట్రాక్ మెయింటెనర్ యూనియన్(ఎఐఆర్‌టియు)ను స్థాపించి ప్రస్తుతం రైల్వేలో జరుగుతున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో దేశవ్యాప్తంగా 13రైల్వేజోన్‌లలో పోటీ చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జోనల్ అధ్యక్షుడు బిఎస్ పాథక్,ప్రధాన కార్యదర్శి అనంత కాంబ్లేలు తెలిపారు. తమది కేటగిరికల్ యూనియన్ అయినప్పటికీ,రైల్వేలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న ప్రతి నాన్ గెజిటెడ్ కార్మికుల సమస్యలను తాము పూర్తి బాధ్యత తీసుకుని ముందుండి పోరాడుతామన్నారు. భారతీయ రైల్వేలో 35శాతం మేర ఉన్న ట్రాక్ మెయింటెనర్ కార్మికులు రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో నిర్ణయాత్మకమైన పాత్రను పోషించనున్నామన్నారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మొత్తం 78,434 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 17,682మంది ట్రాక్ మెయింటైనర్లు పనిచేస్తున్నారు. మొత్తం మీద 25వేల పైచిలుకు ఓట్లు చీలితే ఫలితాలను తారుమారు అయ్యే అవకాశం ఉంది. జోన్ పరిధిలోని ప్రధాన డివిజన్‌లైన సికింద్రాబాద్, విజయవాడ,గుంతకల్లు డివిజన్‌లలో ఒక్కో డివిజన్‌లో దాదాపుగా 5వేలమంది ట్రాక్ మెయింటైనర్లు పనిచేస్తున్నారు. వీరితో పాటు సిఆండ్‌డబ్ల్యు విద్యుత్ నిర్వహణ,టిఆర్‌డి, ఎస్‌అండ్‌టీ,పాయింట్స్‌మెన్ డీజిల్, విద్యుత్ లోకోషెడ్‌లలో పనిచేస్తున్న కార్మికులు,ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్, ఆల్ ఇండియా గార్డ్స్ కౌన్సిల్,ఆల్ ఇండియా స్టేషన్ మాస్టర్స్ యూనియన్‌లతో పాటు మరి కొన్ని కేటగిరిలకు చెందిన కార్మికులు, సంఘాలు ఎఐఆర్‌టియుకు తమ సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు ప్రకటించాయి. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో మొట్టమొదటిసారిగా ఎన్నికలబరిలో దిగిన ట్రాక్ మెయింటైనర్ యూనియన్ ప్రధానంగా నూతన పెన్షన్ పథకాన్ని(ఎన్‌పిఎస్),ఏకీకృత పెన్షన్ పథకా(యూపిఎస్)లను రద్దు చేసి,పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తోంది.

## పిఎఫ్ ఖాతాల ప్రారంభానికి మున్సిపల్ ఉపాధ్యాయులకు అనుమతి

### అనుమతిచ్చిన ఆర్థిక శాఖ, మున్సిపల్ కమిషనర్లకు ఉత్తర్వులు

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలు ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆర్థిక శాఖ ఇటీవల విడుదల చేసింది. పిడి ఖాతాలు ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఖాతాలకు వడ్డీ చెల్లిస్తుందా? లేదా? అనే స్పష్టత ఇవ్వలేదు. ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. మున్సిపల్ ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు పిఎఫ్ ఖాతాలు లేవు. వీటిని ప్రారంభించాలని ఏళ్లతరబడి కోరుతున్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్‌ను విద్యా శాఖలో కలుపుతూ 2022 జూన్‌లో ప్రభుత్వం 84వ నెంబర్ జిఓను విడుదల చేసింది. ఆ సమయంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ఉండే సౌకర్యాలు కల్పిస్తామని విద్యాశాఖ హామీ ఇచ్చింది. దీంతో ఏళ్ల తరబడి ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు. మున్సి పల్ ఉపాధ్యాయుల పిఎఫ్‌పై కదలిక రావడం పట్ల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనంచేసే సమయంలో పిఎఫ్, బదిలీలు, ప్రమో షన్లు, అప్‌గ్రేడేషన్ చేస్తామని విద్యాశాఖ హామీ ఇచ్చిందని తెలిపారు. వీటికోసం దశల వారీగా పిడిఎఫ్, యుటిఎఫ్ పోరాటం చేశా యని, ఫలితంగా ఉపాధ్యాయుల ప్రమోషన్ షెడ్యూల్ ఇప్పటికే వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలు తెరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా పిఎఫ్‌పై కదలిక తీసుకొచ్చిన విద్య, ఆర్థిక, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యా యుల పిఎఫ్ ఖాతాల అనుమతిపై ఎపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సివి ప్రసాద్, రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

## పోలవరం ఎత్తు తగ్గించేందుకు కేంద్రం కుట్రలు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఏపీకి తీరని అన్యాయం జరగబోతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు నదుల అనుసంధానం గురించి మాట్లాడుతుంటే... మరోవైపు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు.ఎత్తు తగ్గిస్తే ఆ ప్రాజెక్టు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే రూ.25 వేల కోట్లు కేంద్రానికి ఆదా అవుతుందని తెలిపారు. ఎడుమకాల్వ సామర్థ్యాన్ని తగ్గిస్తున్నారని, నిధులు ఆదా చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని రామకృష్ణ మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ఈ అంశంపై క్లారిటీ ఇవ్వడం లేదని, కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా ట్రైబ్యునల్ మొదటి కేటాయింపులు చేసిందన్నారు. విభజన చట్టానికి వ్యతిరేకంగా కేటాయింపులు తగ్గించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపైన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. పారదర్శకంగా చర్చ జరగాలని సూచించారు. ప్రాజెక్టులపై, నీటి కేటాయింపులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామని రామకృష్ణ అన్నారు.నవంబర్ 18వ తేదీన నగరాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలపై భారాలు వేయబోమని చెప్పారని.. కానీ ఇప్పుడు విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారని



అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున 19వ తేదీ నుంచి విద్యుత్ చార్జీల ధరలు తగ్గించాలని నిరసనలు చేపడతామని హెచ్చరించారు. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో పౌర సరఫరాలశాఖ మంత్రి విఫలమయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు ఖాతరు చేసే వారే లేరని అన్నారు. డిసెంబర్ నుంచి ధరలపై ఉద్యమాలు చేపడతామని సీపీఐ రామకృష్ణ హెచ్చరించారు.

## ప్రజల్ని చైతన్యపరిచే ఉత్తమ సాహిత్యం రావాలి

### సాహితీవేత్త మొండెపు ప్రసాద్



ఎక్స్‌రే జాతీయ స్థాయి ప్రధాన అవార్డు గ్రహీతను సత్కరిస్తున్న సాహితీవేత్త మొండెపు ప్రసాద్,జిల్లా సెషన్స్ జడ్జి డాక్టర్ మంగారి రాజేందర్(జింబో) తదితరులు

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల్ని నిద్రావస్థ నుండి మేల్కొలిపి చైతన్యపరిచే రచనలు రావాలని, అవి ఉత్తమ సాహిత్యంగా ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలుస్తాయని ప్రముఖ సాహితీవేత్త మొండెపు ప్రసాద్ అన్నారు. ఆదివారం ఉదయం ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆద్వర్యంలో ఎక్స్ రే సాహిత్య మాసపత్రిక జాతీయ స్థాయి లో నిర్వహించిన కవితల పోటీ విజేతలకు అవార్డుల బహుకరణ సభ విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటిహాల్ లో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మొండెపు ప్రసాద్ ప్రసంగం కొనసాగిస్తూ కవి సమాజాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. కాలక్షేపం కోసం కవిత్వం కాదు, జీవితపు లోతుల్ని తెల్పేదిగా కవిత్వం ఉండాలని ప్రసాద్ అన్నారు. సాహితీ అతిథి, న్యాయనిర్ణేత, జిల్లా సెషన్స్ జడ్జి డాక్టర్ మంగారి రాజేందర్(జింబో) ప్రసంగిస్తూ కవికి అధ్యయనం కావాలని, అధ్యయనం ద్వారా మంచి సాహితీ సృజన జరుగుతుంది అన్నారు. కవితల పోటీల్లో ప్రధాన అవార్డు విజేతగా 12 వేల నగదు, శాలువా, జ్ఞాపిక తో కరీంనగర్ కు చెందిన నామని సుజనా దేవి ని సత్కరించారు. ఉత్తమ కవితా అవార్డు గ్రహీతలుగా కోరాడ అప్పలరాజు(అనకాపల్లి), చొక్కర తాతారావు(విశాఖపట్నం), ఎన్ లహరి, రాధశ్రీ(హైదరాబాదు), రేపాక రఘునందన్(తిరువూరు), వెంకు సనాతని(బాపట్ల), పొత్తూరి సీతారామారాజు (కాకినాడ), కమలేష్ (శంకరపల్లి, రంగారెడ్డి జిల్లా), రమాదేవి(స్టేషన్ ఘనాపూర్), జగన్నాథం రామమోహన్( కొత్తూరు, నెల్లూరు) లను ఘనంగా సత్కరించి నగదు, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. విజేతలు వారి కవిత చదివి, స్పందన తెలియజేసారు. ఈ సందర్భంగా విజేతల కవితలతో ప్రత్యేక సంచికను శ్రీశ్రీ సాహిత్యానిధి కన్వీనర్ సింగంపల్లి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన ఎక్స్ రే మాస పత్రిక సంపాదకులు మాట్లాడుతూ ప్రజల్లో అక్షరజ్ఞానం పెరిగితేనే అన్యాయాలను, అక్రమాలను ఎదిరించేశక్తి వస్తుందని అన్నారు. సుధీర్ సంస్థల అధినేత నూకల వెంకట సాంబశివరావు తెలుగు భాష అభ్యున్నతికి అందరూ కృషిచేయాలన్నారు. ప్రముఖ వైద్యురాలు సి హెచ్ దుర్గారాణి కవుల కృషిని అభినందించారు. సాహితీ పోషకులు పలువురిని సత్కరించారు. సంస్థ ఉపాధ్యక్షులు కందికొండ రవికిరణ్ కవులను పరిచయం చేయగా, ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయ రాజు స్వాగతం, కోశాధికారి చామర్తి వెంకట సుబ్బయ్య వందన సమర్పణ పలికారు. పొత్తూరి సీతారామారావు, బి వసంత కుమార్,కొండాయగుంట రాము, కొల్లా జయశ్రీ, కనకవల్లి,సామినేని శైలజ,డి శ్రీవల్లి పాల్గొన్నారు. పలువురు సాహితీ ప్రముఖులు పాల్గొన్నారు.

## కొండబిట్రగుంటలో 4.48కోట్లతో పలు అభివృద్ధి పనులకు శృంగేరి పీఠాధిపతిచే శంకుస్థాపన

**బిట్రగుంట,(నెల్లూరు) నవంబరు17,ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం కర్నాటక రాష్ట్రానికి చెందిన శృంగేరి శారద పీఠ జగద్ గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామివారిచే 4కోట్ల48 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి,నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్‌సి బీదా రవిచంద్ర సమక్షంలో శంకుస్థాపనచేశారు. ఆలయంలో 2.60కోట్లతో ఆలయ గాలిగోపురం 1.65కోట్లతో ఆలయ మహాప్రాకారం 23లక్షలతో రథశాల నిర్మాణ పనులకు ఈ సందర్భంగ శిలాఫలకాలని వారు ఆవిష్కరించారు.భక్తుల గోవిందనామస్మరణలు వేదపండితుల వేద మంత్రోశ్చరణలు మంగళకర మేళతాళాలతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగ విధుశేఖర బారతి మహాస్వామి మాట్లాడుతు సనాతన ధర్మ,ప్రాచీన దేవాలయాల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వంచేస్తున్న కృషిని ఆయన ప్రశంశించారు.తన జిల్లా విజయయాత్రలో భాగంగ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకొని ఆయల అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం చాలా సంతోషంగ వుందన్నారు.ఈప్రాంతంలో రానున్నరోజుల్లో ఈదేవస్థానం మరింత అభివృద్ధిచెంది భక్తుల కోర్కెలుతీర్చే శ్రీప్రసన్నుడి ఆశీస్సులు అందరికి అందేల వుండాలని తీను ఆకాంక్షిస్తున్నట్లు



పేర్కొన్నారు.దేవాలయాల పరిరక్షణఅందరి భాద్యతని అది గుర్తెరిగి వాటిని సంరక్షించుకున్నప్పుడే హిందుమతం విరాజిల్లుతుందన్నారు.తొలుత ఆలయానికి విచ్చేసిన శృంగేరి శారదాపీఠం జగద్‌గురువులు విజయశేఖర భారతి మహాస్వామికి,దేవాదయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి దేవస్థాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అంతకు ముందు దేవస్తానంచుట్టు గోవింద నామస్మరణతో గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించారు.జగద్‌గురువు శృగేరి పీఠదిపతి విజయశేఖర మహాస్వామి ఈ సందర్బంగ శారదాపీఠం నుండి తనవంతు దేవస్థానానికి లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో కావలి నియోజకవర్గంలోని టిడిపి నేతలు,భక్తులు అధికసంఖ్యలో హాజరై జగద్‌గురువు విజయశేఖర మహాస్వామివారి ఆశీస్సులుపొందడంతోపాటు ఆయన ప్రవచనాలనుకూడ ఆలకించి తమజన్మ ధన్యమైందని వారు భావించారు.కాగ ఆదివారం ఉదయం కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి దేవస్థానాన్ని తొలిసారిగా ఎంఎల్‌ఎ హోదాలో గేలు పొందిన అనంతరం సందర్శించి శంకుస్థాపన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

# తిరుమల సమాచారం

## దేవుడిచ్చిన అవకాశంగా భావిస్తున్నా

### ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా టిటిడి ఇఒ శ్యామలరావు ప్రమాణం



**తిరుమల,నవంబరు17ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ధర్మకర్తలమండలిలో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా సేవలందించే పవిత్రమైన అవకాశం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామల రావు తెలిపారు. ఇప్పటికే కలియు గప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో సేవకుడుగా సేవలందించే భాగ్యంతో బాటు ఇప్పుడు ఈ అదనపు అవకాశం స్వామివారి ఆశీస్సులుగా భావిస్తున్నానన్నారు. టిటిడి దర్మకర్తలమండలిలో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా ఆదివారం ఉదయం ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఇఒ శ్యామలరావు చేత అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం అదే హోదాలో ఇఒ శ్యామలరావు దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఇఒ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకీ అవకాశం కల్పించడం పట్ల ధన్యవాదాలు తెలిఆపరు. గత ఐదు నెలలుగా టిటిడిలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టామని, సామాన్యభక్తులకు సౌకర్యాల కల్పన, అన్నప్రసాదాలు, లడ్డూల నాణ్యత పెంచామన్నారు. భవిష్యత్తులో టిటిడి ధర్మకర్తలమండలి ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## వైభవోత్సవ మండపంలో వనభోజనం

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో కలియుగవైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సమక్షంలో కార్తీక వనభోజనం ఆదివారం ఉదయం వైభవోత్సవ మండపంలో వేదోక్తంగా నిర్వహించారు. వనభోజన మహోత్సవం సాధారణంగా పచ్చని చెట్లనడుమ,ఉసిరి చెట్లనడు పార్వేటమండపం అటవీప్రాంతంలో చేపడతారు. అయితే ఈ ఏడాది కూడా వర్షం కారణంగా ఈ కార్యక్రమాన్ని ఆలయానికి ఆగ్నేయభాగంలోని వైభవోత్సవ మండపంలో నిర్వహించారు. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుండి ఇక్కడకు వేంచేపుచేసి అర్చకులు ఆగమోక్తంగా, వేదమంత్రాల నడుమ విశేష స్నపనతిరుమంజనం జరిపించారు. అనంతరం ఉత్సవమూర్తులకు ధూపదీపకర్పూర



నివేదనలు, ప్రసాదం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ జె. శ్యామలరావు దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒ సురేంద్ర, అర్చకులు పాల్గొన్నారు.

## 21న ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు

### ఫిబ్రవరి నెల కోటా ఎలక్ట్రానిక్ డిప్, 22న వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న 2025 ఫిబ్రవరి నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఆర్జిత సేవా టిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 21వతేదీ గురువారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 23వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది.ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తోంది. 27న శ్రీవారి సేవ కోటా విడుదలవుతుంది. భక్తులు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జివోవి.ఇన్"వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవాలి.



## శ్రీవారిదర్శనంతో మనసు సంతోషం: పలువురు ప్రముఖులు

**తిరుమల,నవంబరు 17 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటే మనసు ఎంతో హాయిగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకు న్నామని పలువురు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీవారిని పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఛైర్మన్ రాధా మోహన్‌సింగ్, సినీనటుడు రాజేంద్రప్రసాద్, ప్రభుత్వవిఫ్ గణబాబు కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శనం చేసు కున్నారు. దర్శనానంతరం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

## 'ఆధార్'తోనే శ్రీవారి సేవలు

### మధ్యవర్తులు, దళారుల నియంత్రణకు చర్యలు

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు టిటిడి కల్పిస్తున్న దర్శనం, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు టిటిడి కార్యచరణ రూపొందించింది. ఇందులో భాగంగా భక్తులకు ఆఫ్‌లైన్(కౌంటర్‌సేవలు), ఆన్‌లైన్(వెబ్‌పోర్టల్)రెండింటిల అందించే సేవలు అనేకమంది వ్యక్తులు భక్తులను మోసంచేసి భారీ మొత్తంలో డబ్బులు వసూలుచేస్తున్నారు. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా టిటిడి అందిస్తున్న సేవలలో పారదర్శకతను పెంచేందుకు అధికారులు ఆధార్ ఆధారంగా సేవలందించేందుకు చూడాల్సి ఉంది. ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు పొందే దళారులు, మధ్యవర్తులపై టిటిడి చర్యలు చేపట్టింది. బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్‌నంబర్లు, మెయిల్ ఐడి ప్రూఫ్‌లు రద్దుచేశారు. ఫేక్ మొబైల్ నంబర్లు, మెయిల్ ఐడిలు,ఐడి ప్రూఫ్‌లు ఉపయో




గించి ఇప్పటికే బుక్‌చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతింపబడవని తెలిపారు. నిజమైన భక్తులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టిటిడి కార్యాచరణ రూపొందించింది, సరైన ధృవీకరణ కోసం ఆదార్‌సేవలను ఉపయోగించేలా టిటిడి చర్యలు తీసుకుంది.

## తెలుగు రాష్ట్రాల రైల్వేజోన్‌లో మొత్తం 78,434మంది ఓటర్లు

**తుది జాబితాను ప్రకటించిన ఎన్నికల అధికారులు**

**గుంతకల్లు రైల్వే,నవంబరు 17,ప్రభాతవార్త:** రానున్న డిసెంబరులో తెలుగు రాష్ట్రాల్లో జరగబోయే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ఓటర్ల తుది జాబితాను ఎన్నికల అధికారులు ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 78,434మంది రైల్వే నాన్ గెజిటెడ్ సిబ్బంది/ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరగనున్న రైల్వే రహస్య బ్యాలెట్ ఎన్నికలు-03,జోన్ పరిధిలో ఓటర్ల తుది జాబితాను ఎన్నికల అధికారులు శనివారం విడుదల చేశారు.

సికింద్రాబాద్ డివి జన్‌లో 20,876మంది ఓటర్లు ఉండగా విజయవాడ డివిజన్‌లో 17,577మంది, గుంతకల్లు డివిజన్‌లో 14,359, హైదరాబాద్ డివిజన్‌లో 6,775, నాందేడ్ డివిజన్‌లో 5,245 మంది, గుంటూరు డివిజన్‌లో 4,497 మంది జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్వే నిలయంలో 2,941 మంది, లాలాగూడ వర్క్‌షాపులో 2,829 మంది, గుంటుపల్లి వర్క్‌షాపులో 1,999మంది, తిరుపతి సిఆర్ఎస్ వర్క్‌షాపులో 1,336మంది చొప్పున మొత్తం డివిజన్‌లు,వర్క్‌షాపులలో కలిపి 78,434మంది రైల్వే సిబ్బంది/ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.


అంతరంగ వీక్షణం పుస్తకావిష్కరణ దృశ్యం

# మానవస్పర్శకు సజీవ రూపమివ్వడమే అసలైన సాహిత్యం

## సాహితీవేత్తల వృత్తిని, ప్రవృత్తిని రికార్డు చేసిన గ్రంథం
## అంతరంగవీక్షణం పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** మానవస్పర్శకు సజీవ రూపాన్నివ్వడమే అసలైన సాహిత్యమని వక్తలు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఠాగూర్ గ్రంథాలయంలో మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ ఆధ్వర్యంలో కొమ్మవరపు విల్సన్ రావు సాహితీవేత్తలతో నిర్వహించిన ముఖాముఖిల సంకలనం ఖిఅంతరంగ వీక్షణంఖి గ్రంథావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు సాహిత్య ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య ఆవిష్క రించారు. అనంతరం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఒక వ్యక్తిని ఇంటర్వ్యూ చేయడం చాలా కష్టం. అందులోనూ సాహితీవేత్తల్ని ఇంటర్వ్యూ చేయడం మహా కష్టం. ఆ కష్టాన్ని ఇష్టంగా చేసుకుని 34 మంది సాహితీవేత్తల్ని ఇంటర్వ్యూ చేయడం, ఆ ఇంటర్వ్యూలన్నీ కలిపి ఒక గ్రంథంగా తీసుకురావడం ఎంత గొప్ప విషయమో జర్నలిస్టుగా నాకు తెలుసన్నారు. అంత కష్టాన్ని ఓర్చి ఈ పుస్తకం సమాజానికి అందించడానికి విల్సన్ రావు కి సాహిత్యంపై వున్న ప్రేమే కారణమన్నారు. అధ్యక్షత వహించిన సత్యాజీ మాట్లాడుతూ ఈ పుస్తకంలోని ఇంటర్వ్యూల ద్వారా గొప్ప గొప్ప సాహితీవేత్తల జీవన నేపథ్యం, వారి కష్టాలు, దుఃఖాన్ని ఈ తరం వారు తెలుసుకోవచ్చన్నారు. పుస్తకాన్ని సమీక్షించిన డా.సుంకర గోపాల్ మాట్లాడుతూ రెండు మూడు తరాల సాహితీవేత్తల వృత్తిని, ప్రవృత్తిని రికార్డు చేసిన విల్సన్ రావు చరిత్రలో ఓ పేజీగా రికార్డవుతారన్నారు. ఈ పుస్తకం సాహితీవేత్తలకే కాదు సాధారణ పాఠకులకు కూడా రిఫరెన్స్ గ్రంథంగా ఉపయోగ పడుతుందన్నారు. సాహితీవేత్త బండ్ల మాధవరావు మాట్లాడుతూ విల్సన్ రావు సాహిత్యపు అద్దంలోంచి సమాజాన్ని చూస్తున్న ఒక కొత్త చూపుకు ఈ ఇంటర్వ్యూల గ్రంథం తిరుగులేని నిదర్శనమన్నారు. రచయిత విల్సన్ రావు మాట్లాడుతూ 34మంది సాహితీవేత్తల జీవన, సాహితీ నేపథ్యాన్ని అక్షరాలుగా మార్చడంలో తాను పడ్డ కష్టాన్ని వివరించారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి, మల్లెతీగ కలిమిశ్రీ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమాన్ని చొప్పా రాఘవేంద్రశేఖర్ పర్యవేక్షించారు.

# వారం రోజుల్లో శ్రీకాళహస్తీశ్వరుని పాలకమండలి

## ఎంఎల్ఏ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**శ్రీకాళహస్తి,నవంబరు17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారం రోజుల లోపల పాలక మండలి నియామకం జరగవచ్చునని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రకటించారు. దాంతో ఆశావహుల్లో కొత్త ఆశలు చిగురించాయి. గతంలో ధర్మకర్తల మండలిలో 15 మంది సభ్యులు ఉండే వారని ప్రస్తుతం 17 మందిని చేసారన్నారు.కొత్తగా బ్రాహ్మణుల నుంచి ఒకరు, నాయి బ్రాహ్మణుల నుంచి ఒకరిని పాలకమండలిలో తీసుకోవాలని నిర్ణయించినట్లు వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ కోసం ఆది నుంచి పని చేస్తున్న వారికి సముచిత స్థానం ఉంటుందని సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి పగ్గాలు ఎ వరికి అన్నది నిర్ణయించామన్నారు. ఇక సభ్యులకు సంబంధించి కూటమి నాయకులు సర్దుబాటు జరపాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ వారంలోపల పూర్తి అవుతుందని వివరించారు. బోర్డులో రిజర్వేషన్లతో పాటు మహిళలకు సంబంధించిన రిజర్వే షన్లను ఖరారు చేయాల్సి ఉం దన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కీలక నామినేటెడ్ పదవుల్లో 'శ్రీకాళ హస్తీశ్వరుని ధర్మకర్తల మండలి' ఉంది. ఇక్కడ ఒక్కటే ఆశావహులకు అవకాశం కల్పించుటకు వీలుంటుంది. రెండేళ్ళ పదవి కాలంతో ఏర్పడే ధర్మకర్తల మండలిని ప్రభుత్వాలు వచ్చిన వెంటనే నామినేట్ చేసుకుంటే రెండుసార్లు నియమించుకోవచ్చు. కానీ అధికారంలో ఉండే పార్టీల్లో పదవులకు సంబంధించి ఏకాభిప్రాయంకుదరటం లేదు. దాంతో ఒక సారి మాత్రమే నియమించుకోగల్గుతున్నారు. గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో గోపాలకృష్ణారెడ్డి మంత్రిగా ఉన్నపుడు కూడా రెండవ బోర్డును నియమించుకోలేక పోయారు. కానీ 1999లో నామినేట్ చేసిన బోర్డు రథసారధికి రెండవ సారి 2003లో వివిధ సమీకరణలతో అవకాశం కల్పించారు.కానీ నెలల్లోనే ఎన్నికలు, ప్రభుత్వం మారటం జరగింది. ఇక గత వైకాపా పాలనలో కూడా మొదట బోర్డు నియామకం చేసుకోలేక పోయారు. ఎన్నికలకు రెండు సంవత్సరాల ముందు బోర్డును నియమించారు.రెండవసారి మళ్ళీ మొదటి చైర్మెన్‌కే పగ్గాలు ఇచ్చారు.కానీ ఆయన మూడు నెలల కన్నా ఎక్కువ ఉండలేక పోయారు. ఎన్నికలు జరగటం ప్రభుత్వం అధికారం కోల్పో యింది.ఏ ప్రభుత్వం అయినా శ్రీకాళహస్తీశ్వరుని పాలకమండలి ఒకసారి మాత్రమే నియమిం చుకోల్గుతున్నారు.ప్రస్తుతం శాసనసభ్యుడు ఆశావహులకు ఓ తీపికబురుఅందించారు.మరి శివయ్య సేవాభాగ్యం సభ్యులుగా ఎవరికి వరిస్తుందో వేచి చూడాలి!



# శివయ్య దర్శనానికి పోటెత్తిన భక్తులు

**శ్రీకాళహస్తి,నవంబరు 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి శివభక్తులు పోటెత్తుతున్నారు. వరుస సెలవులతో ఆలయం కిట కిట లాడుతోంది.ఆదివారం శ్రీకాళహస్తి 'జన జాతరగా' మారింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి స్వతహాగా పర్యవేక్షించారు. ఆదివారం సుమారు 30వేల మంది వరకు శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. అభిషేకాలు 84కు చేరుకోగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 52 జరిగినట్లు అధికారులు వివరించారు. సాధారణంగా ఒక కాలానికి అభిషేకాలకు పది మందిని అనుమతిస్తే అభిషేకం జరిగినంత సేపు దర్శించుకోవచ్చు. కానీ అందరికి అవకాశం లెక్కల్లో ఒక్కొక్క కాలానికి కనీసం పాతిక మందిని అనుమతించటంతో గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది.

కాగా ఆదివారం సుమారు 4500 రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. ప్రత్యేక విఐపిల పూజలు కూడా 62జరిగాయి. ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు ఆరువేలు అమ్ముడయ్యాయి. సంస్కరణలతో రోజుకు కనీసం రూ.80వేలు ఆదాయం పెరిగిందని ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు.


# అంతర్రాష్ట్ర దొంగలముఠా అరెస్టు

## రూ.25.74లక్షలు విలువ చేసే బంగారం, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం

## నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్పీ మణికంఠ

**పలమనేరు,నవంబరు 17,ప్రభాతవార్త:** గత కొంత కాలంగా చిత్తూరు జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగలముఠాను జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం అరెస్టు చేశారు.ఈ మేరకు స్థానిక పలమనేరు డిఎస్పీ కార్యాలయంలో నిందితులను జిల్లా ఎస్పీ రిమాండ్ చూపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాలలో వరుస బంగారు ఆభరణాల దొంగతనమే లక్ష్యంగా నేరస్తులు తెగబడుతున్నారని దీనిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు పలమనేరు డిఎస్పీ డి.ప్రభాకర్,చౌడేపల్లె సిఐ రామ్‌భూపాల్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా బృందాని ఏర్పాటు చేశామన్నారు.ఈ క్రమంలో వచ్చిన సమాచారం మేరకు తంబళ్లపల్లె మండలం,ఏటిగడ్డ కు చెందిన ముద్దం చంద్రశేఖర్(32),రాసురి హరిక్రిష్ణ (24), మదనపల్లెకు చెందిన దాసరి నాగరాజు(38), ఎల్.భాస్కర్(37),కే.పవన్‌కుమార్(27),బి.కొత్తకోటకు చెందిన పి.బావాజాన్(35),చౌడేపల్లె మండలం మడుకూరు గ్రామానికి చెందిన గుంతలపేట లక్ష్మీపతి(30)లను అరెస్టు చేశామన్నారు.వీరు ఒంటరిగా ఉన్న మహిళలను లక్ష్యంగా చేసుకుని చౌడేపల్లెలో 4,గంగవరంలో 1,ముదివేడు లో 1,రామసముద్రంలో 2,పలమనేరులో 1,రాళ్ళబుదుగురులో 1,బైరెడ్డిపల్లెలో ఒక బంగారు గొలుసులను,గత రెండు సంవత్సరాలుగా బెంగళూరులో ద్విచక్రవాహనాలను చోరీ చేశారని, ఈ మేరకు వారి వద్ద నుండి 3 ద్విచక్రవాహనాలు,రూ.25,74,000లు విలువ చేసే 332 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని నిందితును రిమాండుకు పంపడం జరిగిందన్నారు.పుంగనూరులో వరుస దొంగతనాలకు పాల్పడిన పుంగనూరు మండలం, సుగాలిమిట్టకు చెందిన బుక్క ప్రసాద్ నాయక్(26)ను సైతం అరెస్టు చేసి అతని వద్ద రూ.6లక్షలు విలువ చేసే 69 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.50వేలు విలువ చేసే ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించామని తెలిపారు.నానాటికి నూతన పద్ధతులలో ప్రజలను నేరస్తులు మోసం చేస్తున్నారని, ప్రజలు వారి పరిసరప్రాంతాలలో అనుమానితులను గమనిస్తే వెంటనే పోలీసుకు సమాచారం అందించాలని సూచించారు.సైబర్ నేరాలు నానాటికి పెరిగిపోతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఫోన్‌లకు వచ్చే లింకులను నమోదు చేయరాదని అలా చేస్తే నేరస్తులు ఫోన్‌లను హాక్ చేసి వ్యక్తిగత సమాచారాలతో పాటు బ్యాంకు నగదును సైతంచోరీ చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ డి.ప్రభాకర్,పలమనేరు డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్ఐలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


నిందితులను రిమాండు చూపుతున్న దృశ్యం


ఆచార్య వెలమల సిమ్మనకు 'జ్ఞానజ్యోతి' పురస్కారం

# ఆచార్య వెలమల సిమ్మన్నకు జ్ఞాన జ్యోతి పురస్కారం

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆచార్య వెలమల సిమ్మన్నకు జ్ఞాన జ్యోతి పురస్కారం లభించింది.జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఏటా ఇచ్చే జ్ఞాన జ్యోతి పురస్కారం ఆచార్య వెలమల సిమ్మన్నకు ఆదివారం సాయంత్రం జరిగిన ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరిగిన ప్రత్యేక సభలో ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మనుషిలో జ్ఞానాన్ని పెంచేది గ్రంథమని, అటువంటి జ్ఞానాన్ని పెంచే అనేక విజ్ఞానదాయక గ్రంథాలు రచించిన ఆచార్య వెలమల సిమ్మన్న ధన్యులన్నారు.ఉత్కృష్ట రచనల ద్వారా భవిష్యత్తు తరాలకు జ్ఞాన జ్యోతులు పంచారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రచయిత సంఘం అధ్యక్షులు డాక్టర్ సి. భవానిదేవి అధ్యక్షతన,ఈ సభ జరిగింది ప్రపంచ తెలుగు రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జివి పూర్ణచందు, సాహితీవేత్త గుమ్మాసాంబశివరావు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం గౌరవసలహాదారులు గబ్బిట దుర్గాప్రసాద్, ఠాగూర్ గ్రంథాలయం అధికారిణి కే.రమాదేవి తదితరులు పాల్గొని వెలమల చేసిన సాహిత్య ,భాషా కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని సంఘం ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, శర్మ సిహెచ్, ఎస్ఎం. సుభాని, నానా, కేజీ రమేష్ తదితరులు నిర్వహించారు.

# శెట్టిబలిజ కార్తీక వన సమారాధనలో ఉద్రిక్తత

## మంత్రి సుభాష్ వ్యాఖ్యలకు దుమారం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 17, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా కాకినాడ పట్టణంలో మెక్లారిన్ స్కూల్ గ్రౌండ్ ప్రాంగణంలో ఆదివారం జరిగిన శెట్టిబలిజ కార్తీక వనసమారాధనలో మంత్రి సుభాష్ వ్యాఖ్యలు దుమారం లేపాయి. వేదికపై కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ఇద్దరు పోటీ చేస్తుంటే కుల సంఘాలు ఒకరికి మద్దతు చేయడం సరికాదన్నారు. వెంటనే ప్రత్యర్థి వర్గం కార్యకర్త నిన్ను ఎవరూ ఆపలేదు కదా అని మంత్రిని ఏకవచనంతో పరుష పదజాలంతో మాట్లాడటం జరిగింది. సుభాష్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన వ్యక్తిని బలవంతంగా పోలీసులు వేదిక నుండి బయటకు తీసుకు వెళ్లిపోయారు. దీంతో ప్రాంగణంలో కొంతసేపు ఇరువర్గాల మధ్య బాహాబాహీ నెలకొంది. ఒకరిపై ఒకరు కుర్చీలు విసురుకున్నారు. సంస్కారం లేని వ్యక్తులను పట్టించుకోవద్దని మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగించారు.

ఈసమారాధనలో మాజీ మంత్రి చెల్లు బోయిన వేణుగోపాల కృష్ణ, మాజీ ఎమ్మెల్యే పిల్లికి అనంతలక్ష్మి సత్యానారాయణమూర్తి దంప తులు, మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, పెంకి శ్రీనివాస్ బాబా, మాజీ కార్పొరేటర్ పలివెల గాయత్రి త్రిమూ ర్తులు, మహిళలు, పిల్లలు, శెట్టిబలిజ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఆర్‌సి, యంయస్‌యంఇ,లోకాయుక్తలను తరలించరాదు

## రౌండ్ టేబుల్ సమావేశంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నేతలు డిమాండ్


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వివిధ రంగాలకు చెందిన మేధావులు

**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సి), కడప జిల్లాలో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన కొప్పర్తి యంయస్‌యంఇ మెగా పార్క్, లోకాయుక్తలను అమరావతికి తరలించడాన్ని రాయలసీమ ప్రాంత రాజకీయ పార్టీలు, మేధావులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నేతలు, సిపిఐ నేతలు, వివిధ రంగాలకు చెందిన మేదావులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చర్చించారు. ఈ చర్య శ్రీభాగ్ రాయ లసీమ హక్కుల పత్రం స్పూర్తికి విరుద్ధమన్నారు. ఏ దేశమైనా, రాష్ట్రమైనా అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ ద్వారానే ప్రాంతాల మధ్య అసమానతలు తొలగిపోతాయని, శ్రీభాగ్ ఒప్పందం, శ్రీకృష్ణ, శివరామకృష్ణన్, బోత్సవ్ లాంటి మేధావులు కమిటీ నివేదికలు ఇదివరకే చెప్పి ఉన్నాయి. ఈ ప్రాంత ప్రజల ఆవేదన, అసహనాన్ని గమనిం చాలి, లేకుంటే మరొక్కసారి రాయలసీమ ఉద్య మం ఉవ్వెత్తున లేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నేతలు కెవి.రమణ, జి.నాగన్న, ఆర్. రామకృష్ణరెడ్డి, ఎం.వెంకటేసులు, బి.రాజేష్, శ్రీనివాసులురెడ్డి, నాగలింగయ్య, సిపిఎం నేతలు బాలరంగయ్య, టి.రామాంజినేయులు, చామలూ రు రాజగోపాల్, సి.సోమశేఖర్‌రెడ్డి,జలసాధన సమితి ఆర్.రామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టు రాయలసీమ ప్రజల హక్కు

## వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** కర్నూలులో హైకోర్టు రాయలసీమప్రజల హక్కు అని ప్రస్తుతం ఉన్న లోకాయుక్త, హెచ్‌ఆర్‌సిలను ఇక్కడి నుంచి తరలిస్తే మరో ఉద్యమం తప్పదని అనంతపురం జిల్లా వైసిపి అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ వాసిగా చెప్పుకునే చంద్రబాబునాయుడు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. చంద్రబాబు నాయుడు శంకుస్థాపనలకే హంద్రీనీవాను పరిమితం చేశారని, దివంగత నేత వైఎస్ఆర్ సీఎం అయ్యాక హంద్రీనీవా పనులు చేపట్టి 2012 నుంచి కృష్ణ జలాలు రాయలసీమకు తీసుకురాగలిగారన్నారు. నేడు కరువు ప్రాంతమైన రాయలసీమకు హంద్రీనీవా జలాలు వస్తున్నాయంటే అది దివంగత నేత వైఎస్ఆర్ చలవేనని గుర్తు చేశారు. హంద్రీనీవా సామర్థ్యం 3,850 క్యూసెక్కులు ఉంటే ప్రస్తుతం 2,200 క్యూసెక్కులు వస్తున్నాయన్నారు. 6200 క్యూసెక్కులు సామర్థ్యానికి గతంలోని సీఎం జగన్ మోహన్‌రెడ్డి జీవో జారీ చేసిందని, నేడు మళ్లీ కూటమి ప్రభుత్వం 3,850 క్యూసెక్కులకే పరిమితం చేస్తున్నారని, దీని వల్ల రాయల సీమకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. విలేకర్ల సమావేశంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాకే చంద్రశేఖర్, నగరాధ్యక్షులు చింతాసోమశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ, విజయవాడ, హైదరాబాద్‌లకు విమాన సర్వీసులు పెంచిన ఏయిరిండియా

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ,విజయవాడ,హైదారాబాద్‌లకు ఎయిరిండియా విమాన సర్వీసులు పెంచింది. ఏపీ,టీజీ రాష్ట్రాల విమాన ప్రయాణీకులకు ఇది శుభవార్తే! శీతాకాల సర్వీసుల్లో భాగంగా అదనపు సర్వీసులను ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రకటించింది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నుంచి అదనపు సర్వీసులను ప్రకటించడంతో ఈ మూడు నగరాలనుంచి వారంలో నడిచే సర్వీసుల సంఖ్య 173 నుండి 250కి పెరిగాయి. కొత్తగా ప్రకటించిన సర్వీసుల్లో హైదరాబాద్-గ్వాలియర్ డైరెక్ట్ సర్వీస్, విశాఖపట్నం-విజయ వాడ సర్వీస్‌ఉన్నాయి. హైదరాబాద్ నుంచి బెంగళూరు,కోచికి సర్వీసుల సంఖ్యపెంచారు. అలానే హైదరాబాద్ నుంచి సౌదీ అరేబియాలోని మూడు ప్రధాన విమానాశ్రయాలకు ఎయిరిండియా ఎక్స్ ప్రెస్ సర్వీసులు నడుపుతున్నట్లు కంపెనీ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ అంకుర్ గార్గ్ తెలిపారు. విజయవాడ నుంచి అంతర్జాతీయ గమ్యాలకు విమాన సర్వీసులు నడుపుతున్న ఏకైక సంస్థ ఎయిరిండియానే అని ఆయన చెప్పారు. సీజన్ మొత్తం మీద ఈ నగరాల నుంచి సర్వీసుల సంఖ్య 45 శాతం పెరిగినట్లు అంకుర్ గార్గ్ తెలిపారు.

# దయా స్వరూపిణి కనక దుర్గమ్మ:గరికపాటి



**ఇంద్రకీలాద్రి, నవంబరు17, ప్రభాతవార్త:** అమ్మల గన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఎన్ని అవతారాలు ఎత్తినా అవన్నీ లోకరక్షణార్థమేనని బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచించారు. భక్తుల కష్టాలను తీర్చడానికి దయాస్వరూపిణి అయిన అమ్మవారు అవతరిస్తారని ఆయనచెప్పారు. ఆదివారం రెండోరోజు విజయవాడ కెబిఎన్ కళాశాలలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఎస్‌కెపివివి హిందూహైస్కూల్ కమిటీ సంయుక్త నిర్వహణలో జరిగిన శ్రీ కనకదుర్గాలహరి ప్రవచనామృత కార్యక్రమం దుర్గమ్మ వైభవాన్ని చాటుతూ గరికపాటివారి ప్రవచనం కొనసాగింది. అపర శంకరులు జగద్గురువు ఆదిశంకరాచార్య విరచిత కనకదుర్గాలహరి శ్లోకాలను ఆశువుగా వల్లిస్తూ వాటి అర్థాన్ని సరళభాషలో భక్తులకందిస్తూ మన తల్లి, తండ్రులు ఎలా స్వలాభాపేక్ష లేకుండా మనకు రక్షణ కల్పిస్తారో అలాగే దుర్గమ్మవారు తన బిడ్డలయిన మనలను కంటికిరెప్పలా దయతో కాపాడుతుందన్నారు. దుర్గ నామస్మరణతో కష్టాలన్నీ పటాపంచలవుతాయని వివరించారు. ముందుగా ఈ ప్రవచానమృత కార్యక్రమానికి బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ కమిటీ అధ్యక్షుడు టి శేషయ్య, కెబిఎన్ కళాశాల కార్యదర్శి టి శ్రీనివాసు లు జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రవచన కార్యక్రమం అనంతరం గరికపాటి నరసింహారావును ఘనంగా సత్కరించారు. దుర్గమ్మవారి చిత్రపటాన్ని అందించారు.

ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ బిల్వార్చన సేవను ఈనెల 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్ర హోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

29వ తేదీ మాస శివరాత్రి సందర్భంగా సాయంత్రం 4 గంటలకు 25కెజిల అన్నంతో అన్నాభిషేకం నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. దుర్గమ్మ ఆలయంలో ఆదివారం నాడు ఇఓ కెఎస్ రామారావు నేతృత్వంలో అఖండ ధ్యానయజ్ఞం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**దుర్గమ్మవారికి బంగారుకాసుల పేరు కానుక :** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం విజయవాడకు చెందిన ఏ సూరిబాబు మరియు కుటుంబసభ్యులు 65గ్రాముల బరువుకల బంగారు కాసుల పేరును కానుకగా అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన మోటుపల్లి సురేష్ మరియు కుటుంబసభ్యులు రు.1లక్షవిరాళమందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా వాట్సాప్‌కాల్ చేయండి

## డిసెంబర్ నుంచి నియోజకవర్గంలో పర్యటిస్తా: మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి భరోసా

**అనంతపురం, నవంబరు 17 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో వైకాపా నాయకులకు ఏ కష్టం వచ్చినా కార్యకర్తలకు అండగా ఉంటానని, తనకు వాట్సాప్ కాల్ చేయండని. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం అనంతపురం జిల్లా కేంద్రంలో ఉన్న తన నివాసంలో పెద్దవడుగూరు నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు నాయకులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో పెద్దారెడ్డి మాట్లాడుతూ రెండు వర్గాల నుంచి మార్పు కోరుకుంటేనే ఫలితం ఉంటుంది. నేనొక్కడినే మార్పు కోరుకుంటే ఏం లాభం అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాడిపత్రి నియోజకవర్గంలో ఏ మండలంలో కానీ, గ్రామంలోకానీ గొడవలను ప్రోత్సహించ లేదన్నారు. గ్రామాల్లో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడ్డారని, గ్రామాభివృద్ధి కోసం పని చేశానన్నారు.

ఇప్పుడు మండలాల్లో గ్రామాల్లో చిన్న చిన్న విషయాల్లో కూడా తెలుగుదేశం వారు బెదిరింపులకు పాల్పడుతు న్నారన్నారు. ఎక్కడైనా కార్యకర్తలకు ఇబ్బంది కలిగితే మిగతా మండల నాయకులు, కార్యకర్తలు వారికి మద్దతుగా పోలీస్‌స్టే షన్ వద్దకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేను సం పూర్ణ సహకారం ఇస్తానని పెద్దారెడ్డి తెలిపారు.

# ఆప్ మంత్రి కైలాశ్ గెహ్లోత్ రాజీనామా



**న్యూఢిల్లీ, నవంబరు 17:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీపార్టీకి భారీ షాక్ తగిలింది. ఢిల్లీ రవాణా మంత్రి కైలాష్ గెహ్లోత్ ఆ పార్టీకి రాజీనామాచేసారు. ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి కేజ్రీవాల్‌కు లేఖపంపించారు. ఢిల్లీ ప్రభుత్వం అసంపూర్తి వాగ్దానాలు చేస్తోందని, పార్టీ తీవ్రమైన సవాళ్లు ఎదుర్కొంటున్నది గెహ్లోత్ ఆలేఖలో ఆరోపించారు. ఢిల్లీ ప్రజలకు సేవచేయాలని నిబద్ధతతో ఏర్పడిన ఆప్ ఆశయాలను ఆ పార్టీనేతల రాజకీయ ఆశయాలు అధిగమించాయని మండిపడ్డారు. ఢిల్లీ మంత్రి కైలాష్ రాజీనామాపై ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ స్పందించారు. బిజెపి దిగజారుడు రాజకీయాలతో కుట్రలను విజయవంతంగా అమలుచేస్తోందన్నారు. బిజెపి ఒత్తిడితోనే కైలాష్ రాజీనామా చేసారని, గెహ్లోత్‌ను సిబిఐ, ఇడి వంటి ఏజెన్సీలు టార్గెట్ చేయడంవల్లనే రాజీనామా చేసారన్నారు. ఐదేళ్లపాటు ప్రభుత్వంలో ఉన్న గెహ్లోత్ అలాంటి ఆరోపణలు చేయలేదని బిజెపి ఇచ్చిన స్క్రిప్టునే ఆయనిపుడు చదువుతున్నారని ఆరోపించారు. అదేసందర్భంగా ఢిల్లీ బిజెపి కూడా స్పందించింది. ఆప్ మునిగిపోయే పడవ అని అర్థం అవుతున్నదని, కేజ్రీవాల్‌తో ఉన్న ప్రతి ఒక్కరూ బయటకు వచ్చేస్తున్నారని వివరించింది. బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ కైలాశ్ గెహ్లోత్‌మంత్రి పదవికి ఆప్ సభ్యత్వానికి రాజీనామా చేసారన్నారు. ఆప్ ప్రస్తుతం ఖాస్ ఆద్మీపార్టీగా మారిందని ఎద్దేవా చేసారు. ఢిల్లీప్రజలకు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసి అవినీతిలో కూరుకు పోయిందన్నారు.

**మరోవైపు బిజెపి మాజీ ఎమ్మెల్యే ఆప్‌లో చేరిక**

ఇదిలా ఉంటే మంత్రి కైలాశ్ రాజీనామా చేసిన కొద్దిసేపటికే బిజెపి మాజీ ఎమ్మెల్యే అనిల్‌ఝా ఆప్‌లో చేరారు. ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సమక్షంలో ఆయన ఆప్ తీర్థం పుచ్చుకున్నారు. కిరారి అసెంబ్లీ స్థానం నుంచి గతంలో రెండు సార్లు బిజెపి ఎమ్మెల్యేగా కొనసాగారు. కేజ్రీవాల్‌పై ప్రశంసలు కురిపిస్తూ పూర్వాంచల్ వర్గంకోసం పనిచేసిన ఏకైక వ్యక్తి కేజ్రీవాలేనన్నారు. ఢిల్లీలో ప్రజలకు అంతంతమాత్రంగానే ఉన్న మౌలికవసతులను మెరుగుపరిచారని, గత పదేళ్లలోప్రతి ఇంటికీ తాగునీరు అందేలా కృషి చేసారని అన్నారు.

అదే కార్యక్రమంలో పాల్గొన్నా ఆప్ జాతీయ కన్వీనర్ అరవిం ద్‌కేజ్రీవాల్ స్పందిస్తూ అనిల్‌ఝా పూర్వాంచల్ కమ్యూనిటీలోని పెద్దనేతల్లో ఒకరని అన్నారు. యూపి, బీహార్‌నుంచి విద్య ఉపాధికోసం ప్రజలు ఢిల్లీకి వస్తారని, కొన్నేళ్లనుంచి బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఈ ప్రజల అవసరాలను గుర్తిం చడం మానేశాయన్నారు. తాను సిఎం అయ్యాక వారి కాలనీలను అభివృద్ధి పరచి జీవన ప్రమాణాలు మెరుగుపరిచానని మాజీ సీఎం గుర్తు చేసారు.

# హైపర్‌సోనిక్ క్షిపణి విజయవంతం



**న్యూఢిల్లీ, నవంబరు 17:** భారత్ తొలిసారిగా సుదూర లక్ష్యం ఛేదించే హైపర్‌సోనిక్ క్షిపణిని పరీక్షించి విజయవంతం అయింది. ఆదివారం ఉదయం కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వెల్లడించారు. ఈ పరీక్షతో భారత్ దీర్ఘశ్రేణి హైపర్ సోనిక్ క్షిపణులున్న దేశాల జాబితాలోచేరింది. 1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఇది ఛేదిస్తుంది. వివిధ రకాల వార్‌హెడ్‌లను అమర్చేలా ఈ క్షిపణిని డిజైన్‌చేసారు. ఒడిశా తీరంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలామ్ ఐలాండ్‌లో ఈపరీక్ష నిర్వహించారు. అతానయధునిక మిలిటరీ టెక్నాలజీని సాధించిన అతికొద్దిదేశాల జాబితాలో ఇపుడు భారత్‌కూడా చేరిందని రక్షణశాఖ ఎక్స్‌లో పోస్టుచేసింది. పరీక్షకు సంబంధించిన విడియోకూడా జతచేసింది. ఈ పరీక్ష సమయంలో క్షిపణి గమనాన్ని వివిధ వేదికలనుంచి అత్యంత అప్రమత్తంగా ట్రాక్ చేసారు. చివరిదశలో అత్యంత కచినచతత్వంతో లక్ష్యాన్ని ఢీకొన్నట్లు డిఆర్‌డిఒ వెల్లడించింది. హైదరాబాద్‌లోని డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలామ్ మిసైల్ కాంప్లెక్స్‌లో దీనిని రూపొందించారు. దేశంలోని ఇతర డిఆర్‌డిఒ ల్యాబ్‌లు పరిశ్రమలు సహకరించాయి. సైనిక దళాలకు చెందిన కీలక అధికారులు శాస్త్రవేత్తల సమక్షంలో ఈపరీక్ష జరిగింది. శబ్దవేగానికి ఐదు రెట్లకంటే అధిక వేగంతో ఈక్షిపణి ప్రయాణిస్తుంది. అంటే సుమారు గంటకు 6200 కిలోమీటర్లకుపైగా వేగం అన్నమాట ఈ క్షిపణుల సాంకేతికతకు పదును పెడితే గంటకు 24,140 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటాయి. అంత స్పీడ్‌లోకూడా శతృదేశాల రాడార్లు, గగనతల రక్షణవ్యవస్థలకు చిక్కకుండా తన దిశనను మార్చుకునే శక్తి దీని గ్లైడ్ వెహికల్‌కు ఉంటుంది. దీనికి ఘన ఇంధన ఇంజన్ అమర్చి ఉండటంతో సుమారు 30 కిలోమీటర్ల ఎత్తుకు చేరుతుంది. అక్కడినుంచి రాకెట్ ఇంజిన్ విడిపోతుంది. దీనికి అమర్చిన గ్లైడ్ వెహికల్ లక్ష్యం దిశగా దూసుకుపోతున్నది. అదే ఖండాంతర క్షిపణులు అయితే భూమినుంచి చాలా ఎత్తుకు వెళ్లి బాలిస్టిక్ గమనంలో లక్ష్యంపై పడతాయి. వీటిని రాడార్లుట్రాక్‌చేయడం చాలా తేలిక. కానీ హైపర్‌సోనిక్ క్షిపణి పూర్తిగా భిన్నం. ఇది రాడార్‌పరిధిలోకి వచ్చేసరికే శతృవు స్పందించడానికి అతిస్వల్ప సమయం ఉంటుంది. దీనితో లక్ష్యాన్ని తేలిగ్గా ఛేదిస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో ధ్వనివేగంతోపోటీపడే ఆయుధాలకోసం అమెరికా, సోవియట్ యూనియన్‌లు తీవ్రంగా ప్రయత్నించాయి. అదే సమయంలో ఐక్యరాజ్యసమితి బాహ్య అంతరిక్ష ఒప్పందంలోని లొసుగులను వాడుకుని దిగువ భూకక్ష్యను పాక్షికంగా ఉపయోగించుకునే ఫోబ్స్ ఆయుధాలను తయారు చేయడం ఆరంభించాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత అమెరికా ఆప్రాజెక్టులనుంచి బయటకు వచ్చేసింది. రష్యాసైతం తగిన నిధులు లేక పోవడంతో వాటిని అటకెక్కించింది. 1972లో చేసుకున్న క్షిపణి నిరోధక ఒప్పందంనుంచి 2002లో అమెరికారష్యాలు బయటకు వచ్చేసాయి. ఆతర్వాత క్షిపణిరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై అమెరికా దృష్టిపెట్టింది. రక్షణ వ్యవస్థలను ఛేదించి దాడిచేసే హైపర్‌సోనిక్ ఆయుధాలను రష్యా అభివృద్ధిచేసింది. వాటి నుంచి పుట్టుకొచ్చిందే అవన్‌గార్డ్ క్షిపణి. చైనా కూడా తొలిసారి 2017లో డిఎఫ్-17 మధ్యశ్రేణి క్షిపణి అమర్చిన హైపర్‌షోనిక్ ఆయుధాన్ని పరీక్షించింది..చైనా లాంగ్‌మార్చ్ రాకెట్‌తో ఫోబ్స్‌ను పోలిన ఆయుధాన్ని పరిశీలించింది. అమెరికా సైతం తాజాగా హైపర్‌సోనిక్ పరిజ్ఞానాన్ని విజయవంతంగడా పరీక్షించింది. మరోవైపు భారత్, ఆస్ట్రేలియా,ఫ్రాన్స్, జర్మనీ,జపాన్ ఉతనతరకొరియాలు ఈ తరహా పరిజ్ఞానం కోసం ప్రయోగాలు కూడా ముమ్మరంచేస్తే ముందు భారత్ ఈదిశగా ఘనవిజయం సాధించింది.

# ప్రాజెక్టులు గుజరాత్‌కు పోతున్నాయి..

**మహారాష్ట్ర యువత ఉపాధినిసైతం లాగేస్తున్నారు**

**ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ ధ్వజం**



**ముంబయి, నవంబరు 17:** ఫాక్స్‌కాన్, ఎయిర్ బస్‌ప్రాజెక్టులను గుజరాత్‌కు తరలించడం వల్లనే మహారాష్ట్ర యువతకు ఉద్యోగాలు లేకుండా పోతున్నాయని కాంగ్రెస్ కార్యదర్శి వాయనాడు కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకగాంధీ వాద్రా ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆమె బిజెపిపైనా, ఎన్డీయే సర్కారుపైనా విమర్శల దాడిచేసారు. మహారాష్ట్రలో 2.5 లక్షలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె అన్నారు. యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ కొత్త విషయాలను నేర్చుకుంటున్నా కూడా రాష్ట్రప్రభుత్వం వారికి ఉద్యోగావకాశాలు కల్పించడంలేదని మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంతో మహాయుతి ప్రభుత్వం విఫలం అయ్యిందనిదుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలనుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మహాయుతి నాయకులు లడ్కీబిహిన్ వంటిపథకాలు తెరపైకి తెచ్చారని విమర్శించారు. ప్రజలు వారి మాయమాటలను నమ్మకుండా అభివృద్ధిగురించి ఆలోచించాలని మహిళలు డబ్బుకోసం కాకుండా మెరుగైన జీవితంకోసం ఓటువేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష మహావికాస్ అగాఢి అధికారంలోకి వస్తే సోయాబీన్ పంట క్వింటాలుకు రూ.7వేలు కనీస మద్దతుధర ఇస్తామన్నారు. సమిష్టిగా ఉంటే భద్రతతో ఉండవచ్చని బిజెపనిచేస్తున్న నినాదాలు పేద ప్రజలకోసం కాదని పెద్దపెద్ద వానయపారాలుచేస్తున్న వారి మిత్రులు ఐక్యంగా ఉండాలని ఆయన సూచిస్తున్నారని అన్నారు. ఆ పార్టీ ఎవరి అభివృద్ధిగురించి కృషిచేస్తున్నదో దేశం మొతానతనికి తెలుసని అన్నారు. పదేళ్ల మోడా పాలనలో రైతులు కార్మికులు కాదువ్యాపారవేత్తలపరిశ్రమలు భద్రంగా ఉన్నాయని అన్నారు. విమానాశ్రయాలు ఓడరేవులు దేశంలోని పలు ప్రధాన కంపెనీలు ఆదాని అధీనంలో ఉన్నాయని గుర్తుచేసారు. ప్రభుత్వ విధానాలు ఒక వ్యక్తికి అనుకూలంగా ఉండేలా మోడీ మార్పులు చేస్తున్నారని ప్రియాంక గాంధీ ఆరోపించారు. దేశానికి చెందిన ఆస్తులను ఒకరికి కేటాయించడానికి చూపించే నిబద్ధత యువతకు ఉద్యోగాలు కల్పించడంపై కూడా ఉండాలన్నారు. కాంగ్రెస్ హయాంలో రాజకీయ నాయకులు ప్రజలకు జవాబుదారీగా ఉండేవారని, ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలో అదే కొరవడిందన్నారు. ఎంవిఎ అధికారంలోకి వస్తే ఉపాధి కల్ప,, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన సాగిస్తామని హామీ ఇచ్చారు. నవంబరు 20న జరగనున్న ఎన్నికల్లో మహాయుతి కూటమికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

# హోంమంత్రి అమిత్‌షా ప్రచారానికి బ్రేక్



**ముంబయి, నవంబరు 17:** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం తుది అంకానికి చేరిన నేపథ్యంలో ఆదివారం అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నిర్వహించాల్సిన పర్యటన రద్దయింది. షెడ్యూలు ప్రకారం నాలుగు ర్యాలీల్లోకేంద్ర మంత్రి పాల్గొనాల్సి ఉంది. కతోల్, సవ్నేర్, నాగ్‌పూర్ జిల్లా గడ్చిరోలి, వార్ధా జిల్లాల్లో కేంద్రమంత్రి ప్రచారం నిర్వహించాలి. ఈ ప్రాంతంలో గట్టిపట్టు సాధించే వ్యూహంతోనే బిజెపి ముందుకు సాగుతోంది. అయితే పాలనాపరమైన అనివార్యపరిస్థితుల కారణంగా ర్యాలీలను రద్దుచేసుకుని అమిత్‌షా ఢిల్లీకి వెళ్లారని బిజెపి విదర్భ సంస్థాగత కార్యదర్శి వెల్లడించారు. అమిత్‌షాకు బదులుగా ఆయన పాల్గొనే ర్యాలీల్లో కేంద్ర వ్యవసాయశాఖమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్, మాజీ మంత్రి స్మృతి ఇరాని సహా పలువురు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు. దీనికిముందు అమిత్‌షా సోషల్‌మీడియా ఎక్స్‌ద్వారా బాలాసాహెబ్ థాకరే వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. సనాతన ధర్మం, జాతీయ ప్రయోజనాలకు బాలాసాహెబ్ తన జీవితం అంకితంచేసారని సిద్ధాంతాలకు కట్టుబడే విషయంలో ఎప్పుడూ చర్చ వచ్చినా బాలాసాహెబ్ ఆదర్శంగా నిలుస్తారన్నారు. సనాతన సంస్కృతి సాంప్రదాయాలకు అనేక సవాళ్లు ఎదురైన సమయంలోనూ సిద్ధాంతాలకు కట్టుబడి బాలాసాహెబ్ నిలిచారని ప్రశంసించారు. కాగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో నవంబరు 20న జరుగుతాయి. నవంబరు 23న ఫలితాలు ప్రకటిస్తారు. సీఎం ఏక్‌నాథ్‌షిండే సారథ్యంలోని శివసేన ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఎన్సీపీతో కలిసి మహాయుతి సర్కారు మళ్లీ అధికారంలోకి వచేస్తున్నట్లు బిజెపి ఎంతో ధీమాగా ఉంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలే అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమకు విజయం తెస్తాయని విపక్ష ఎంవిఎ కూటమిలోని కాంగ్రెస్ ఎన్సీపీ ఎస్పీ, శివసేనథాకరే, కాంగ్రెస్‌లు గట్టి నమ్మకంతో ఉన్నాయి.

# అంబులెన్స్‌కు దారి ఇవ్వని కారు యజమాని రూ. 2.5 లక్షల జరిమానా.. డ్రైవింగ్ లైసెన్స్ రద్దు





**తిరువనంతపురం, నవంబరు 17:** వాహదారుడికి కేరళ పోలీసులు షాక్ ఇచ్చారు. ఏకంగా రూ.2.5లక్షల విధించడంతోపాటు సదరు వాహనదారుడి డ్రైవింగ్ లైసెన్స్‌ను సైతం రద్దు చేశారు. అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా వాహనం యజమాని దారి ఇవ్వకపోవడంతో పోలీసులు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించి విడియో వైరల్‌గా మారింది. సాధారణంగా వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఎవరైనా హారన్ ఇచ్చిన సంద ర్భంలో దారి ఇస్తుంటారు. ముఖ్యంగా అంబులెన్స్‌లు వచ్చిన సందర్భంలో ఎట్టి పరిస్థితుల్లోనైనా దారి ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటారు. కానీ, ఓ ప్రబుద్ధుడు మాత్రం అం బులెన్స్‌కు దారి ఇవ్వకుండా డ్రైవర్‌ను ఇబ్బందులకు గురిచేశాడు. ఈ ఘటన కేరళలో చోటుచేసుకుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ రోగిని అంబులెన్స్‌లో ఆస్ప త్రికి తరలిస్తున్నారు. ఎదురుగా వెళ్తున్న కారు ను దాడి అంబులెన్స్ ముందుకు వెళ్లేందుకు ప్రయ త్నించగా ఏమాత్రం సైడ్ ఇవ్వలేదు. అంబు లెన్స్ సైరెన్ మోగుతున్నా వాహనం హారన్ ఇస్తున్నా కారు యజమాని ఇదేమీ పట్టించు కోలేదు. అయితే, అంబులెన్స్‌లోనే ఉన్న మరో వ్యక్తి కారు యజమాని ప్రవర్తనను విడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ విడియో తెగ వైరల్ అయ్యింది. ఈ క్రమంలో కేరళ పోలీసులు స్పందించారు. సదరు కారు యజమాని ఇంటికి వెళ్లి రూ. 2.5 లక్షల జరిమానా విధించారు. అంతటితో ఆగకుండా డ్రైవింగ్ లైసెన్స్‌ను సైతం రద్దు చేసినట్లు తెలుస్తున్నది. కారు యజమాని తీరుపై పలువురు యూజర్లు విమర్శలు గుప్పించారు. రోడ్డు భద్రతా నియ మాలు, చట్టాల్లో భాగంగా అంబులెన్స్‌లకు దాకి ఇవ్వడం ఓ ముఖ్యమైన అంశమని, దానికి దారి ఇవ్వని వారు శిక్షార్హులని నిర్ధారించగలరా? అంటూ ఓ యూజర్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీనిట్యాగ్ చేశారు. కారు యజమాని ప్రవర్తన సిగ్గుచేటని ఒకరు.. కొందరిలో కనీస స్పృహ లేకుండా పోతుందని మరో యూజర్ పేర్కొన్నారు.

# బిజెపి నేత నవ్‌నీత్ కౌర్‌పై పార్టీ ర్యాలీలోనే దాడులు

**ముంబయి, నవంబరు 17:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం రేపటితో అంటే సోమవారం సాయంత్రంతో సమాప్తం అవుతుంది. ఈక్రమంలోనే రాజకీయ పార్టీలన్నీ తమ ప్రచారాన్ని మరింత ఉధృతంచేసాయి. అలాంటి వేళ



ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న బిజెపినేత మాజీ ఎంపి నవనీత్‌రాణాపై పలువురు వ్యక్తులు దాడికి దిగారు. అమ్రావతిలో దరియాపూర్ సమీపం లోని ఖల్లార్‌గ్రామంలో ఆదివారం ఈ దాడి జరిగింది. ఎన్నికల ప్రచారంలోభాగంగా పార్టీ అభ్యర్థికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నవనీత్‌రాణా ప్రసంగిస్తున్న సమ యంలో పలువురు వ్యక్తులు ఆమె ప్రసంగానికి అడ్డుతగిలారు. ఆమె అవేమీ పట్టించుకోకుండా తన ప్రసంగం పూర్తి చేసారు. అనంతరం సభా వేదికపైనుంచి ఆమె దిగుతున్న సమ యంలో పలువురు వ్యక్తులు ఆమెతోపాటువెంట ఉన్న పార్టీ మద్దతుదారులపై కుర్చీలువిసిరారు. దీనితో ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసారు. నిందితులను పట్టుకోకుంటే హిందూ సంఘాలు ఆందోళనకు దిగుతా యని ఆమె హెచ్చరించారు. ఇపుడు ఈ దాడిఘటన విడియోవైరల్ అయింది. పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా నింది తులను గుర్తించేందుకు కృషి చేస్తున్నారు.

# ఖమైనీ వారసుడిగా కుమారుడు మొజ్తాబా ఖొమైనీ




**టెహ్రాన్, నవంబరు 17:** ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ ఆరోగ్యపరిస్థితి విషమించడంతో ఆయన వారసుడు ఎవరన్న అంశంపై పతాక స్థాయిలో చర్చలు జరిగాయి. ఖమేనీ వారసు డిగా తన రెండోకుమారుడు మోజ్తాబా ఖమేనీని నియమించినట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశం అత్యంత గోప్యంగా ఉంచాలని అక్కడ అధికారులను హెచ్చరించారని సమాచారం. 60 మంది అసెంబ్లీ సభునయలతో సెప్టెంబరు 26న ఖమేనీ సమావేశం నిర్వహించి ఆ సమయంలో మోజ్తాబాను తన వారసుడిగా నియమిస్తున్నట్లు చెప్పారన్న కథనాలు వచ్చాయి. ఆయన నిర్ణ యంపై మొదట వ్యతిరేకత వ్యక్తం అయినప్పటికీ ఆ తర్వాత ఏకగ్రీవంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ విషయాన్ని అత్యం త గోప్యంగా ఉంచాలని లీక్‌లకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని కూడా ఖమైనీ హెచ్చరించారరని సమాచారం. ఆదేశంలో ప్రస్తుతం నెలకొన్న ఆందోళన పరిస్థితుల కారణంగా మొజ్తాబా నియామకాన్ని రహస్యంగా ఉంచారని అధికారవర్గాలు కూడా ధృవీకరించాయి. 1989లో రుహోల్లాఖొమైనీ మృతి తర్వాత ఆదేశ సుప్రీం లీడర్‌గా అలీఖమేనీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 85 ఏళ్లు వాస్తవానికి ఆయన వారసుడిగా భావించిన ఇబ్రహీం రైసీ ఇటీవల హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినప్పటికీ అలి ఖమేనీ ఆరోగ్యం విష మించడంతో ఆయన అధికారిక గృహంలోనే వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# మణిపూర్ సిఎం నివాసంపై నిరసనకారుల దాడులు



**ఇంపాల్, నవంబరు 17:** మణిపూర్‌లో మళ్లీ అలర్లు చెలరేగుతున్నాయి. మిలిటెంట్లు పేట్రేగిపోతున్నారు. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌వ్యక్తిగత నివాసంపై నిరసనకారులు దాడులకు దిగినట్లుపోలీసులు తెలిపారు. భద్రతా బలగాలు, నిరసనకారులకుమధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సీఎం అల్లుడి నివాసం సహా ముగ్గురుమంత్రులు ఆరుగురు ఎమ్మెల్యేల నివాసాలపైనా దాడులు జరిగాయి. వారిఇళ్లల్లోకి నిరసనకారులు చొరబడి ఫర్నిచర్ వాహనాలను ఇతర సామగ్రిని తగలబెట్టారని పోలీసులు తెలిపారు. అంతటితో ఆగకుండా శనివారం అర్ధరాత్రి దాటినతర్వాత జిరిబామ్ పట్టణంలోని పలు నివాసాలు, రెండు ప్రార్థనామందిరాలపై దాడులుచేసి నిరసన కారులు నిప్పుపెట్టారు. వారిని చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు టియర్‌గ్యాస్‌ఖు ప్రయోగించాయి. ఈ ఘటనల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేసారు. అల్లర్లపై కేంద్ర హోంశాఖ అప్రమత్తం అయింది. హింసాత్మక చర్యలకు పాల్పడేవారిపై తీవ్రచర్యలు తీసుకోవాలని భద్రతా బలగాలకు ఆదేశించింది. మణిపూర్‌లో మళ్లీ ఘర్షణలు చెలరేగుతుండటంతో పరిస్థితులు మరింత తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తంచేసారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించినమణిపూర్‌లో ప్రధాని మోడీ పరనయటించి శాంతిభద్రతలు నెలకొనేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. మిజోరామ్‌కు చెందిన విద్యార్థి సంఘం మిజోజిర్లాయ్ పాల్ ఈసంఘటనపై స్పందిస్తూ మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు కొనసాగుతుండటంతో అక్కడ ఉన్న మిజోరం విద్యార్థులభద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరింది. నిర్వాసితుల శిబిరంనుంచి గత సోమవారం ఆరుగురు మైయిటీ తెగ వ్యక్తులు కనిపించకుండాపోయి ఆ తర్వాత వారి మృతదేహాలు వెలుగులోకి వచ్చాయి. అస్సాం మణిపూర్ సరిహద్దుల్లో జిరీ, బరాక్ నదుల సంగమ ప్రాంతంలో లభించడంతో ఆగ్రహించిన మైయిటీ తెగ ప్రజలుభారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

# ఘన వ్యర్థాల నిర్వహణకు 2016 నిబంధనలు అమలు తప్పనిసరి: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 17:** దేశ రాజధాని ఢిల్లీలో ఘన వ్యర్థాల నిర్వహణపై సుప్రీం కోర్టు అసం తృప్తి వ్యక్తం చేసింది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 అమలులో ప్రభుత్వ ఏజెన్సీలన్నీ విఫలమయ్యాయంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. స్టేక్ హోల్డర్లందరితో సమావేశం ఏర్పాటు చేసి ఈ అంశంపై చర్చించాలని చీఫ్ సెక్రటరీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలో 2016 నాటి నిబంధనలు సక్రమంగా అమలు చేయడం కీలకమని చెప్పింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అధికారులందరూ సమస్య పరిష్కారంపై ఏకతాటిపైకి రాలేదని 2016 నాటి ఆదేశాల అమలుకు సంబంధించి గడువును చెప్పకపోతేతామే కఠినమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా కోర్టుకు నివేదిక సమర్పించాలని స్టేక్ హోల్డర్లను సుప్రీంకోర్టు ఆదేశించింది. సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలను చెప్పేందుకు డిసెంబరు 13వరకు గడువు విధించింది. ఇతర కేసుల్లో మాదిరిగానే నిబంధనలు కాగితాలకే పరిమితయ్యాయని పేర్కొంది. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో నిబంధనలు అమలు చేయడంలో విఫలమైతే దేశంలోని ఇతర నగరాల్లో ఏం జరుగుతుందో ఊహించవచ్చని చెప్పింది. ఈ అంశంపై విచారణను వచ్చే 16వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతంలో కాలుష్యంపై సుప్రీం కోర్టులో ఘనవ్యర్థాల నిర్వహణ అంశం ప్రస్తావనకు వచ్చింది. 2026 నాటికి దేశ రాజ ధానిలో ప్రతిరోజూ ఉత్పతిత్త అయ్యే 11,000 టన్నుల ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసేసామర్థ్యాన్ని మించిపోతుందని ఢిల్లీ ఎండిసి అక్టోబరు 18న సుప్రీం కోర్టుకు తెలిపింది. జూలై 26న దేశ రాజధానిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను సరిగ్గా అమలు చేయకపోవడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో ప్రతిరోజూ 3వేల టన్నులకుపైగా ఘనవ్యర్థాలు శుద్ధికాకుండా మిగిలిపోతున్నాయని ఇది ప్రజారోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతుందని పేర్కొంది.దేశరాజధానిలో రోజుకు 11,000 టన్నులకు పైగా ఘనవ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, ప్రాసెసింగ్‌ప్లాంట్ల రోజువారీ సామర్థ్యం 8,073 టన్నులు ఉందంటూ సుప్రీంకోర్టు ఎండిని మందలించింది.

# ప్రాణహాని ఉంది, రక్షణ కల్పించండి

**మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్ కోర్టుకు నివేదన**



**న్యూఢిల్లీ, నవంబరు 17:** సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్ను హత్యకు కుట్రకేసులో భారత మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌పై అమెరికా అభియోగాలు నమోదు చేసిన క్రమంలో తనకు ప్రాణహాని ఉందని వికాస్ ఢిల్లీకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదయిన కేసు నిరాధారమైనదని, తనపై తప్పుడు అభియోగాలు నమోదుచేసారని రెం డుపేజీల అభ్యర్థనలో పేర్కొన్నారు. మరోవైపు ఆయన న్యాయబృందం సైతం వికాస్‌భద్రత గురించి ఆందోళన వ్యక్తంచేసింది. కేసు విచా రణకు హాజరుకాకుండామినహాయింపు ఇవ్వాలని కోర్టును కోరింది. ఈ అభ్యర్థనను ఆమోదించిన న్యాయస్థానం వచ్చే ఏడాది ఫిబ్రవరి 3న జరిగే విచారణకు రావాలని కోరింది. అమెరికా గడ్డపై పన్ను హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నంచేసామని అగ్రరాజ్యం గత ఏడాది ఆరోపించింది. భారత ఉద్యోగితో కలిసి పన్ను హత్య చేసేందుకు నిఖిల్‌గుప్తా కుట్రచేసారని అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఇప్పటికే చెక్‌రి పబ్లిక్‌జైలులో ఉన్న నిఖిల్‌ను అమెరికాకు అప్పగిం చినట్లు కూడా వార్తలు వచ్చాయి. అమెరికా కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లుకూడా పంపించింది. ఈ ఆరోపణలు తీవ్రంగా ఖండించిన భారత్ దర్యాప్తునకు ఒక ప్రత్యేక కమిటీ నియమించింది. ఈక్రమంలోనే ఇటీవల భారత అధికారుల బృందంఅమెరికాలోని విదేశాంగ శాఖ, న్యాయశాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ అభియోగాల్లో పేర్కొన్న భారత అధికారి ప్రస్తుతం ప్రభుత్వంలో పనిచేయడంలేదని న్యూఢిల్లీ అధికారులు తమకు తెలిపారని అమెరికా విదేశాంగమంత్రి మాథ్యూ మిల్లర్ వెల్లడించారు. ఈ బృందం పర్యటన ముగిసిన తర్వాతనే వికాస్‌యాదవ్‌పై అగ్రరాజ్యం అభియోగాలు నమోదు చేసింది. గత ఏడాది డిసెంబరు 18న, కిడ్నాప్, దోపిడి కేసులో వికాస్ ఆతడి అనుచరుడిని ఢిల్లీపోలీసులు అరెస్టు చేసారని తేలింది. దీనిపై ఈ ఏడాది మార్చిలో ఛార్జిషీటు దాఖలు చేయగా ఆమరుసటినెలలోనే వికాస్‌కు బెయిల్ మంజూరయింది.

# దక్షిణ కొరియాకు లౌడ్ స్పీకర్లతో చిత్రవధ

**ఉత్తర కొరియా వింత చేష్టలు!**



**ప్యాంగ్‌యాంగ్, నవంబరు 17:** ఉభయ కొరియా దేశాల మధ్య నిత్యం పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. దీనికి తోడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ గతంలో తన చెత్త (చెత్త బెలూన్ల) ఆలోచనలతో శత్రు దేశంలోని ఇళ్లు, ఎయిర్‌పోర్టులు, రోడ్లపై రాకపోకలకు అంతరాయం సృష్టించాడు. ఇప్పుడు మరో విచిత్ర ఆలోచనతో దక్షిణ కొరియా సరిహద్దులో మెటాలిక్ గ్రైండింగ్ చేస్తూ ఆ శబ్దాలను అక్కడి ప్రజలకు లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చేసి మరీ వినిపిస్తూ నరకం చూపిస్తున్నాడు. కిమ్ వింత చేష్టలను భరించలేక దక్షిణ కొరియా అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

దక్షిణ కొరియాలోని మిలిటరైజ్డ్ జోన్ (డిఎంజడ్) సమీపంలోని ఓ చిన్న గ్రామం డాంగ్సన్. ఉత్తర కొరియా భరించలేని శబ్దం వచ్చే బాంబులను పేల్చడం, మెటాలిక్ గ్రౌండింగ్, ఫిరంగి కాల్పుల వంటి శబ్దాలను లౌడ్‌స్పీకరర్లు ఏర్పాటు చేసి వినిపిస్తూ 24 గంటలు తమను ఇబ్బందులకు గురిచేస్తోందని డాంగ్సన్ గ్రామస్థులు వాపోతున్నారు. ఆ శబ్దాలను చిన్న పిల్లలు, వృద్ధులు భరించలేకపోతున్నారని, ప్రజలంతా నిద్రలేమి, తీవ్రమైన తలనొప్పి, ఒత్తిడితో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఉత్తర కొరియా తమను పావులుగా వాడుకుంటోందని అన్నారు. అగ్రరాజ్యం అమెరికాతో దక్షిణ కొరియా చేపట్టే సైనిక విన్యాసాలకు స్పందనగా కిమ్ ఇటువంటి ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని అధికారులు పేర్కొన్నారు. ఉత్తర కొరియా చర్యల వల్ల డాంగ్సన్ నివాసితులకు ఇబ్బందులు కలగకుండా వారి ఇంటి తలుపులు, కిటికీలను స్టైరోఫోమ్‌తో మూసివేస్తున్నామని,ప్రజలు బయటకు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

కొరియా ఇన్‌స్టిట్యూట్ ఫర్ నేషనల్ యూనిఫికేషన్ మాజీ అధిపతి కో యు-హ్వాన్ మాట్లాడుతూ ఉభయ కొరియా దేశాలు ప్రతీకర దాడులను ఆపేసి.. తమ పాత ఒప్పదాలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఉత్తర కొరియా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ దక్షిణ కొరియా ప్రజల భద్రతకు తీవ్ర ముప్పు కలిగించిందని, చెత్త బెలూన్లు ప్రయోగించి అక్కడి విమానాలు, ఓడల సర్వీసులకు అంతరాయం కలిగించిందని అన్నారు. ఇవన్నీ చూస్తుంటే ఇరు దేశాల మధ్య ఉన్న ఘర్షణను మరింత తీవ్రం చేయడానికి కిమ్ ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

# మూడు నెలల లోపు శిశువులకు ఓమ్ని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వినికిడి పరీక్ష

**వరల్డ్ ప్రీ మెచ్యూరిటీ రోజు సందర్భంగా ప్రీటెర్మ్ కేర్ వర్క్ షాప్**

**ఈ నెల 3వ వారం జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారోత్సవాలు.**



**విశాఖపట్నం, నవంబర్, 17, ప్రభాతవార్త**

గిగిల్స్ ఓమ్ని ఆర్. కె. ఆసుపత్రి తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణలో అత్యున్నత ప్రమానాలతో వైద్య సేవలందిస్తోంది. వరల్డ్ ప్రీ మెచ్యూరిటీ డే సందర్భంగా రామ్ నగర్ లోని గిగిల్స్ ఓమ్ని ఆర్. కె. ఆసుపత్రిలో ఆదివారం కాంప్రహెన్సివ్ ప్రీ టెర్మ్ కేర్ పేరిట వర్క్ షాప్ నిర్వహించారు. పిల్లల వైద్య నిపుణులు, నవ జాత శిశువులకు వైద్యాన్ని అందించే నియనటాలజిస్టుల నిరంతర వైద్య విజ్ఞానంలో భాగంగా ఈ వర్క్ షాప్ నిర్వహించారు. ఏటా 13 మిలియన్ల మంది పిల్లలు నెలలు నిండకుండానే పుడుతున్నారు. వారి సంరక్షణ, వైద్య చికిత్స విధానాలపై నిపుణులైన వైద్యులు మాట్లాడారు. జాతీయ నవజాత శిశువుల సంరక్షణ వారోత్సవాలు పురస్కరించుకుని గిగిల్స్ ఓమ్ని ఆర్. కె. ఆసుపత్రి ఆధ్వర్యంలో నవజాత శిశువులతో పాటు మూడు నెలలలోపు శిశువుల కోసం వినికిడి పరీక్షలు చేసేందుకు ఉచిత స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిస్తోంది. ఈ నెల మూడవ వారం లో జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా రామ్ నగర్ లోని గిగిల్స్ ఓమ్ని ఆర్. కె. ఆసుపత్రిలో ఒటోఅకౌస్టిక్ ఎమిషన్స్ (ఒ.ఎ. ఇ) హియరింగ్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వస్తున్నారు. శిశువుల తల్లిదండ్రులు స్క్రీనింగ్ క్యాంపులో ఉచిత పరీక్షలు చేయించి, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాధా కృష్ణ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రావి శ్రీనివాసరావు, కన్సల్టెంట్ నియనటాలజిస్ట్ లు డాక్టర్ మౌనిక బి. డాక్టర్ సందీప్ ఆనంద్ తెలిపారు. వర్క్ షాప్ అనంతరం విలేఖరులతో మాట్లాడారు. నెలలు నిండకుండా పుట్టిన శిశువుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. దీనిపై ఓ ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించామని తెలిపారు. దీంతో పాటు నవజాతి శిశువుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా మూడు నెలలలోపు శిశువులకు ఉచిత హియరింగ్ స్క్రీనింగ్ క్యాంప్ ఈ నెల 24వరకు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. వినికిడి సమస్య పిల్లల ఎదుగుదలలో చాలా కీలకమైనదని చెప్పారు. ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స పొందాలన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గనాంకాల ప్రకారం 2050 నాటికి 2.5 బిలియన్ల మంది వినికిడి సమస్యలతో బాధపడే వారి సంఖ్య పెరిగే అవకాశమున్నట్టు అంచనా వేసిందన్నారు. ప్రతీ 10వేల మంది పిల్లల్లో 30 మంది వినికిడి సమస్యలతో బాధపడుతున్నారని చెప్పారు. ప్రతీ 1000 మంది అప్పుడే పుట్టిన శిశువుల్లో ఒకరిద్దరికి వినికిడి సమస్య తలెత్తుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో శిశువులకు, చిన్నారులకు విధిగా వినికిడి పరీక్ష చేయించాలన్నారు. శిశువుల ఆరోగ్య సంరక్షణపై నిబద్ధత ఉన్న తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ నెల 24వరకు ప్రత్యేకంగా మూడు నెలల లోపు శిశువులకు ఉచిత వినికిడి పరీక్షల శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, పరిపాలనా సిబ్బంది పాల్గొన్నారు.

# నారా రామ్మూర్తి నాయుడుకి నివాళులు

**మధురవాడ, నవంబర్, 17, ప్రభాతవార్త**



భీమిలి నియోజవర్గం, మధురవాడ, 7వవార్డులో విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదు సోదరులు, చంద్రగిరి మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీకి, ప్రజలకు ఎంతో సేవనందించిన, కీర్తిశేషులు నారా రామ్మూర్తి నాయుడుయితీ నివాళులు అర్పిస్తూ, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగోతి శివాజీ, పిల్లా రాము, పిల్లా కృష్ణ, నాగోతి రాము, పోతిన పొట్టి అప్పారావు, ఇల్లిపిల్లి బాబులు, బండయ్య, ఇరోత్ అప్పారావు, ప్రసాద్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం గోడపత్రిక ఆవిష్కరణ



**గాజువాక, నవంబర్, 17, ప్రభాతవార్త**

పాతకర్నవానిపాలెం రామాలయం ప్రాంగణంలో రాఘవరెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు ద్వారపురెడ్డి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం గోడపత్రికను గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని అన్నారు. జనవరి నెల ఐదో తేదీన గాజువాక వుడా కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న మైదానంలో రక్త దాన శిబిరం జరుగుతుందని అన్నారు. అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రమాదంలో గాయపడిన వారికి విషజ్వరాలతో బాధపడుతున్న వారికి రక్తం అవసరమైనప్పుడు వందే భారత్ రక్త నిధి సంస్థ చైర్మన్ వినోద్ బాలు వెంటనే స్పందించి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. సూర్యనారాయణ రెడ్డి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జాగారపు శ్రీను,సనపల.దిల్లీ,త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

**గాజువాక, నవంబర్, 17, ప్రభాతవార్త**



జీవీఎంసీ 40వ వార్డు ఎ కె,ఎ ఎస్ సి కాలనీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో గౌరీ పరమేశ్వరుల మహోత్సవ సందర్భంగా ఈరోజు ఆదివారం 11 గంటల నుండి పురవీధుల్లో అమ్మవారికి సారి ఊరేగింపు నిర్వహించి అనంతరం భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ముందుగా గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బుద్ధా శివాజీ, శరగడం గంగరాజు, ఆడారి మహేష్ , రాపేటి రమణ, శరగడం నాగేష్ , ఎల్లపు గోవింద, శరగడం రాజు, బొడ్డేటి చిన్న, బొడ్డేటి నూకరాజు, రాపేటి గోవిందా మిగతా గౌరీ సేవ సంఘ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో అయ్యప్ప భవాని మాలదారులు భక్తులు పాల్గొన్నారు.

# మాధవధార టోల్‌గేట్ నిర్వాహకుల తీరుపై స్థానికులు ఆందోళన

**స్థానికులు పై ఎదురు దాడికి దిగి వాహనాల తాళాలు లాగుకుంటున్న టోల్ గేట్ నిర్వాహకులు**

**మాల ధారణ భక్తులకు మినహాయింపు ఇవ్వాలని భక్తుల ఆవేదన**

**ఎదురు దాడికి దిగుతున్న నిర్వాహకునిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన స్థానికులు**



**మాధవదార, నవంబర్, 17, ప్రభాతవార్త**

మాధవధార టోల్ గేట్ నిర్వాహకుల తీరు రోజు రోజుకి భయందోళన కలిగిస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మాధవధార కొండ మీదకు వాహనాలతో వెళ్తుంటే వాహనాలకు అడ్డగించి మరి బలవంతపు టోల్ వసూలు చేస్తున్నారు.ఈ విషయమై స్థానికులు ఆదివారం నాడు టోల్ గేట్ వద్ద పెద్ద ఎత్తున్న నిరసన తెలిపారు.మాల ధారణ ధరించిన భక్తులకు టోల్ గేట్ మినహాయింపు కలిగించాలని అంటున్నారు.రోజుకు మూడు పూట్ల స్నానం చేసేందుకు వేల సంఖ్యలో అయ్యప్ప స్వాములు వస్తుంటారాని,అది కాకుండా ఎక్కడైనా రోడ్డుపైన శవం ఎదురైతే ఇంటికి వెళ్లకుండా జలధారకు వచ్చి స్నానం చేయాల్సిన పరిస్థితి ఉందని అలాంటప్పుడు రోజుకు నాలుగు సార్లు నలభై రూపాయలు చొప్పున బలవంతపు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అంతేకాకుండా కొండకు వెళ్లే దారికి అడగ్గా నిలబడి వాహనాలు యొక్క తాళ్లలు లాగుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు స్థానికులు చెబుతున్నారు.కొండ ఎగువ ప్రాంతంలో ఉండడంతో ఒక్కసారిగా బండ్లకు అడ్డంగా వచ్చి నిలబడడంతో వాహనాలు బ్రేకులు పట్టక ప్రజలు వాహనాలతో కిందకి పడిపోయి ప్రమాదానికి గురి అవుతున్నారని స్థానికులు అంటున్నారు.కనీసం బలవంతపు వసూలుకు తగ్గట్టు కొండపైన పార్కింగ్ సదుపాయం కూడా లేదు.అదేంటని స్థానికులు ప్రశ్నిస్తే పార్కింగ్ సదుపాయం మాకు సంబంధం లేని విషయం అని,వెళ్లి సింహాచలం కార్యనిర్వాహణ శాఖ అధికారిని అడగండి అని దురుసుగా సమాధానం చెబుతున్నారు.కావున భక్తులకు ఎదురు దాడికి దిగుతున్న నిర్వాహకునిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.కావున సింహాచల దేవస్థానం అధికారులు తక్షణమే పర్యటన చేసి స్థానికులకు,భక్తులకు కార్తీక,మాఘా మాసంలో టోల్ వసూలు నిలిపివేయాలని, జలదార వద్ద కనీస ఏర్పాట్లు కల్పించాలని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ,వాకర్స్,వివిధ స్వచ్ఛంద సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఉక్కు కో ఆపరేటివ్ స్టోర్స్‌లో ఘనంగా సహకార సంఘ వారోత్సవాలు

**గాజువాక, నవంబర్, 17, ప్రభాతవార్త**



ఉక్కు కో -ఆపరేటివ్ స్టోర్స్ లో సహకార సంఘ వారోత్సవాలు కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసు ప్రతినిధి సోమేశ్వర రావు ముఖ్య అతిథిగా విచ్చేసి సహకార సంఘాల ప్రాముఖ్యత ని వివరిస్తూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. స్టీల్ కో ఆపరేటివ్ స్టోర్స్ పని తీరు కొనియాడుతూ ఈ సంస్థ ని లాభాల బాటలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంస్థ కార్య దర్శి ఆకుల నూకరాజు, డైరెక్టర్ బి .టి . జగదీశ్వర రావు కో ఆపరేటివ్ సిబ్బంది సంతోష్ అప్పారావు, కొండబాబు తది తరులు పాల్గొన్నారు.

# మానవ సేవ దైవారాధనయే!

**పెన్నాం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పి.సుధాకర్**



**మాధవదార, నవంబర్, 17, ప్రభాతవార్త**

నిస్వార్థంగా , నిరాడంబరంగా , నిశ్శబ్దంగా సేవ చేయడం భగవదారాధన అవుతందని సామాజిక సేవాసంస్థ "పెన్నాం ఫౌండేషన్" వ్యవస్థాపకులు, "కైరోస్ టెక్నాలజీస్" సీ ఈ ఓ పి. సుధాకర్ ( డల్లాస్ ) పేర్కొన్నారు. మాధవదారలో కేర్ అండ్ లౌవ్ ఫౌండేషన్ నిర్మించిన అనాథ ఆశ్రమ నూతన భవన ప్రారంభోత్సవ సభలో ఆదివారం నాడు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు . సామాజిక సేవ చేయాలనే తపనతో డల్లాస్ లో ఉంటున్న పి. హైమవతి 2014 వ సం?లో విశాఖపట్టణంలో 'కేర్ అండ్ లౌవ్' సంస్థను నెలకొల్పి , 40 మంది అనాథ బాల బాలికలకు వాత్సల్య భావనతో సేవ చేయడం అభినంద నీయమన్నారు . సభలో విశిష్ఠ అతిథిగా పాల్గొన్న జగద్గురుపీఠం డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ మాట్లాడుతూ గుప్తంగా సేవ చేయడం, అలాగే సేవ చేసేవారికి సేవ చేయడమనేది ఉత్తమ విషయమన్నారు .ఇలాంటి సంస్థలను నిర్వహించడం కేవలం డబ్బులతో మాత్రమే సాధ్యం కాదని , ఓపిక, శ్రద్ధ, ఉత్సాహం, సద్బుద్ధి కూడా ఉండాలన్నారు . చిన్న జీయర్ స్వామి నిర్వహిస్తున్న ఆశ్రమంలో సంవత్సరంలో 135 రోజుల పాటు అన్నదానాన్ని చేస్తున్న పెన్నాం ఫౌండేషన్ సేవలను సత్యదేవ్ కొనియాడారు . హైమావతి తండ్రి, సంస్థ ఛైర్మన్ రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ పి .సారంగరావు అతిధులను, దాతలను సత్కరించారు. సంస్థ నిర్వాహకురాలు జి .రమ్య, జె.ఆర్తి, పి..రేణుక ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించారు .

# కనుల పండుగగా శివపార్వతుల కళ్యాణం



**ఆనందపురం, నవంబర్, 17, ప్రభాతవార్త**

ఆనందపురం గ్రామంలో ఉన్న శివాలయం వద్ద కార్తీకమాసం సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ చండక లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల మంది భక్తులకు అన్న ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో షిణగం చిన్న రామారావు,చందక అప్పలస్వామి, కొట్యాడ సత్య మూర్తి, చందక శంకర్రావు, బంటుపల్లి రమణమ్మ, చందక అప్పలనాయుడు, రెడ్డి రాము, శ్రీ విఘ్నేశ్వర యువజన సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి




**గాజువాక, నవంబర్, 17, ప్రభాతవార్త**

విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ రిజిస్ట్రార్ లయన్ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు అన్నారు. మల్కాపురంలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో జరిగిన మెగా డాన్స్ షోను ఆయన ప్రారంభిస్తూ-సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నిధులను సేకరించి, వాటిని నిరుపేదలకు ఖర్చు పెట్టడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ప్రతీ విద్యా సంస్థ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం డాన్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. 27 సాంప్రదాయక , జానపద, గిరిజన నృత్యాలను విద్యార్థులు ప్రదర్శించారు. 200 మందికి పైగా ఈ పోటీలలో నృత్యం చేయడం విశేషం. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయ సంగీత మరియు నాట్య విభాగ ఆచార్యులు డాక్టర్ కె.వి.విజయవేణి, ప్రముఖ నాట్య అధ్యాపకురాలు మీనా,కొరియోగ్రాఫర్ మధు వ్యవహరించారు. ఈ పోటీలలో ద్వితీయ బీ.కాం. కు చెందిన విద్యార్థినులు ప్రథమ స్థానాన్ని పొందగా, తృతీయ బీ.కాం.కు చెందిన విద్యార్థినులు ద్వితీయ స్థానాన్ని పొందారు. తృతీయ స్థానాన్ని ద్వితీయ బిఎస్సి విద్యార్థినులు ఇంటర్ ఒకేషనల్ విద్యార్థినులు సంయుక్తంగా కైవసం చేసుకున్నారు. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి సమన్వయ పరిచారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ ను కూడా అధ్యాపకులు, విద్యార్థినిలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక ప్రదర్శన ద్వారా మరియు ఫుడ్ ఫెస్టివల్ ద్వారా వచ్చిన నిధులను సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులను సెయింట్ ఆన్స్ ప్రొవిన్షియల్ సుపీరియర్ సిస్టర్ సాండ్రినా అభినందించారు.

# పూర్వీకుల కృషి ఫలితంతోనే గ్రంథాలయాలు ఆవిర్భావం

**ఆనందపురం, నవంబర్, 17, ప్రభాతవార్త**



ఎంతో ముందు చూపుతో పూర్వీకులు చేసిన కృషి ఫలితంగానే నేడు గ్రంథాలయాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయని వయోజన విద్య శాఖ విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ బంటుపల్లి సూర్యనారాయణ చెప్పారు. ఆనందపురం శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వారోత్సవాలలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికా సంపాదకుడిగా పనిచేసిన అయ్యంకి వెంకటరమణ గ్రంథాలయాల ఉద్యమాల్లో పాల్గొని అనేక గ్రంథాలయాలు ఏర్పాటు చేయడానికి తీవ్ర కృషి చేశారని చెప్పారు. దీంతో చాలామంది దాతలు గ్రంథాలయాలు ఏర్పాటుకు తోడ్పాటు అందించారన్నారు. లైబ్రేరియన్ వివిఎస్ అప్పారావు మాట్లాడుతూ ఎస్. ఆర్ రంగనాథ్ అనే మహనీయుడు గ్రంథాలయ శాస్త్రంలో పలు సంస్కరణలు తీసుకొని వచ్చారని వాటి ఫలితంగానే ఎంతో విలువైన సమాచార పుస్తకాలు నేడు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీనాథ్ నారాయణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కణమాంలో ఘనంగా దుర్గాలమ్మ విగ్రహ ప్రతిష్ట

**వేములవలస ఉప సర్పంచ్ రూ. 50 వేలు విరాళం**



**ఆనందపురం, నవంబర్, 17, ప్రభాతవార్త**

మండలంలోని కణమాం పంచాయతీ పరిధిలో గల గోరింట, ఎర్రవానిపాలెం, సింహాద్రి మెరక, అరిగిమెరక గ్రామాల ఆరాధ్య దేవత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనగా నిర్వహించారు. దేవాలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం సహకారం అందించగా పలువురు దాతలు విరాళాల రూపంలో నగదు అందజేశారు. వివిధ గ్రామాల భక్తులు తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మండలంలోని వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఈ సందర్భంగా రూ.50 వేలను విరాళంగా అందజేశారు. ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, తప్పెటగుళ్ళు, అమ్మవారి రూపంలో అలంకరణ చేసుకొని మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సియ్యాద్రి శ్రీను, పినిశెట్టి సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే సందర్భంగా వాకథాన్




**విశాఖపట్నం, నవంబర్, 17, ప్రభాతవార్త**

భారతదేశంలో ప్రతి సంవత్సరం 3 మిలియన్లకు పైగా పిల్లలు నెలలు నిండకుండానే పుడుతున్నార ని వారినిరెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ పీడియాట్రిషియన్ డాక్టర్ సతీష్ అన్నారు. ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డే సందర్భంగా ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు తల్లిదండ్రుల అవగాహన కోసం ఆర్కే బీచ్ రోడ్డులో ఆదివారం వాకథాన్ నిర్వహించారు. ముందుగా ఆయన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ గర్భం దాల్చి 37 వారాల ముందు సజీవంగా జన్మించిన శిశువులను ప్రీటర్మ్ అంటారు అని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా, డబ్ల్యూ హెచ్ ఓ ప్రకారం 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణాలకు ప్రీమెచ్యూరిటీ ప్రధాన కారణం. నెలలు నిండని శిశువులకు ప్రత్యేక సంరక్షణ అవసరం తో పాటు హాస్పిటల్‌లో అత్యధిక స్థాయిలో నియోనాటల్ కేర్ అందించే అతిపెద్ద అధునాతన తృతీయ సంరక్షణ నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ఒకటి ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలశ్రీలత పులి,పిల్లల వైద్య నిపుణుడు, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్, డాక్టర్ ఫణి ప్రియా ఎం, కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ తోపాటు పీడియాట్రిషియన్ లు పాల్గొన్నారు



సంగీత ప్రియులకు కోసం

## ప్రముఖ గాయని సునీత పాటలు

వివరాలు 8లో..



నారా రామమూర్తి నాయుడుకి శ్రద్ధాంజలి ఘటించిన గండి బాబ్జి

వివరాలు 8లో..




విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

# వార్త

సోమవారం 18 నవంబర్ 2024

7


8లో



నేడు జిసిసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



## భూ బకాసురల గుండెల్లో.. టెన్షన్..టెన్షన్..

- కోర్టు కేసుల్లో వేగం పెంచిన దేవస్థానం
- మరో రూ.60 కోట్ల భూమి స్వాధీనం
- మరిన్ని భూముల స్వాధీనానికి రంగం సిద్ధం

సింహాచలం, నవంబర్, 17, ప్రభాతవార్త

వేల కోట్ల రూపాయల విలువ చేసే సింహాచలం దేవస్థానం భూముల్లో నకిలీ పత్రాలు సృష్టించి కాజేయాలని

మిగిలింది 2లో..



సౌరబ్ ప్రసాద్

## సిబిఐకి చిక్కిన వాల్తేరు డిఆర్ఎం

కాంట్రాక్టర్ నుంచి రూ 25 లక్షలు డిమాండ్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన సౌరబ్ కుమార్

ఏకకాలంలో డిఆర్ఎం కార్యాలయం, బంగ్లాలో సిబిఐ సోదాలు

- మిగిలింది 8లో..

10లో



సందర్శిత ప్రాంతాలలో

హోరెత్తిన పర్యాటకులు

# ప్రజల వద్దకే..

## పిర్యాధుల పరిష్కార వ్యవస్థ ..

### మండలం, వార్డ్‌లలో ప్రజా ఫిర్యాదులు స్వీకరణకు చర్యలు - జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త

ప్రజలకు పాలనను మరింత చేరువ చేసే ప్రయత్నంలో భాగంగా మండల, పురపాలక స్థాయిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వం అదేశించినట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ప్రజలకు మరింత సమర్థవంతంగా అమలు చేసే నిమిత్తం జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల



మండల, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మండల కేంద్రాల లో గల తహశీల్దార్, ఎమ్.పి.డి.ఒ కార్యాలయంలో వద్ద ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల

- తరువాయి 8లో..




## కూటమి ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత..

యువత మత్తు పదార్థాలు జోలికి వెళ్లకుండా ఆరోగ్యం కాపాడుకోవాలి..

2కే, 5కే, యాంటీ డ్రగ్స్ రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

9 లో..

10లో



లంబసింగికి పోటెత్తిన పర్యాటకులు

## దంత రక్షణపై అవగాహన



విశాఖపట్నం, నవంబర్, 17, ప్రభాతవార్త



దంతరక్షణపై గీతం దంతవైద్య విద్యార్థుల ఫ్లాష్ మాబ్ బాలలలో నోటి ఆరోగ్య ప్రాధాన్యత గురించి అవగాహన కలిగించడానికి గీతం దంతకళాశాల మరియు ఆసుపత్రి వైద్యవిదార్థుల ఆధ్వర్యంలో ఆదివారం తేది.17.11.2024న స్థానిక వై.ఎమ్.సి.ఎ వద్ద ఫ్లాష్ మాబ్, వీధినాటిక, ప్రసంగ కార్యక్రమాలను నిర్వహించారు. గీతం దంతకళాశాల మరియు ఆసుపత్రి పీడియాట్రిక్స్ మరియు ప్రివెంటివ్ డెంటిస్ట్రీ విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల దంత సంరక్షణ, ఆరోగ్యకరమైన పద్దతులు, బ్రష్ చేసుకునే విధానం పై వైద్యులు ప్రసంగించారు. అందమైన, ఆరోగ్యకరమైన దంతాలు పూర్తి ఆరోగ్యానికి చాలా అవసరమైనవని,ముఖ్యంగా పిల్లలు తినడం, మాట్లాడటంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయని వారు తెలిపారు.బలహీనమైన దంతాలు, అపరిశుభ్రమైన నోరు కారణంగా రకరకాల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు, క్యావిటీస్ వంటి సమస్యలు వస్తుంటాయని, అలాగే దంతాలు ఊడిపోవడం, వాటి అరమరిక విషయంలోనూ సమస్యలు వచ్చే అవకాశాలున్నాయని వీటిపై పిల్లలకు అవగాహన అవసరమని తెలిపారు. నగరంలోని పాఠశాలల విద్యార్థుల దంత రక్షణ కోసం "శిశుగీతం" అనే కార్యక్రమాన్ని గత 15 రోజులుగా నిర్వహించామని, బాలలలో నోటి ఆరోగ్య ప్రాధాన్యతను పెంపొందించడానికి ఉద్దేశించబడిన ఈ కార్యక్రమంలో 20 కి పైగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దంత పరీక్షలను నిర్వహించినట్లు గీతం దంతకళాశాల మరియు ఆసుపత్రి ప్రిన్సిపాల్ డా. వివి నరసింహారావు తెలిపారు కార్రక్రమంలోన, పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. సిఎస్ శ్రీనివాస్, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న పరంపరా

## నృత్యోత్సవం



వివరాలు 8లో..



శ్రీ సంపత్ వినాయగర్ ఆలయ హుండీ లెక్కింపు

- వార్త 8లో..

## సంగీత ప్రియులకు కోసం

# ప్రముఖ గాయని సునీత పాటలు

**విశాఖపట్నం, నవంబర్, 17, ప్రభాతవార్త**

తెలుగు ప్రేక్షకులు కోసం లైవ్ లో పాటలు పాడి వినిపిస్తున్నట్లు ప్రముఖ గాయని సునీత తెలిపారు. ఆదివారం ఓ హెూటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 6వ తేదీ ఎంజీఎం పార్కులో ఈ పాటల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటి కోసం ఆర్గనైజర్లు టికెట్లను బుక్ మై షో లో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎంటర్టైన్మెంట్ నగరానికి చెందిన నటుడు, ప్రముఖ యూట్యూబర్ నిఖిల్ విజయేంద్ర సింహా నేతృత్వంలోని సీన్ సెట్టర్స్ ఈ అద్భుతమైన ఈవెంట్ను విశాఖకు తీసుకువచ్చింది. ప్రణీత్ పారేపల్లి స్థాపించిన ప్రత్యేకమైన, మరచిపోలేని వినోద అనుభవాలను అందించడానికి ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ కు చెందిన ప్రఖ్యాత ప్రిజం క్లబ్ అండ్ కిచెన్ సీన్ సెట్టర్స్ తో భాగస్వామ్యం ఇంకా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## నారా రామమూర్తి నాయుడుకి

# శ్రద్ధాంజలి ఘటించిన గండి బాబ్జి

**ఎలమంచిలి, నవంబర్, 17, ప్రభాతవార్త**

సిఎం చంద్రబాబు నాయుడు సోదరుడు చంద్రగిరి శాసనసభ మాజీ సభ్యులు నారా రామ్మూర్తి నాయుడు మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని ఏపి సి ఓ జి ఎఫ్ ఎల్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. అక్కయ్యపాలెం బాబ్జి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి బాబ్జి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# రక్తదాతలే తలసేమియా బాధితులకు ప్రాణదాతలు

## -నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ



**గాజువాక, నవంబర్, 17, ప్రభాతవార్త**

రక్తదాతలు ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే ప్రాణదాతలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అన్నారు. రక్తదానంపై యువత అవగాహన పెంచుకుని ముందుకు రావాలని హితవుపలికారు. గాజువాక పట్టణంలో గొడబ మనోజ్ కుమార్, లావణ్య దంపతుల కుమార్తె ప్రేరణ రెండవ పుట్టినరోజు సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ తలసేమియా వ్యాధి ప్రాణాంతకమైనదని, అయితే అమెరికా వంటి దేశాలలో జినోమ్ పద్ధతి ద్వారా చికిత్స అందు బాటులోకి వచ్చిందని అన్నారు. ఈ చికిత్సా విధానం వల్ల ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉందన్నారు. మరో ముఖ్యఅతిథి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ జన్మదిన వేడుకను పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ద్వారా వినూత్నంగా నిర్వహించిన నిర్వాహకులు అభినందనీయులన్నారు. నిర్వాహకులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తలసేమియా బాధితుల కోసం ఈ రక్తదాన శిబిరాన్ని తమ కుమార్తె జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం చేసినవారికి సర్టిఫికేట్ తో పాటు రెండు లక్షల ఇన్స్యూరెన్స్ కూడా చేయిస్తుమన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ త్రినాథ్ , సీఐ పార్థసారథి , సీనియర్ న్యాయవాదులు వెన్నల ఈశ్వరరావు, రాంబాబు, వైసీపీ నాయకులు దేవన్ రెడ్డి, కార్పొరేటర్ ఉరుకూటి చందు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు గొడబ రాంబాబు, ధవళేశ్వరపు రవికుమార్,గొడబ దుర్గా ప్రసాద్, సునీత,కౌశిక్, పూరిమహంతి గణేష్, ప్రియ,ఛత్రపతి శివాజీ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు సర్దార్ వినయ్, సాయి గణేష్ , పి.నవీన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ కళలకు ప్రాధాన్యతనివ్వాలి



**జగదాంబ, నవంబర్, 17, ప్రభాతవార్త**

ఆధ్యాత్మికవేత్త రాజశేఖర్ ... డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మిరాకిల్ మ్యూజికల్ క్లబ్ వ్యవస్థాపకులు మహమ్మద్ షకిల్ ఆధ్వర్యంలో " వైజాగ్ లిటిల్ ఛాంపియన్ టాలెంట్ " పేరున వివిధ సాంస్కృతిక సంస్థలకు సంబంధించిన చిన్నారులకు , విద్యార్థిని విద్యార్థులకు విభిన్న కళల పైన సాంస్కృతిక పోటీలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ హాజరై జ్యోతిని వెలిగించి సాంస్కృతిక పోటీలను ప్రారంభించారు . అనంతరం ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ మన భారత దేశ సాంస్కృతిక వైభవానికి కళలు చిహ్నంగా వారసత్వ సంపదగా నిలిచాయని పేర్కొన్నారు . విద్యార్థి దశ నుండే కళలకు ప్రాధాన్యత నివ్వాలని అంతే కాకుండా బాగా చదువుకొని ఉత్తమ విద్యార్థులుగా కూడా రాణించాలని అన్నారు . సినీ దర్శకుడు ఆర్ యాద్ కుమార్ మాట్లాడుతూ కళాకారులలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహద పడతాయని అన్నారు. వివిధ సాంస్కృతిక పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అతిధుల చేతుల మీదుగా అందజేశారు కార్యక్రమంలో మహమ్మద్ షకీల్ , మహమ్మద్ తాజ్ , కెవిఎస్ మూర్తి చిన్నారులు వారి తల్లిదండ్రులు కళాభిమానులు పాల్గొన్నారు

## 1/70 చట్టాన్ని పటిష్టంగా

# అమలు పరచి, జివో నెం3ని పునరుద్ధరించాలి...

## అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు పీవీ రమణ



**విశాఖపట్నం, నవంబర్, 17, ప్రభాతవార్త**

గిరిజనుల సంక్షేమం కోసం 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు పరచి, జివో నెం. 3 ని పునరుద్ధరించాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు పీవీ రమణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం, ఎంవిపి కాలనీలోని గిరిజన భవన్ వద్ద అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ అధ్యక్షులు పివి రమణ మాట్లాడుతూ పెసా చట్టాన్ని పటిష్టంగా ప్రభుత్వం అమలు పరచాలన్నారు. అదే విధంగా అటవీ హక్కుల సంరక్షణ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. పోలవరం కోసం భూములను కోల్పోయిన నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సమావేశంలో ప్రస్తుత కార్యవర్గ సభ్యులు గిరిజనుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. తర్వాత నూతన కమిటీని ఎన్నుకోనున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు. ఇంకా ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు వి తిరుపతి రావు, రాష్ట్ర అధ్యక్షులు కోరాబు సత్యనారాయణ, జిల్లా సంఘం అధ్యక్ష కార్యదర్శులు , వర్కి%శీ%గ్ ప్రెసిడెంట్ అంబిడి కోటేశ్వరరావు, రూడ సత్యారావు, డిప్పాల, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# రికార్డులు లేని వాహనదారులకు జరిమానాలు...




**రాజవొమ్మంగి నవంబర్, 17, ప్రభాతవార్త**

రికార్డులు లేకుండా వాహనాలను వినియోగిస్తున్న ఐదుగురు వాహన దారులకు జరిమానాలను వేయడం జరిగిందని జడ్డంగి ఎస్.ఐ చిన్న బాబు తెలిపారు. ఆదివారం జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా 516 ఈ జాతీయ రహదారిపై పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రతీ ఒక్కరూ వేగ నియంత్రణను పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ధరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి , ఏ.పి.ఎస్.పి సిబ్బంది విధులను నిర్వహించారు

## నేడు జాతీయ రహదారి సమస్యలపై

# సబ్ కలెక్టర్ అర్జీలు స్వీకరణ

**రాజవొమ్మంగి నవంబర్, 17, ప్రభాతవార్త**

సోమవారం రాజవొమ్మంగి మండల తహసీల్దారు కార్యాలయంలో 516 ఈ జాతీయ రహదారి నిర్మాణంలో పరిహారం అందని వారి నుండి రంపచోడవరం సబ్ కలెక్టర్ అర్జీలను స్వీకరిస్తారని తహసీల్దారు అల్లు సత్యనారాయణ తెలిపారు. జాతీయ రహదారి సమస్యలు ఉంటే అర్జీలు రూపంలో ఇవ్వాలని అన్నారు.

## జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల

# పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి -జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్





**విశాఖపట్నం, నవంబర్, 17, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2024 నవంబర్ 18వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు 18 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

# శ్రీ సంపత్ వినాయగర్ ఆలయ హుండీ లెక్కింపు

**విశాఖపట్నం, నవంబర్, 17, ప్రభాతవార్త**

ఆసిల్ మెట్ట లో వేంచేసి ఉన్న శ్రీ సంపత్ వినాయగర్ ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం ఆదివారం దేవాలయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్, ఆలయ ఈవో శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గత 28 రోజులుగా హుండీలో 17 లక్షల 98 వేల 346 నగదు వచ్చినట్లు తెలిపారు. బంగారం 3.027 మిల్లీగ్రామ్ లు, వెండి 101.100 మిల్లీ గ్రాములు తోపాటు అమెరికా డాలర్ 20, యూఏఈ దీనం 10, ఎస్బిఐ చెక్కులు 111/- రెండు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సూపర్వైజర్ ఎం శ్రీధర్ , చాలన్ ఫౌండర్ ఫ్యామిలీ నెంబర్, బ్యాంకు అధికారులు, శివ జ్యోతి సేవా సంఘం వాలంటీర్లు పాల్గొన్నారు.

# సిబిఐకి చిక్కిన వాల్తేరు డిఆర్ఎం

## కాంట్రాక్టర్ నుంచి రూ 25 లక్షలు డిమాండ్

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన సౌరబ్ కుమార్

## ఏకకాలంలో డిఆర్ఎం కార్యాలయం, బంగ్లాలో సిబిఐ సోదాలు

**విశాఖపట్నం, నవంబర్, 17, ప్రభాతవార్త**

వాల్తేరు డివిజన్ రైల్వే మేనేజర్ సౌరబ్ కుమార్ లంచం తీసుకుంటుండగా సిబిఐ అధికారులు వలపన్నీ ముంబైలో పట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ పనులకు సంబంధించి ఓ కాంట్రాక్టర్ వద్ద లంచం డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు బృందం కాంట్రాక్ట్ వద్ద నుండి సొమ్మును తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయారు. జ్ఞానాపురం రైల్వే స్టేషన్ వైపు ప్లాట్ఫారం నెంబర్ 10 పనులకు సంబంధించి టెండర్లను రైల్వే డిపార్ట్మెంట్ ప్రకటించింది. దీనిని అనుకూలంగా మార్చేందుకు డిఆర్ఎం రూ 25 లక్షలు ఓ కాంట్రాక్టర్ను డిమాండ్ చేశారు. దీంతో ఆ కాంట్రాక్టర్ సిబిఐని ఆశ్రయించడంతో గుట్టు రట్టయింది. ప్రస్తుతం సెలవులో ఉన్న సౌరబ్ ప్రసాద్ ముంబైలో ఉన్నారు. ఆ కాంట్రాక్టర్ ని కూడా డబ్బులు తీసుకొని ముంబైలో ఓ హెూటల్ కి రమ్మని సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి హెూటల్లో కాంట్రాక్టర్ నుండి లంచం ఇస్తుండగా సిబిఐ అధికారులు కాపు కాసి బిఆర్ ఎం సౌరబ్ ప్రసాద్ ను పట్టుకున్నారు. వెంటనే దీంతో సిబిఐ అధికారులు బృందాలుగా విడిపోయి ముంబైలోని సౌరవ్ ఇంట్లో, విశాఖలో డిఆర్ఎం కార్యాలయం ఆయన బంగ్లా ను సోదాలు నిర్వహించి ఆర్పిఎఫ్ పోలీసుల సమక్షంలో కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. సిబిఐ అధికారులు ఆదివారం సౌరబ్ కుమార్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. 3.17 కోట్ల రూపాయల బిల్స్ కి సంబంధిచి ఇద్దరు వ్యక్తుల నుంచి లంచం తీసుకుంటున్నట్టు సీబీఐ అధికారులు గుర్తించారు. ఇప్పటి వరకు 87.60 లక్షల రూపాయల నగదును సిబిఐ సీజ్ చేసింది. 72 లక్షల రూపాయల బంగారు నగలు , విలువైన ఆస్తి పత్రాలు, విలువైన డాక్యుమెంట్స్ సీజ్ చేసింది. ముంబై లోని డీ.అర్.ఎం సౌరభ్ అపార్ట్మెంట్ లో లాకర్ నీ సీబీఐ అధికారులు గుర్తించారు.

## నేడు జిసిసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమాం

**పాడేరు, నవంబర్, 17, ప్రభాతవార్త**

రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జిసీసీ) రాష్ట్ర నూతన చైర్మన్ గా మాజీ మంత్రి కి డా రి శ్రావణ్ కుమార్ ఈనెల 18 వ తేదీ సోమవారం భాద్యతలు స్వీకరించనున్నారు. జిసిసి చైర్మన్‌గా శ్రావణ్ కుమార్ ప్రమాణ స్వీకారానికి విశాఖపట్నంలో ఉన్న జిసిసి ప్రధాన కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. జీసిసి చైర్మన్‌గా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అరకు,పాడేరు నియోజక వర్గాల్లో ఉన్న తెలుగు దేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరివెళ్లనున్నారు.

# ప్రజల వద్దకే.. ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ..

(మొదటి పేజీ నుంచి)

వరకు ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించబడుతున్నదని తెలిపారు. అచ్చట కూడా ప్రజల సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చునని తెలిపారు. సోమవారం ప్రజలు తమ సమస్యల పరిష్కారం కొరకు తమ సమీప మండల కార్యాలయాలు లేదా మునిసిపల్ కార్యాలయాలలో తమ ఫిర్యాదులను సమర్పించవచ్చునని తెలిపారు.

# ఆకట్టుకున్న పరంపరా నృత్యోత్సవం





**విశాఖపట్నం, నవంబర్, 17, ప్రభాతవార్త**

భారతీయ సాంప్రదాయ కళారూపాలను పరిరక్షించడానికి పరంపరా ఫౌండేషన్, ప్రసిద్ధ స్టెమ్ డాన్స్ సంస్థ సంయుక్తంగా ఆదివారం తేది.17.11.2024న స్థానిక ఎమ్.జి.ఎమ్.పార్క్ లో నిర్వహించిన నృత్యోత్సవం ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది. పురాణ గ్రంథాలను ప్రేరణగా తీసుకుని, సంప్రదాయ మరియు ఆధునిక ప్రభావాల సమన్వయాన్ని ప్రతిబింబించే విధంగా నృత్యకారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమాన్ని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బగ్చి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ హెచ్.ఎన్. హరేందిర ప్రసాద్, జివిఎంసి కమిషనర్ పి. సంపత్ హాజరయ్యారు. ఇండియా :కో ఎగ్సిస్టింగ్ విత్ ట్రెడిషన్ అండ్ మ్యోడర్నిటీ పేరిట జరిగిన ఈ నృత్యప్రదర్శన వినూత్నంగా సాగింది. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన ప్రముఖ నృత్యకారుడు మధునటరాజ్ పర్యవేక్షణలో సాగిన నృత్యప్రదర్శన అద్యంతం అద్భుతంగా సాగింది. భారతీయ సంస్కృతీ వైభవాన్ని చాటేదిగా నిలిచింది. ఈ కార్యక్రమం ద్వారా సాంప్రదాయ కళారూపాలు ఆధునిక కాలంలో ఎలా ప్రాముఖ్యత సంతరించుకుంటున్నాయో ప్రజలకు తెలియజేయడం మా లక్ష్యం," అని పరంపరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీమతి డాక్టర్ శ్రీ నాగి బి. రావు, శ్రీమతి శశి రెడ్డి అన్నారు. ఈ ప్రదర్శనలో పురాణ గ్రంథాలను ప్రేరణగా తీసుకుని, సంప్రదాయ మరియు ఆధునిక ప్రభావాల సమన్వయాన్ని ప్రతిబింబించే నృత్యకారులు ప్రదర్శన చేస్తారని వారు తెలిపారు. ఆలయాలు, కోటలు, వంటి ప్రదేశాల్లో సంస్కృతీ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కళా పరిరక్షణకు మరియు వారసత్వ సంరక్షణకు పరంపర ఫౌండేషన్ ద్వారా కృషి చేస్తున్నట్లు వారు వివరించారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ కళలను ప్రోత్సహించే తమ ఫౌండేషన్ గతంలో అనేక విశిష్ట కార్యక్రమాలను నిర్వహించి ప్రశంసలు అందుకున్నదని వారు వెల్లడించారు.

## పాఠశాలల్లో ప్రైవేట్ ఈవెంట్లకు

# అనుమతిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

**పాడేరు, నవంబర్, 17, ప్రభాతవార్త**

జిల్లాలో ప్రభుత్వ నిర్వహణలో గల పాఠశాలల ప్రాంగణంలో రాజకీయ, మతపరమైన, వివాహాలు, ఇతర ప్రవేట్ ఈవెంట్లకు అనుమతిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో కొంతమంది %=జీణాజు%లు, %ణజుఉ%లు మరియు హెడ్ మాస్టర్లు అటువంటి కార్యకలాపాలకు అనుమతిస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిన నేపథ్యంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు ఈ నిర్ణయం తీసుకున్నారని కలెక్టర్ వివరించారు. వారి నిర్ణయం ప్రకారము పాఠశాల సమయానికి ముందు మరియు తరువాత లేదా పాఠశాల సమయంలో ప్రభుత్వ మేనేజ్‌మెంట్ పాఠశాలల ఆవరణలో రాజకీయ, మత, వివాహ సంబంధిత మరియు ప్రైవేట్ కార్యకలాపాలకు అనుమతి ఇవ్వకూడదని జిల్లా విద్యాశాఖ అధికారులు, గిరిజన సంక్షేమ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించడం జరిగిందని, సూచనలను ఉల్లంఘిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ హెచ్చరించారు.

## భూ బకాసురుల గుండెల్లో

# టెన్షన్.. టెన్షన్



(మొదటి పేజీ నుంచి)



చూస్తున్న భూ బకాసురుల గుండెల్లో గుబులు పుట్టు కుంది. న్యాయస్థానాలను ఆశ్రయించి ఏళ్ల తరబడి దేవుడి భూములను తమ ఆధీనంలో ఉంచుకుని అనుభవిస్తున్న ఆక్రమణ దారుల ఆటలు కట్టించేందుకు దేవస్థానం న్యాయ విభాగం కోర్టు కేసుల్లో పురోగతిని సాధించేందుకు జోరుగా అడుగులు వేస్తోంది. 15 ఏళ్లుగా వివాదంలో ఉన్న కేసుతో పాటు పదేళ్లుగా వివాదంలో కొనసాగుతున్న మరో 15 కేసుల్లో న్యాయ స్థానం సింహాచలం దేవ స్థానానికి అనుకూలంగా తీర్పులను ప్రకటించించింది. ఈనేపథ్యంలో రెండు రోజుల కిందట సుమారు. 500 5 రూపాయల విలువ చేసే 99.20 ఎకరాలను న్యాయస్థానం ఆదేశాలతో స్వాదీనం చేసుకున్న దేవస్థానం తాజాగా మరో 60 కోట్ల రూపాయల విలువ చేసే 11 ఎకరాల భూములను స్వాదీన పరుచుకుంది. విశాఖనగరం సీతమ్మధార 275 సర్వే నెంబర్ కొండవాలు ప్రాంతంలో 10 ఎకరాలకు సంబం ధించి ఒక కేసు, మరో 14 కేసుల్లో 4460 చదరపు గజాలను స్వాదీనం చేసుకున్నారు. ఈఓ త్రినాథరావు, దేవస్థానం భూముల పరిరక్షణ ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, న్యాయ సలహాదారు ప్రసాద్ వర్మ,సహాయ ఈఓ లు విబివి.రమణమూర్తి, ఆనందకుమార్ రక్షణ సిబ్బందితో వెళ్లి స్వాదీనం చేసుకున్న స్థలాల్లో హచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న కేసుల పై ఇక పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు నిర్ణయించారు. ఇనాం రద్దు చట్టంలో నిపుణులైన న్యాయవాది ప్రసాద్ వర్మ నేతృత్వంలో మరిన్ని కేసుల్లో ఆక్రమణ దారులకు నోటీసు పంపిణీ చేసి న్యాయపరంగా భూములను స్వాదీనం చేసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**నక్కపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**

సత్య సాయి బాబా 99వ జన్మదిన సందర్భంగా ఆదివారం పట్నంలో గల సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపం వద్ద, జిల్లా అంద త్వ నివారణ సంస్థ అనకాపల్లి వారి సౌజన్య తో నక్కపల్లి భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్త కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 99వ జన్మదిన వేడుకలు సందర్భంగా నక్కపల్లి సత్యసాయి భజన మండలి వారి ఆధ్వర్యంలో అనేకమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమైన సందర్భంలో మొదటిగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ శిబిరం లో 132 మంది కంటి పరీక్షలు నిర్వహించగా 35మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసిన అనంతరం శంకర్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించే కంటి ఆపరేషన్లకు ఇక్కడ నుంచి తరలించారు. ముందుగా శంకర్ ఫౌండేషన్ వైద్యులు సువర్ణ శిబిరానికి వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించారు. అందులో కంటి నరాలు చికిత్స , కంటి పై పొర చికిత్స ,కంటి నీటి కాసుల చికిత్స ,కంటి రెప్పల చికిత్స కోసం , చిన్నపిల్లల కంటి చికిత్స, వీరిని ప్రత్యేకంగా మా వద్ద ఉన్న స్పెషలిస్టులు (ప్రముఖ డాక్టర్లు) చే ఆసుపత్రిలో చికిత్స చేయుటకు ఈ శిబిరం నుండి మా వద్దకు పంపించారని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి సత్యసాయి భజన మండలి సభ్యులు కక్కిరాల సురేష్ సాయిరాం,కొత్త రాము ,కొత్త భగవాన్, పోలినటి నానాజీ, నున్న విశ్వేశ్వరావు, . సురేష్, నవర నూకరాజు శర్మ,శంకర్ ఫౌండేషన్ వైద్యులు సువర్ణ , శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం. అరుణ్ కుమార్,నర్సింగ్ స్టాఫ్ లావణ్య వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రామ్మూర్తి నాయుడుకు ఘన నివాళులు

**నక్కపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల టిడిపి శ్రేణులు సంతాప వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు అడపా గణేష్, సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## వారోత్సవాలలో చిన్నారులకు క్రీడాపోటీలు..





### గ్రంధాలయాధికారి జనార్ధన్

**నక్కపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**

57 వ గ్రంధాలయ వారోత్సవాల కార్యక్రమాలు ఉత్సాహంగా నాలుగవ రోజుకు చేరుకున్నాయి. చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో ఆదివారం పిల్లల కేరింతల నడుమ గ్రంధాలయ అధికారి కె.జనార్ధన్ కబడ్డీ, మ్యూజికల్ చైర్, రింగ్ టెన్నీస్, లెమన్ స్పూన్ వంటి ఆటలను నిర్వహించారు. ఆదివారం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో జరిగే పోటీలను వార్త ప్రతినిధి చూసి గ్రంధాలయ అధికారి జనార్ధన్ తో కార్యక్రమాల వివరాలను తెలుసుకున్నారు. చిన్నారుల అభిప్రాయాలను, స్పందనలను నేరుగా వారిని అడిగి తెలుసుకున్నారు. ఆదివారం గ్రంధాలయ ఆవరణలో జరిగే పోటీలను ఫిజికల్ డైరక్టర్ ఆదిలక్ష్మి నిర్వహించారు. అనంతరం హెచ్.ఎమ్. కవిత మాట్లాడుతూ క్రీడలపట్ల ఆసక్తి కలిగి రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. తానూ చదువుకునే రోజులలో గ్రంధాలయాలలో జరిగే వివిధ పోటీలలో పాల్గొని ఎన్నో బహుమతులు, ప్రశంసాపత్రాలను సాధించగలిగానని ఆమె తన అనుభవాలను గుర్తు చేశారు. జనార్ధన్ మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముగింపు సమావేశంరోజున సర్టిఫికెట్లు, బహుమతుల ను అందజేయడం జరుగుతుందన్నారు

**జనార్ధన్‌కు ప్రశంసల వర్షం:.**

గత రెండు సంవత్సరాలుగా గ్రంధాలయంలో జరిగే అనేక కార్యక్రమాలవలన పాఠశాల విద్యార్థులలో గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవడంపై ఆసక్తి పెరిగిందని, గ్రంధాలయాధికారి జనార్ధన్ ను పలువురు గ్రామపెద్దలు, పాఠకులు, ప్రశంసలతో ముంచెత్తారు. ఈ మేరకు నక్కపల్లి శాఖాగ్రంధాలయంలో గోవిందేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రంధాలయోద్యమకారులకు నివాళులర్పించారు.

## గ్రంధాలయ వారోత్సవాలలో విద్యార్థులకు క్రీడాపోటీలు

**గొలుగొండ నవంబర్, 17, ప్రభాతవార్త**



గ్రంధాలయ వారోత్సవాల్లో బాగంగా విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఉత్సాహంగా గొలుగొండ శాఖాగ్రంధాలయంలో ఆదివారం పిల్లల కేరింతల నడుమ గ్రంధాలయ అధికారి రాజబాబు మ్యూజికల్ చైర్, రింగ్ టెన్నీస్, లెమన్ స్పూన్ వంటి ఆటలను నిర్వహించారు. బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ తోపాటు గ్రంధాలయ ఆవరణలో జరిగే పోటీలో విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలపట్ల ఆసక్తి కలిగి రాణిస్తే భవిష్యత్తు దోహదపడుతుందన్నారు. తానూ చదువుకునే రోజులలో గ్రంధాలయాలలో జరిగే వివిధ పోటీలలో పాల్గొని ఎన్నో బహుమతులు,ప్రశంసాపత్రాలను విద్యార్థులు అందుకోవాలని అన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ముగింపు సమావేశంలో ప్రశంస పత్రాలతో పాటు బహుమతులు కూడా అందజేస్తామన్నారు.

## అల్లూరి పార్కులో పర్యాటకుల సందడి..

### కార్తీక మాసం కావడంతో పిక్నిక్ శోభ..



**గొలుగొండ నవంబర్, 17, ప్రభాతవార్త**

కార్తీక్ మాసం కావడంతో అల్లూరు పార్కులో పర్యాటకుల సందడి చేశారు. ఆదివారం కావడంతో జిల్లా కేంద్రాల నుండి, మండలాల నుండి అధిక మొత్తంలో పర్యాటకుల తరలివచ్చి పార్కులో అల్లూరి గంటల దొర సమాధులను సందర్శించి పెద్దలు పిల్లలు కలిసి నివాళులర్పించారు. అలాగే పార్కు మొత్తం పర్యాటకలతో నిండి అల్లూరి స్మృతులను తిలకిస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు ఆటపాటల్లో నిమగ్నమై ఎంతో శోభాయమానంగా పార్కు సందడి చేసింది. మరింత ఉత్సాహంగా ఉల్లాసంగా పార్కులో పర్యాటకులు గడిపారు. మరిన్ని వసతులు, సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఘనంగా భగవాన్‌శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు..

**ఎలమంచిలి, నవంబర్, 17, ప్రభాతవార్త**



మండలంలోని రుక్మిణి పురం పోతిరెడ్డి పాలెం సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది యువతీ యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ,జిల్లా అధ్యక్షులు సమితి కన్వీనర్లు పాల్గొన్నారు.

## యువత విద్యావంతులుగా ఎదగాలి..

### మత్తుమందు పదార్థాలకు బానిసలు కావద్దు.. ఎక్సైజ్ సీఐ తేజ, పట్టణ ఎస్సై సావిత్రి...



**ఎలమంచిలి, నవంబర్, 17, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ 23 వార్డు కొక్కిరాపల్లి గ్రామజ్యోతి యువతీ యువకులు కార్తీక సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా యువతీ యువకులను ఉద్దేశించి ఎక్సైజ్ సీఐ తేజ వెంకట కుమార్ మాట్లాడుతూ యువతీ యువకులంతా మంచి విద్యావంతులు కావాలని కోరారు. గంజాయి డ్రగ్స్ వాటి జోలికి వెళ్లకుండా మంచి ప్రతిభావంతులు అయినప్పుడే మనం పుట్టిన ఊరికి మన రాష్ట్రానికి మన దేశానికి మంచి పేరు వస్తుందని అన్నారు. టౌన్ ఎస్సై సావిత్రి మాట్లాడుతూ యువత యువకులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని అన్నారు. ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొక్కిరాపల్లి గ్రామజ్యోతి యువతి యువకులకు ప్రతి ఆదివారం సోషల్ వర్క్ ప్రోత్సహిస్తూ ఎన్నారై మజ్జి శివకృష్ణ దంపతులు ఆర్థిక సహాయంతో ఎక్సైజ్ సిఐ ,ఎస్సై, టౌన్ ఎస్ఐ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మజ్జి వీరబాబు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, రిటైర్డ్ ఉద్యోగులు భైరవభట్ల శివరాం , రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా మాస్టారు ఎన్నారై మజ్జి శివకృష్ణ దంపతులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

### నక్కపల్లి తాలూకా బ్రాహ్మణ సమారాధన

### ఆటపాటలతో అలకరించిన చిన్నారులు



**నక్కపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**




కార్తీకమాసం వచ్చిందంటే చాలు. ప్రతీచోటా వనభోజనాలకు ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం,ఆరోగ్య సందేశాన్ని కార్తీక వనసమారాధన లు మనకు అందిస్తున్నాయి. ముఖ్యంగా హైందవ సంస్కృతి, సంప్రదాయాలకు ఇలువంటివి ప్రతీకలుగా నిలుస్తాయి. ఊరూవాడా సందడిగా నిలవడమేకాదు. కార్తీక పౌర్ణమినాడు నైమిశారణ్యంలో మునులందరూ సూతమహర్షి ఆధ్వర్యంలో వనభోజనాలు ఏర్పాటుచేసుకున్నట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది. ఉసిరిచెట్టుక్రింద కార్తీక దామోదరునిగా ప్రఖ్యాతుడైన శ్రీహరి ప్రతిమను ప్రతిష్టించి ఉసిరికలతో హరిని పూజించి గోవిందనామస్మరణ చేస్తూ షోడశోపచారాలతో. పూజించి అనంతరం వనభోజనాలు చేశారు అలా పూర్వం మహర్షులందించిన కార్తీక వనభోజనాలు ఇప్పటికీ ఏర్పాటుచేసుకుంటున్నాం. నలుగురితో కలిసి ఉల్లాసంగా ఉత్సాహంగా గడుపుతాం. ఇదే సంప్రదాయాన్ని పాటిస్తూ ప్రతీ ఏటా నక్కపల్లి తాలూకా బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పిల్లా పెద్దలతో కార్తీక వనసమారాధన లు నిర్వహించడం జరుగుతుంది. ఆదివారం పెనుగొల్లు సమీపంలో రాజుగారితోటలో నిర్వహించిన ఈ వనసమారాధన కార్యక్రమంలో ముందుగా వచ్చిన పెద్దలు సమీపంలో ఉన్న ఉసిరిచెట్టువద్ద ప్రత్యేక పూజలు పురోహితుల సమక్షంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా నిర్వహించారు. అనంతరం సమావేశం నిర్వహించి గత సంవత్సరంలో సంఘం తరపున చేసిన సేవాకార్యక్రమాలు తెలియజేశారు. దూర ప్రాంతాల లలో స్థిరపడిన వారు సైతం కుటుంబాలతో సహా తరలివచ్చి ఆనందంగా గడిపారు. చిన్నారుల ఆటపాటలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో సంఘ నిర్వాహకులు శ్రీ పాద సత్యదేవా శర్మ,డి.వి.రామారావు శ్రీపాద ప్రణవ్, ఆచంట రామకృష్ణ, దాతరం మురళి కృష్ణ, దేవుల పల్లి అనంత పద్మ నాభ శర్మ,ఇంద్రకంటి చిన బాబీ ఎందుకు వి ఎస్ ఆచార్యులు. కృష్ణమాచార్యులు, శేషా చార్యులు తదితులు పాల్గొన్నారు.

### ఉపమాకలో సందడి చేసిన ప్రగడ కుటుంబీకులు..

### పూర్వీకులను గుర్తు చేసుకున్న పెద్దలు...

## చైర్మన్ 'ప్రగడ'కు ఘన సత్కారం...




**నక్కపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**





మండలంలోని ఉపమాక గ్రామంలో ప్రగడ కుటుంబీకులు ఆదివారం సందడి చేశారు. దేశం నలుమూలల వివిధ వృత్తుల్లో స్థిరపడి జీవనం కొనసాగిస్తున్న ఆ ప్రగడ కుటుంబీకులు ఒక పిలుపుతో ఉపమాక గ్రామానికి చేరుకున్నారు. పూర్వీకుల నుంచి ఏ ఏ గ్రామాల్లో ఎక్కడెక్కడ ఏ.. చోట.. ఏ.. ఏ... స్థాయిల్లో ఉన్నారనేది ప్రగడ కుటుంబీకులు ఉపమాక గ్రామం నుంచే శ్రీకారం చుట్టి కబురు పంపారు. అంతే ఆ పిలుపు నందుకొని తండోపు తండాలుగా తరలివచ్చారు. ఎన్నడూ ఊహించిన రీతిలో ప్రగడ అనే ఇంటి పేరు కలిగిన కాపు సామాజిక వర్గానికి చెందిన కుటుంబాలు ఉపమాక గ్రామానికి చేరుకొని ఉల్లాసంగా.. ఉత్సాహంగా... గడిపారు. సుమారు 600 మంది ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమానికి తరలి రావడం పూర్వీకుల నుంచి ఆ కుటుంబాల స్థితిగతులు చేరిన ఒకచోట తెలుసుకోవడంతో ఒక మంచి వాతావరణం నెలకొంది.! ఉపమాక సర్పంచ్ ప్రగడ వీరబాబు, దుర్గాప్రసాద్, చక్రి, జగదీశ్వరరావు, దుర్గ ,ఎస్. రాయవరం మండలానికి చెందిన ప్రగడ కుటుంబీకులు అందరూ కలిసి ఏర్పాటుచేసిన ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు భవనాల కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశం నలుమూలల స్థిరపడిన ఈనాడు ఒక పిలుపుతో ఉపమాక గ్రామానికి చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఎంతటి పెద్ద ప్రయోగం చేసిన స్థానిక ప్రగడకుటిమీకులను ఆయన అభినందిస్తూ భవిష్యత్తులో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఏ సహాయం వచ్చినా అండగా ఉంటానని నాగేశ్వరరావు భరోసా ఇచ్చారు. అందరికీ అందుబాటులో ఉంటానని ఎవరికి ఎటువంటి సహాయమైనా ముందుండి పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు తో పాటు పలువురు ఈ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని పరగడ కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. అనంతరం రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన ప్రగడ నాగేశ్వరరావును దేశం నలుమూలల నుంచి వచ్చిన ప్రగడ కుటుంబీకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రగడ వీరబాబు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి చైర్మన్ పదవి వచ్చి ప్రగడ కుటుంబాలకే వన్నెతెచ్చారని అన్నారు. అనంతరం మండల టిడిపి అధ్యక్షులు వెంకటేష్, బుజ్జిలను ప్రగడ పుట్టినరోజు సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రగడ నాగేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.




## నేడు నాగులాపల్లిలో శూలాల మహోత్సవం

### ఒళ్లు గగుర్పాటు కలిగించే శూల ధారణ - పెద్ద సంఖ్యలో మహిళలు సైతం శూల ధారణ

**అనకాపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**





ఉత్తరాంధ్ర లో ప్రసిద్ధి చెందిన నాగులాపల్లి శూలాల మహోత్సవం కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. హో ప్రతి ఏటా కార్తీక మాసంలో వచ్చే మూడవ సోమవారం నాడు జరుగు ఈ ఉత్సవం తిలకించేందుకు ఉత్తరాంధ్ర నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. చిన్న సూది గుచ్చుకుంటే విలవిలలాడిపోతారు. అటువంటిది పెద్ద ఇనుప చువ్వలు దేహం నిండా గుచ్చుకుని శివ తాండవం చేయడం చూసేవారికి గగుర్పాటు కలిగిస్తుంది. ఈ గ్రామంలో శివభక్తులు శరీరం అంతా శూలాలు గుచ్చుకుని తెల్లవారుజాము వరకూ గ్రామం అంతా కలియ తిరుగుతారు. ఈ గ్రామంలో సాంభశివుని ప్రత్యేకత ఏమిటంటే కోరిన కోర్కెలు తీర్చే దేవునిగా ప్రసిద్ధి చెందారు. మిగిలిన ఆలయాలలో మొక్కులకు భిన్నంగా ఉంటుంది ఇక్కడ. నాలిక మధ్యలో అలాగే రెండు బుగ్గలకు శూలం గుచ్చుకుని ఆలయ ప్రాంగణంలో శివ తాండవం చేసి మొక్కు తీర్చుకోవాలి. రెండు దశాబ్దాల క్రితం ఒక మహిళ మాత్రమే ఈ రకమైన మొక్కు చెల్లించేది. ఇపుడు మాత్రం ప్రతి ఏటా సుమారు వంద మంది వరకూ మహిళలు శూలధారణ చేసి మొక్కు చెల్లిస్తుండడం విశేషం. 1001 ఇనుప చువ్వలుతో తయారు చేసిన భారీ సుబ్రహ్మణ్య శూలము, 516హొ శివశూలం,హొ 116 ఇనుప చువ్వలుతో చేయించి సిద్ధం చేశారు. అంతే కాకుండా చెక్కతో తయారు చేసిన పాదుకలు (పాదరక్షలు) ఒక్కొక్క దానికి 508 మేకులు దిగేసి వాటిని కాళ్ళకు ధరించి గ్రామంలో ఊరేగడం ప్రత్యేక ఆకర్షణగా చెప్పవచ్చు. ఈ భారీ శూలాన్ని శివ భక్తులు ధరిస్తారు. సుమారు 15 రోజుల నుండి నూలు దారాలతో మూడు అంతస్థుల గుమ్మటాన్ని తయారు చేసి శివ పార్వతులను ఊరేగించడానికి సిద్ధం చేసారు. సుమారు 200 సం?ల క్రితం నాగులాపల్లి దేవాంగుల వీధిలోహొ ప్రారంభం అయిన ఈ ఉత్సవాన్ని నేటికీ ఘనంగా నిర్వహిస్తుండడం విశేషం. భారీ స్థాయిలో శూలాల మహోత్సవం ఉత్తరాంధ్ర జిల్లాల్లో మరెక్కడా కానరాదు. కేవలం దేవాంగులకు సంబంధించిన ఉత్సవం అయినప్పటికీ గ్రామం మొత్తం ఈ ఉత్సవం భారీ స్థాయిలో జరిపి ఐక్యతను చాటుకోవడం విశేషం. గ్రామం మొత్తం విద్యుత్ అలంకరణతో, భారీ సెట్టింగులు, స్టేజ్ ప్రోగ్రాం లు, సాంస్కృతిక కార్యక్రమాలతో అతి పెద్ద పండుగలా నిర్వహిస్తారు.

## శూలాల ఉత్సవం పోస్టర్ ఆవిష్కరించిన దాడి



**అనకాపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**

నాగులాపల్లి శూలాల మహోత్సవ పోస్టర్ ను మాజీమంత్రి దాడి వీరభద్రరావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర కు గర్వ కారణమైన శూలాల మహోత్సవం కు రోజురోజుకు ఆధరణ పెరుగుతుండడం ఆనందంగా ఉందని అన్నారు. పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవాన్ని తిలకించడానికి ప్రజలు వస్తారని, ఎటువంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా గ్రామస్తులు, ఆలయ కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## వేమగిరిలో వన సమారాధన....



**నక్కపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం మండలం వేమగిరి గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా ఎస్ రాయవరం మండలంలోని ఉన్న అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఒక చోట చేరి వనభోజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 4000 మంది పాల్గొన్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు . చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.

### కూటమి ప్రభుత్వం క్రీడలకు

## అత్యధిక ప్రాధాన్యత..

### యువత మత్తు పదార్థాలు జోలికి వెళ్లకుండా ఆరోగ్యం కాపాడుకోవాలి..

### 2కే, 5కే, యాంటీ డ్రగ్స్ రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...

**ఎలమంచిలి, నవంబర్, 17, ప్రభాతవార్త**



నియోజకవర్గం అచ్చుతాపురం మండలం ప్రశాంతి పాలిటెక్నిక్ ఎన్ సి సి, ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే,5కే, యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ రన్ ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ ప్రారంభించారు. అనంతరం 2కే,5కే, రన్నల గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు, జోలికి వెళ్లకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని, గంజాయి పై ఉక్కు పాదం మోపాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు మన పిల్లల్ని మనమే బాగు చేసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన బానిసలైన వారు ఎవరైనా ఉంటే వారి కోసం నియోజకవర్గంలోని డి హైడ్రేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. నియోజవర్గంలో గంజాయి అనేది లేకుండా ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం మూడు శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. యాంటీ డ్ర గ్స్ అవేర్నెస్ రన్ కు యువత అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,ఇచ్చాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్, ఎస్సై సుధాకర్, కూటమి నాయకులు రాందాస్ శ్రీనివాసరావు, నర్సింగరావు, పవన్, విజయ్, బాబ్జి, ప్రసాద్, డాక్టర్ కిషోర్ నాగేశ్వరరావు, విమల నాయుడు తదితరులు పాల్గొన్నారు

vsp vaarttha edition 18.11.2024_vsp vaarttha edition 18.11.2024.qxd 11/17/2024 11:15 PM Page 5






# ఋషికొండ ప్యాలస్‌ను మ్యూజియంగా మార్చాలి

## రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ

**పాడేరు, నవంబర్, 17, ప్రభాతవార్త**

విశాఖపట్నం ఋషికొండ ప్యాలస్ను మ్యూజియంగా మార్చాలని బుద్ధిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. ఆదివారం పాడేరు పీఎంఆర్సి భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలో ఒక ప్రభుత్వ కార్య క్రమంలో దక్షిణాది రాష్ట్రాల జనాభా గూర్చి మాట్లాడుతూ ఆంధ్రులు తమ జనాభా సంఖ్యను పెంచుకోవాలని చెప్పటం ఒక దార్శినికునికి వున్న ముందు చూపును సూచిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా ఫైనాన్స్ కమిషన్ కేటాయింపుల్లో మనం జనాభా ప్రాతిపదికిన నష్ట పోతాం అని ముఖ్య మంత్రి గ్రహించి చర్యలు తీసుకోవటం మాకు ఆనందం కలుగ జేసిందన్నారు. ఈ సందర్భం లో మన తెలుగు జాతి చరిత్ర సంస్కృతిపై కూడా దృష్టి పెట్టగలరని భావిస్తూ ఈ క్రింది విషయం అవగాహన కొరకు తెలియజేస్తున్నామన్నారు. తెలుగు జాతి చరిత్రలో విశాఖపట్నం కు ముఖ్యంగా నాటి త్రికలింగలో భాగమయిన మద్రాసు రాష్ట్రం లోని విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలు (గంజాం) తెలుగువారికి గొప్ప ఆభరణాలు. ఈ ప్రాంత చరిత్రలో క్రీ. పూ. బౌద్ధ, జైన,మతాలు అమరావతి కంటే ముందునుండి వున్నాయన్నారు. ముఖ్యంగా విశాఖలోని బావికొండ, తొట్ల కొండ పావురాళ్ళ కొండతో బాటు పవిత్రమయిన ఋషి కొండ వుందన్నారు. ఋషి కొండను ఉత్తరాంధ్ర ప్రజలు ముఖ్యంగా విశాఖవాసులు చాలా భక్తి గౌరవాలతో చూసుకుంటారన్నారు. బహుశా అక్కడ బౌద్ధ, జైన




ఋషులకు అది ఆలవాలమై వుంటుంది. అందుకే ఈ ప్రాంత ప్రజలకు సెంటిమెంట్. గతంలో అక్కడ టూరిజమ్ వారి బిల్డింగ్లను మార్చి నూతన కట్టడాలు వచ్చాయను వాటిని ప్రజల పరము చేసి తెలుగు జాతి గొప్పతనాన్ని యినుమ డించే లాగా, ప్రభుత్వంను ప్రజలు గుర్తించే విధంగా చేయాలని అయన కోరారు. అందుకు గాను ఆ కట్టడాలను మన రాష్ట్ర మ్యూజియంగా వినియోగించాలి. విశాఖలో వున్న ప్రస్తుత చిన్న మ్యూజియం నేవీకి చెందినది మనకు రాష్ట్ర మ్యూజియం లేదని రాష్ట్రం విడిపోయిన తరువాత మనకు రావలసిన శిల్ప, కళా ఖండాలు, విశాఖలో దొరికిన బుద్ధుని అవశేషాలు ( హైదరాబాద్ లో వున్నవి) యిక్కడకు తీసుకు రావలసి వుందన్నారు. అంతర్జాతీయంగా జపాన్, వియెట్నాం, చైనా థాయిలాండ్ . శ్రీలంక వంటి దేశాలకు దర్శనీయ స్థలం అవుతుందాని యిప్పుడు పాట్నాలో వున్న బుద్ధుని అవశేషాలు దర్శించటానికి వెళుతున్న పర్యాటకులు విశాఖ వస్తారన్నారు. మ్యూజియంకు సరిపడా గదులు ఆక్కడ వున్నాయి. నిజానికి ఇదిఈస్ట్ కోస్ట్ లేక తూర్పు తీర మ్యూజియంగా కూడా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం దీనికి నిధులు యిచ్చేలా చేయవచ్చన్నారు. మన తెలుగు ప్రజలే గతంలో తూర్పు తీరం అంతా వుండే వారనీ యిప్పుడు కూడా పూరీ నుండి రామేశ్వరం వరకు మత్స్య కారులు తెలుగు మాట్లాడతారన్నారు. ఆ విధంగా తెలుగు జాతికి ఒక మ్యూజియం ఏర్పాటు చేసినట్లు అవుతుందన్నారు.. మిగతా గదులు వుంటే అంతర్ జాతీయ సెమినార్లు, పరిశోధకులకు కావలసిన సౌకర్యాలు కల్పించి దానిని ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి సంస్థగా రూపొందించాలని బుద్ధిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు ఎం. మల్లయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## 19న అయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యంలో అంబలం పూజ



**అరకులోయ, నవంబర్, 17, ప్రభాతవార్త**

అరకులోయ శ్రీ శ్రీ శ్రీ వెంకరేశ్వర స్వామి ఆలయం ప్రాంగణం వద్ద ఈనెల 19 వ తేదీ మంగళవారం నాడు అరకులోయ అయ్యప్ప సేవ సంఘం కమిటీ నేతత్వంలో విశాఖపట్నం కు చెందిన గురుస్వామి పి. చక్రవర్తి, స్థానిక పీఠం గురు స్వామి ఆధ్వర్యంలో భారీ అంబలం పూజ నిర్వహించబడుతుందని స్థానిక అయ్యప్ప సేవా సంఘం సభ్యులు తెలిపారు. ఆదివారం సంఘం ప్రతినిధులు విలేకరులతో మాట్లాడుతూ 19 వ తేదీ మంగళవారం నాడు ముందుగా మధ్యాహ్నం 3 గంటల నుండి స్థానిక పెట్రోల్ బంక్ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం నుండి ప్రధాన రహదారి మీదుగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు అయ్యప్ప స్వాము లు పెట్ట తుల్లి ఆడుతారని, ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, పురప్రజలు పాల్గొనాలని, అలాగే ,సాయంత్రం 6 గంటల నుండి శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపం వద్ద భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగే అంబలం పూజ కార్యక్రమం లో పాల్గొని అయ్యప్ప స్వామి ని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి కృపాకటాక్షములు పొందాలని కోరారు.

## సందర్శిత ప్రాంతాలలో హోరెత్తిన పర్యాటకులు

**దుంబ్రిగుడ రూరల్ నవంబర్, 17, ప్రభాతవార్త**




ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జలపాతం, అంజోడా సిల్క్ ఫారం సందర్శిత ప్రాంతాలు ఆదివారం కిటకిటలాడింది. మైదాన ప్రాంతం నుంచి కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అరకు పాడేరు జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న పూల తోటల్లో ఫోటోలు, సెల్ఫీలు తీసుకుంటూ ఎంతో ఉల్లాసంగా గడపారు. దీంతో సందర్శితప్రాంతాలంతా ఓరెత్తిపోయింది.

# అరకులోయలో వీకెండ్ సందడి





**అరకులోయ, నవంబర్, 17, ప్రభాతవార్త**

ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ లో వీకెండ్ సందడి స్పష్టంగా కనిపిస్తుంది. గత శని ఆదివారాల్లో ఇక్కడి సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం, పద్మావతి ఉద్యానవన కేంద్రం, రణజల్లెడ జలపాతం, దుంబ్రిగుడ చాపరాయి జలపాతం సందర్శికలతో సందడి చేస్తున్నాయి. అయితే వారంలో ఐదు రోజులు మాత్రం పర్యాటకులు గణనీయంగా తగు ముఖం పడుతున్నప్పటికీ , వీకెండ్ లో మాత్రం వేల సంఖ్యలో తరలివస్తున్నారు . దీంతో అందాల అరకులోయ పర్యాటకులతో వీకెండ్ లో కళకళలాడుతుంది.

## ప్రభుత్వాల విధానాల వల్లే కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్



**పాడేరు, నవంబర్, 17, ప్రభాతవార్త**

ప్రభుత్వాల విధానాలవల్లే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ,నడుస్తుందని, ఈ వ్యవస్థను వ్యతిరేకించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా పోరాడి విజయం సాధిద్దామని, సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు, ఆదివారం పాడేరు ఐ టి డి ఎ ఆఫీస్ ఎదురుగా గురుకుల లో పనిచేస్తున్న, ఔట్సోర్సింగ్ టీచర్స్ లెక్చరర్స్ టెంటు వేసి రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు, 2వ రోజు చిన్నయ్య పడాల్ హాజరై మద్దతిస్తూ మాట్లాడుతూ 15 సంవత్సరాల నుంచి1700 వందల మంది అతి తక్కువ జీతాలతో పని చేస్తున్నారని మండిపడ్డారు, అవుట్ సోర్సింగ్ అటెండర్ నెల జీతం 15000, అవుట్సోర్సింగ్ పిఈటి ఫిజికల్ టీచర్10,900,టిజిటి టీచర్14,000, అవుట్సోర్సింగ్ డ్రైవర్18,500, ఔట్సోర్సింగ్ జూనియర్ లెక్చలర్18,000 ఇలా జీతాలలో వ్యత్యాసం ఉందనిఅన్నారు,సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఐటీడీఏ ముందు ఆందోళన చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళనకు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు సిఐటియు పూర్తిగా అండదండలు ఉంటుందని ధైర్యం కల్పించారు,ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు, ఎల్ సుందర్ రావు, గిరిజన సంక్షేమ గురుకులాల అవుట్సోర్సింగ్ అల్లూరు జిల్లా అధ్యక్షా కార్యదర్శులు, ఎల్. కొండబాబు, ఎన్. వెంకటేశ్వర్లు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సోదరుడు మృతి పట్ల సంతాపం

**రాజవొమ్మంగి నవంబర్, 17, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు ఈనెల 16 తేదీన మరణించిన విషయం తెలిసిందే. ఆదివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అద్వరంలో సంతాప సభను నిర్వహించారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్,సీనియర్ నాయకులు షేక్ బాజి,స్కూల్ చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్,వెచ్చం లోవరాజు, మాకిరెడ్డి ప్రసాద్, విజయ్, ప్రకాష్, కార్యకర్తలు పాల్గొన్నారు

## చీకటి పడితే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ప్రభుత్వ భవనాలు



**రంపచోడవరం నవంబర్, 17, ప్రభాతవార్త**

లక్షల రూపాయల నిధులతో నిర్మించిన కమ్యూనిటీ భవనం బూత్ బంగ్లా గా మారింది. నిధుల వృధా ఖర్చుకు ఈ భవనాన్ని నిలువుటద్దంగా చెప్పవచ్చు. రంపచోడవరం పోస్ట్ ఆఫీస్ నకు సమీపంలో 50 లక్షల రూపాయలతో 2020 లో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించారు. అన్ని హంగులతో నిర్మించిన ఈ భవనం తాగుబోతులకు నిలయంగా మారింది .భవనం చుట్టూ చెత్తాచెదారంతో నిండిపోయి ఉంది. భవనాన్ని నిధులు వెచ్చించి నిర్మించారు కానీ ఉపయోగించడం మరిచిపోయారు. దీంతో 50 లక్షల రూపాయలు వృధావేయంగా మిగిలిపోయాయి. రంపచోడవరం నడిబొట్టునున్న ఈ ప్రభుత్వ భవనాన్ని సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉంది.

## నాటుసారా, మద్యం గొలుసు

# దుకాణాలను నియంత్రిస్తాం..

### ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ కూర్మారావు


**చింతపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**



మన్యంలో నాటు సారా, మద్యం గొలుసు దుకాణాలను నియంత్రిస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.కూర్మా రావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ - చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల్లో ఎక్కడైనా మద్యం గొలుసు దుకాణాలు, నాటు సారా, నల్ల బెల్లం, అమోనియా క్రయ విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారంలోనే తమ సిబ్బందితో రైడ్ చేసి రెండు మద్యం గొలుసు దుకాణాలలో 56 మద్య సీసాలు పట్టుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని, నాటు సారాకి ఉపయోగించే నల్లబెల్లపు పులుపు 1600 లీటర్లు ధ్వంసం చేశామని, ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు మద్యం గొలుసు దుకాణాల వారికి లైసెన్స్ ఉన్న మద్యం షాపుల నుండి మద్యం సరఫరా చేసే వారిపై కేసులు తప్పవని, ఎవరైతే గొలుసు దుకాణాలకు లైసెన్స్ దుకాణదారులు మద్యం సీసాలు సరఫరా చేస్తున్నారో వారికి మొదటిసారిగా ఐదు లక్షల రూపాయలు జరిమానా విధించి, మరోసారి దొరికితే లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు. నాటు సారా బట్టీలకు మైదాన ప్రాంతాల నుండి జోరుగా నల్లబెల్లం, అమ్మోనియా సరఫరా చేస్తున్నారని సమాచారం ఉందని, వారిని కూడా పట్టుకుని కేసు నమోదు చేస్తామని, చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల్లో పూర్తిగా మద్యం గొలుసు దుకాణాలు, నాటు సారా దుకాణాలను నిర్మూలిస్తామని, లైసెన్స్ లు ఉన్న మద్యం దుకాణాలలో మద్యం సీసాలు ఎమ్మార్పీ ధరకే అమ్మాలని ,ఒక్క రూపాయి కూడా అదనంగా వసూలు చేస్తే సహించింది లేదని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చిన్న, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాబోధనలో నాణ్యత ప్రమాణాలు అవసరం

### ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన జడ్పిటిసి పోతురాజు బాలయ్య.



**చింతపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**

విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అది ప్రాథమిక విద్య దశ నుంచే పాటిస్తే బాగుంటుందని జడ్పిటిసి పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలోని లోతుగెడ్డ జంక్షన్ లోనీ ప్రభుత్వ పాఠశాలను పెద బరడ సర్పంచ్ సమిడ గోపాల్ తో కలిసి ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో నాణ్యమైన విద్యను అందించినట్లయితే పై తరగతుల్లో మంచిగా రాణిస్తారనీ, అప్పుడే వారి భవిష్యత్ కు ఉపాధ్యాయులు మంచి బాటలు వేసిన వారౌతారన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు పనిచేయాలని కోరారు. పాఠశాలను, విద్యార్థుల విద్యా ప్రమాణాల స్థాయిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం పథకం సిబ్బందితో మాట్లాడి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని అందించాలని సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఉల్లి లక్ష్మయ్య, మాజీ వైస్ ఎంపిపి బూసరి కృష్ణారావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో డ్రాయింగ్ పోటీలు

**దుంబ్రిగుడ రూరల్ నవంబర్, 17, ప్రభాతవార్త**



:గ్రంధాలయ వారోత్సవాల భాగంగా స్థానిక గ్రంథాలయంలో నాలుగో రోజు ఆదివారం విద్యార్థినులకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కేజీబీవీ, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలల నుంచి సుమారు వంద మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. చదువుతోపాటు డ్రాయింగ్ లో కూడా విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలని గ్రంథాలయ అధికారిని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది కే సుబ్బారావు పాల్గొన్నారు.

## లంబసింగికి పోటెత్తిన పర్యాటకులు

**చింతపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**

ఆంధ్ర కాశ్మీర్ లంబసింగికి ఆదివారం పర్యాటకులు పోతేత్తారు ఈ ప్రాంతంలో ప్రస్తుతం కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పర్యాటకులు కుటుంబాలతో ప్రకృతి అందాలను మంచు సోయగాలను ఆస్వాదించడానికి తరలివస్తున్నారు. దాంతో లంబసింగి ప్రాంతమంతా పర్యాటకులతో సందడి వాతావరం నెలఉంటుంది. లంబసింగికి సమీపంలో ఉన్న చెరువులు వ్యాన్ వ్యూ పాయింట్ వద్ద పాల సముద్రాన్ని తలపించే మంచు అందాలను తిలకించి సెల్ఫీలు తీసుకొని పర్యాటకులు సందడి వాతావరణాన్ని నెలకొల్పుతున్నారు. ఈ వీ పాయింట్ తో పాటు చార్జింగ్ జలాశయం వద్ద భౌతిష్కారు జిప్ లైనింగ్ ఎక్కి పర్యాటకులు ఎంజాయ్ చేస్తున్నారు. లంబసింగి జంక్షన్ చెరువులు వ్యాను తాజంగి జలాశయాల వద్ద తెల్లవారు నుండే కుటుంబాలతో గడపడంతో సందడి వాతావరణం నెలకొంటుంది.

## ఆర్టీసి చైర్మన్, టూరిజం డైరెక్టర్లను సన్మానించిన 'శ్యామల'

**కొయ్యూరు, నవంబర్, 17, ప్రభాతవార్త**



విజయనగరం ఆర్టీసీ చైర్మన్గా నియమితులైన అరకు నియోజకవర్గ ఇన్చార్జి సివేరి దొన్నుదొర, టూరిజం డైరెక్టర్ గా నియమితులైన కిలో వెంకట రమేష్ నాయుడులను ఆదివారం అల్లూరి గిరిజన సేవా సంఘం అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి సన్మానించారు. విశాఖ స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, గాం గంటం దొర, మల్లుదొరల సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు శివంగి నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ వారం చంద్రబాబు నాయుడు, ఇంకా సంఘ సభ్యులు అందరితో కలిసి శ్యామల వరలక్ష్మి ఈ సన్మానాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ– నూతనంగా పదవులు అలంకరించిన సివేరి దొన్ను దొర, కిల్లు రమేష్ నాయుడులు ప్రజలకు సేవ చేసి, మున్ముందు మరింత ఉన్నత పదవులను అలంకరించాలని శ్యామల వరలక్ష్మి ఆకాంక్షించారు.

## నారా రామ్మూర్తి నాయుడు మృతి తెదేపాకు తీరని లోటు.

### తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు.

**చింతపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు అన్నారు. మండలం కార్యనిర్వాహక కార్యదర్శి ఆంద్రాబు లక్ష్మణ్, బూత్ ఇంచార్జ్ కేశవ, గొందిపాకలు యూనిట్ ఇంచార్జ యస్వంత్ లతో కలిసి గొందిపాకల గ్రామంలో ఆదివారం దివంగత రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు మృతి ఆయన కుటుంబానికే గాక పార్టీకి తీరనిలోటన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో ఆ పార్టీ నాయకులు హరి, మోహన్, ఐ టిడిపి మండల ఇంచార్జ్ మహేంద్ర ఉన్నారు.

# శ్రమదానంతో రోడ్డు పనులు



**దుంబ్రిగుడ రూరల్ నవంబర్, 17, ప్రభాతవార్త**

మండలంలోని కొర్రయి, కొల్లాపుటు పంచాయతీ జాకరవలస, జాముగూడ రోడ్డు మరమ్మతల్లి గురవడంతో ఆ ప్రాంతవాసులు రాకపోకలు చేస్తున్న పర్యాటకులు కూడా సమాధానంతో రోడ్డు పనులు చేపట్టారు. రోడ్డుకు గుంతలు ఏర్పడడంతో గుంతలు పూడిచెందుకు సమాధానంతో మట్టిని పోశారు. ప్రభుత్వం స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

## నేడు జిసిసి చైర్మన్ కిడారి ప్రమాణ స్వీకారం

### హాజరవ్వాలంటూ టిడిపి శ్రేణులకు తోట దొరబాబు పిలుపు

**కొయ్యూరు, నవంబర్, 17, ప్రభాతవార్త**



రాష్ట్ర జిసిసి నూతన చైర్మన్గా నియమింపబడ్డ మాజీ మంత్రివర్యులు, అరకు పార్లమెంటు అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఈనెల 18న సోమవారం విశాఖ పట్నంలో ప్రమాణ స్వీకారం చేయనున్నందున టిడిపి శ్రేణులంతా విధిగా హాజరుకావాలని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు పిలుపునిచ్చారు. మండలంలోని టిడిపి ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, అభిమానులు, అలాగే కూటమి లోని బిజెపి, జనసేన నాయకులు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తప్పక హాజరై విజయవంతం చేయాలని తోట దొరబాబు కోరారు.

vsp vaarttha edition 18.11.2024_vsp vaarttha edition 18.11.2024.qxd 11/17/2024 11:16 PM Page 6



# కృష్ణకుమారికి ఆదర్శ ఉపాధ్యాయురాలు అవార్డు




**అరకులోయ, నవంబర్, 17, ప్రభాతవార్త**

మానవ హక్కుల నేర నిరోధక సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారికి ఆదర్శ ఉపాధ్యాయురాలు అవార్డు లభించింది. ఈ మేరకు హైదరాబాదు కు చెందిన శారద ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పాట్నం కమల మనోహర్ చేతుల మీదగా ఈనెల 17వ తేదీన కృష్ణకుమారి కి హైదరాబాద్, లకిడికపూల్ లోని భాస్కర ఆడిటోరియంలో జరిగిన వేడుక లో ఈ అవార్డును అందజేసారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ ఆదర్శ ఉపాధ్యాయురాలిగా అవార్డు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు తనకు ఎంతో తృప్తిని ఇస్తున్నాయన్నారు. భవిష్యత్తు లో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజల సహాయ, సహకారాలతో చేపడతానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. కాగా కృష్ణకుమారి డుంబ్రిగుడ మండలంలోని కేజీబీవీ లో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు.

# పొలంలో శివలింగం ప్రత్యక్షం..!

## కార్తీకమాస వేళ తరించిపోతున్న భక్తజనం

**కొయ్యూరు, నవంబర్, 17, ప్రభాతవార్త**



మండలంలోని రేవళ్ల పంచాయితీ కంటారం దరి బంధమామిళ్లలో ఓ రైతుకు చెందిన పొలంలో చిన్నపాటి శివలింగం ప్రత్యక్షం అవడంతో భక్తులు తరించిపోతున్నారు. గ్రామానికి చెందిన రైతు వడగం సత్తిబాబు పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా ఈ శివలింగం కనిపించినట్టు గ్రామస్తులు తెలిపారు. అందునా ప్రస్తుతం కార్తీక మాసం కావడంతో ఇటువంటి సమయంలో శివలింగం ప్రత్యక్షమవడం ఎంతో అద్భుతం అంటూ భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా ప్రత్యేక పూజలు నిర్వహించడానికి భక్తులు సమాయత్తమవుతున్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మధ్య కాలం

# చెల్లిన భవనాలు... భయం.. భయం

**రాజవొమ్మంగి నవంబర్, 17, ప్రభాతవార్త**



మండలంలో గల బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల మధ్య కాలం చెల్లిన భవనాలు మధ్య గిరిజన విద్యార్థులు భయంతో ఉంటున్నారు. ఈ ఆశ్రమోన్నత పాఠశాలలో ఆరోతరగతి నుండి పదోతరగతి వరకూ 300 మంది విద్యార్థులు ఉంటూ విద్యాభ్యాసాన్ని చేస్తున్నారు. విద్యార్థులు వసతి, విద్యాభ్యాసానికి భవనాలు ఉన్నాయి. కాని ఈ భవనాలు మధ్యలో పడిపోతున్న భవనాలు ఉన్నాయి. ప్రమాదాలు జరగక ముందే ఈభవనాలను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని కోరుతున్నారు. ఈసమస్య పై మండల సహాయ గిరిజన సంక్షేమాధికారిని ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి ఈసమస్యను తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు.

## జడ్డంగిలో. జిసిసి పెట్రోల్ బంకు

# నిర్మాణం కలేనా...

**( నెలకు రూ.2 కోట్లు అమ్మకాలు జరిగే ప్రాంతంలో నిర్లక్ష్యం)**





**రాజవొమ్మంగి నవంబర్, 17, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామ శివారున జన సంచారం లేని ప్రాంతంలో అన్ని అనుమతులు ఉన్నా పెట్రోల్ బంకు నిర్మాణానికి జాప్యం ఏమిటనే విషయంలో స్పష్టత లేదు. ఒక నెలలో మండలంలో అన్ని ప్రాంతాల్లో కలిపి సుమారు రూ..2కోట్లు పెట్రోల్ అమ్మకాలు సాగుతున్నట్లు అంచనా. ప్రక్కనున్న అడ్డతీగల మండలంలో ప్రతీ నెలా బంకు ద్వారా రూ.1.80 కోట్లు అమ్మకాలు సాగుతున్నట్లు తెలుస్తోంది. జడ్డంగి లో బంకు నిర్మాణానికి రెవిన్యూ ద్వారా 30 సెంట్లు స్థలాన్ని కేటాయించి స్థల స్వాదీన పత్రాలను కూడా ఇవ్వడం జరిగింది. అన్ని శాఖల అధికారులు బంకు నిర్మాణానికి ఎటువంటి ఇబ్బందులు లేవని పత్రాలు కూడా ఇవ్వడం జరిగింది , ఏడాది క్రితం అప్పటి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ అనుమతులు ఇచ్చారు. కాని బంకు పనులు ప్రారంభం కావడం లేదు. ఈవిషయంపై రంపచోడవరం జి.సి.సి. డివిజనల్ మేనేజర్ పార్వతీశంను ప్రభాతవార్త ఫోన్ లో వివరణ కోరగా బంకు నిర్మాణ పనులు ఐ. ఓ.సి వారి చేపట్టాల్సి ఉందని అన్నారు. పెట్రోల్ బంకు పనులు ప్రత్యేక కన్సల్టెన్సీ ద్వారా సర్వే చేసి అవివరాలను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారికి ఇవ్వడం జరిగిందని అన్నారు. జాతీయ రహదారి ఎత్తుగా ఉండటం, బంకు స్థలం లోతుగా ఉందని, వాహనాలు లోపలకు వెళ్ళడానికి, రావడానికి రహదారి ఏర్పాట్లు కావాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు అంటున్నారని అన్నారు.ముఖ్యంగా 516 ఈ జాతీయ రహదారి వారి అభ్యంతరాలు లేనట్లు ధ్రువీకరణ కావాల్సి ఉందని అన్నారు. ఈసమస్యలను జి.సి.సి. ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు.

# విజ్ఞానం అందిస్తున్న గ్రంథాలయాలు

- ఉత్సాహాన్ని అందిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు
- చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో వారోత్సవాల కు విశేషస్పందన
- గ్రంథాలయాధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో పలు అంశాలపై విషయనిపుణులచే అవగాహన కార్యక్రమాలు
- ప్రతీరోజూ 40 మంది విద్యార్థులు,పాఠకులు హాజరు
- పిల్లలు లో నూతనోత్సాహం నింపుతున్న గ్రంథాలయాలు





**నక్కపల్లి, నవంబర్, 17, ప్రభాతవార్త**

మారుతున్న కాలంలో విద్యార్థుల కు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలు ఎంతో అవసరం.అక్షర సమాజం పుట్టిన నాటినుండి గ్రంథాలు జీవనవిధానానికి , సామాజిక పురోగతికి సోపానాలుగా మానవ పరిణామాన్ని ఆవిష్కరిస్తుంటే గ్రంథాలయాలు ఆ లక్ష్యాలను మరింతగా వివరిస్తూ వివేకవంతమైన తరాన్ని రూపొందించడంలో అవిరామ కృషిని సాగిస్తున్నాయి. గ్రంథాలయాలు అందిస్తున్న సేవలు ప్రజలకు తెలియజేయడం,నేటి తరానికి గ్రంథాలయాలను సన్నిహితం చేయడమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ శాఖ వారోత్సవాల వంటి వివిధకార్యక్రమాలను నిర్వహిస్తున్నది ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడం, గ్రంథాలయాల ఆవశ్యకత ను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 14 నుండి 20 వరకు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. దీనిలో భాగంగా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలంలో గ్రంథాలయాధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాల కు ఇటు గ్రామప్రజలు, ఉపాధ్యాయులు,అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి విశేషమైన స్పందన కనబడుతుంది.ఈ వారోత్సవాల నిర్వాహణలో బాలలదినోత్సవం, పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, వక్తృత్వం,గ్రంథాలయోద్యమంలో కృషిచేసిన మహనీయుల కు నివాళులు, వారు గ్రంథాలయోద్యమానికి చేసిన సేవలను కొనియాడడం, ఆటలపోటీలు,నృత్యపోటీలు, క్విజ్, పద్యపఠనం, పాటలపోటీలు వంటివి నిర్వహిస్తున్నారు.రోజుకొక అంశంపై తర్ఫీదును ఇవ్వడంతోపాటు తల్లిదండ్రుల లోనూ ఆసక్తి కనబరుస్తున్నారు.నైతిక విలువలు,సామాజిక దృక్పథం, పుస్తక పఠనం,శతకపఠనం, చిత్రలేఖనం,స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలపై ఈ వారోత్సవాల లో ప్రత్యేక మైన శిక్షణనిస్తున్నారు.

### వారోత్సవాలకు వచ్చే సంఖ్య పెరుగుతోంది.



గత రెండేళ్ళుగా వారోత్సవాల కు వచ్చే సంఖ్య పెరుగుతోంది. విద్యార్థుల కు ఆసక్తికరమైన అంశాలపై పోటీలను నిర్వహిస్తున్నాము. ఎక్కువ మంది కథలు చదవడంపై ఆసక్తి చూపిస్తున్నారు.విజ్ఞానంతో పాటు మానసిక వికాసాన్ని కలగజేసే ఆటలపోటీలు కూడా నిర్వహిస్తున్నారు.విజేతలకుముగింపురోజున బహుమతుల ను,ప్రశంసాపత్రాలను అందజేస్తాము.

**కె.జనార్ధన్**
**గ్రంథాలయ అధికారి శాఖాగ్రంథాలయం, చినదొడ్డిగల్లు**

### పోటీ తత్వం పెరిగింది



ఆధునిక కాలంలో విద్యార్థులు, నిరుద్యోగ యువకులులో పోటీ తత్వం పెరిగింది.అందువలన గ్రంథాలయాలకు ప్రాధాన్యత పెరిగింది.ముఖ్యంగా పేద విద్యార్థుల కు అందుబాటులో గ్రంథాలయం ఉండడం ఒక వరం అని చెప్పవచ్చు.గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అవకాశాలను తల్లిదండ్రులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.సెలవురోజులలో నేను గ్రంథాలయాధికారి కోరిక తో చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయానికి వెళ్ళి పద్యపఠనం పోటీలు,పఠననైపుణ్యపోటీలు, నిర్వహిస్తున్నాను.గ్రంథాలయాధికారి జనార్ధన్ కృషి అభినందనీయం.
ఎన్.వి.ఎస్.ఆచార్యులు

**తెలుగు ఉపాధ్యాయుడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పెదబోదుగల్ల**

### నైతిక విలువలపైనా అవగాహన



ఇక్కడ గ్రంథాలయంలో వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడంతోపాటు నీతికథలు, పద్యపఠనం పోటీలు, నైతిక విలువలకు సంబంధించిన అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారని తెలుసుకున్నాను. వెంటనే మా అమ్మాయిని గ్రంథాలయానికి వెళ్ళేఅలవాటు చేశాను.కానీ ఇప్పుడు మా అమ్మాయికి గ్రంథాలయానికి క్రమం తప్పకుండా తనంతటతానే వెళ్ళడం, పోటీలలో పాల్గొనడం మాకెంతో ఆనందంగా ఉంది

**జి.అమ్మాజీ**
**విద్యార్థిని తల్లి చినదొడ్డిగల్లు**

### గ్రంథాలయాన్ని వినియోగించుకుంటాను



తెలుగు, గణితం అంటే నాకు ఎంతో ఇష్టం. వారోత్సవాల సమయంలోనే కాక సెలవురోజులలో నేను గ్రంథాలయానికి వెళ్ళి సద్వినియోగం చేసుకుంటున్నారు. చిత్రలేఖనం, పాటలపోటీలు, ఆటలపోటీలు వంటివి ఇక్కడ మాకు నేర్పుతున్నారు. అందుకే నాకు గ్రంథాలయంపై ఆసక్తి పెరిగింది

**జి.పూజిత**
**,ఏడవతరగతి**

### పుస్తకాలే కాదు,, ఆటలూ ఆడిస్తారు..



నేను ఆరవతరగతి చదువుతున్నాను. ఇక్కడ గ్రంథాలయంలో నిర్వహించే కార్యక్రమాలుకు నేను క్రమం తప్పకుండా హాజరవుతున్నాను. మాకు పుస్తకాలు చదివించడమేకాకుండా ఆటలపోటీలు కూడా నిర్వహిస్తున్నారు.నాకు గ్రంథాలయంపై ఆసక్తి పెరిగింది.నేను గ్రంథాలయాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకుంటాను

**షేక్ వల్లీ ఆరవతరగతి**

## మినీ అంగన్వాడీ కేంద్రాలను

# మెయిన్ అంగన్వాడీలుగా మార్పుకు చర్యలు

### ఐ సి డి ఎస్ పి డి సూర్యలక్ష్మి

**పాడేరు, నవంబర్, 17, ప్రభాతవార్త**

మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చాలని అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ధర్నాపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలని ఈ నెల 16 వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా చేయడం జరిగింది.దీనిపై శ రాష్ట్ర స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మారుస్తామని చెప్పారని అల్లూరి సీతారామరాజు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి శ ఎస్. సూర్యలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వైభవంగా తాళ్లపాలెం గ్రామంలో

# అయ్యప్ప పడి పూజ...

**కశింకోట నవంబర్, 17, ప్రభాతవార్త**



మండలంలోని తాళ్లపాలెం గ్రామంలో రామాలయం ఆవరణంలో అయ్యప్ప శరణు గోషతో ఆదివారం రాత్రి మార్మోగింది. పూజ పెట్టిన రోమాల నూకరాజు అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం గురుస్వాములు కలగ సోమేశ్వరరావు, గొన్నబత్తుల గోవింద, ద్వారపురెడ్డి రవిలు మంత్రోచ్చారణ మధ్య సాగింది. ప్రత్యేక వేదికపై అయ్యప్ప, గణప తి, సుబ్రమణ్య ఉత్తవ మూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. పంచామృత అభిషేకం నిర్వహించి అర్చన, అష్టోత్తర శతనావలి జరిపారు. పదునెట్టాంబడిపి ప్రత్యేక పూజలను నిర్వహించిన గురుస్వామి అయ్యప్ప స్వాములచే కర్పూర హరతులను అందించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు చేసిన భజనలతో ఆప్రాంతం భక్తి గీతాలతో మారు మోగింది. అయ్యప్ప స్వాములకు,గ్రామస్థులు బిక్షను అందించారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, **CHELLURU PRASAD** S/O CHELLURU DHARMA RAO previously called CHULLUR PRASAD RAO R/O D.NO. 14-3-90, TILAK NAGAR, PALASA, SRIKAKULAM, AP now changed my name from CHULLUR PRASAD RAO to CHELLURU PRASAD Henceforth I will be called as **CHELLURU PRASAD** for all purposes.
(Ro.No.31372)

★ **I, MADDALA NIRMALA KUMARI** W/O KATAM RAJU, previously called KATAM NIRMALA KUMARI R/O D.NO. 58-19-49/4, JAI BHEEM STREET, BUTCHIRAJUPALEM, VIZAG, AP now changed my name from KATAM NIRMALA KUMARI to MADDALA NIRMALA KUMARI Henceforth I will be called as **MADDALA NIRMALA KUMARI** for all purposes.
(Ro.No.31374)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.









## రావివలసలో గ్రామదర్శిని కార్యక్రమం



గరుగుబిల్లి, నవంబరు 17 ప్రభాతవార్త :

గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న గ్రామదర్శిని కార్యక్రమాన్ని మండల పరిధిలోని రావివలస గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల బృందంతో పాటు ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్, గ్రా పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు, తదితరులు గ్రామంలోని ఆయా వీధులలో అధికారుల బృందంతో పాటు, ప్రజాప్రతినిధులు పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. అదేవిధంగా రక్షిత మంచినీటి పథకం పరిసరాలు పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం తనిఖీ చేశారు. అనంతరం ఎంపిటిసి సభ్యులు భరత్‌కెమార్ మాట్లాడుతూ గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శిశిభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన

శృంగవరపుకోట, నవంబరు 17 ప్రభాతవార్త



మండలంలోని భర్తాపురం శ్రీప్రసన్న వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం లోల్లకు చెందిన మానవతా హోమియో వైద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన వస్తుంది. ప్రతీ ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఎస్.కోట విజయనగరం, విశాఖ జిల్లాలోని పలు ప్రాంతాల్లో నుంచి బారీ సంఖ్యలో రోగులు వైద్య శిబిరానికి తరలి వస్తున్నారు. అదేవిధంగా ముఖ్యంగా మద్యం, ధూమపానం సేవించి వారికి కౌన్సెలింగ్ ఇవ్వడం అనంతరం మందులతో మాన్పించడం విశేషం. గత అయిదేళ్ళ నుంచి ఇక్కడ ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఇక వైద్య శిబిరం ఏర్పాట్లు అలాగే శిబిరానికి వచ్చిన రోగాలు కోసం మధ్యాహ్నం భోజనాల ఏర్పాటు ఆలయ కార్యనిర్వాహకులు జి.విష్ణు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు మూర్తి, ఎ.రామకృష్ణ, సిబ్బంది పలువురు సేవలకు పాల్గొన్నారు. మొత్తం మీద హోమియో వైద్య శిబిరానికి ప్రతి ఆదివారం విశేష స్పందన లభించింది.



## సూపర్‌సిక్స్ హామీలు విస్మరించారు.

రామభద్రపురం, నవంబరు 17 ప్రభాతవార్త :

గత ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెడితే అప్పటి ప్రతిపక్ష నాయకులు నోటికిచ్చినట్లు మాట్లాడారు. అది రిచిపోయారు కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలు విస్మరించి విద్యుత్ వినియోగదారులపై ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించడం చాలా దుర్మార్గమైన చర్యల దశలవారీగా రెండు కోట్లు మంది వినియోగదారుపైల వ్యవసాయ పంప్‌సెట్లు వ్యాపార సంస్థలకు నివాస గృహాలకు మీటర్లు బిగించడానికి హైకోర్టులో కేసులు వేశారు. స్మార్ట్ మీటర్లు బగిసే బద్దలు కొట్టడని ఈ అధికార పక్ష నాయకులు అనాడు పిలునిచ్చారు. నేడు అధికారంలోకి వచ్చిన తరువాత అది కనుమరుగైందిఇటువంటి విధానాలు కట్టిపెట్టాలి ఇది సరికాదు. ఆనాటి మాటలు ఏ విధంగా ఉన్నాయో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోండి గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లొంగిపోయిందని అందుకే స్మార్ట్ మీటర్లు బిగించడానికి అంగీకరించిందని ఈ అధికార పార్టీ నాయకులు ఆరోపించారు. మరి ఇప్పుడు ఎవరి వత్తిడితో ఈ స్మార్ట్ మీటర్ల బిగిస్తున్నారు. దీనికి సమాధానం చెప్పాలి ఆనాటి ఆదాని షిరిడిసాయి ఎలక్ట్రికల్స్ తదితర సంస్థలతో గత ప్రభుత్వం కుమ్మక్కై అవినీతికి పాల్పడ్డారన్నారు. మరి ఈ ఒప్పందాలను మీరు ఎందుకు వ్యతిరేకించలేదన్నారు. మీరు వీటిని ఎందుకు రద్దు చేయడం ఇప్పుడు మీరు ఈ ప్రజా వ్యతిరేక అవినీతి ఒప్పందాన్ని చట్టం చేసే అమలు చేయడం దుర్మార్గమం కాదా అన్యాయం కాదా కాబట్టి తోణం ఈ ప్రతిపాదనలు విరమించుకోవాలని ఉత్తరాంధ్ర సాధన సమితి కన్వీనర్ వేమిరెడ్డి లక్ష్మినాయుడు, ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారు.

## పవన్‌కల్యాణ్ సిద్దాంతాలను యువత ముందుకు నడవాలి

చీపురుపల్లి, నవంబరు 17 ప్రభాతవార్త



జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాన్ సిద్ధాంతాలు ఆశయాలతో యువత ముందకు నడవాలని ఆ పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్చి విసినిగిరి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో గుర్ల మండల కలవచర్ల గ్రామానికి చెందిన సుమారు యాభై కుటుంబాల వారు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ ప్రచార కార్యదర్శి కోట్ల కృష్ణ పార్టీలో చేరిన వారికి సాదరంగా ఆహ్వానించి కండువాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆశయాలకు సిద్దాంతాలకు లోబడి ఉప ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిజాయితీ పాలనకు నిదర్శంగా ప్రతీ కార్యకర్త పని చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేసుకుంటూ కూటమి నాయకులతో స్నేహభావంతో మెలుగుతూ పార్టీ సిద్దాంతాలను ముందుకు తీసుకెళ్ళాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జనసేన పార్టీ గుర్ల మండల పార్టీ అధ్యక్షుడు యడ్ల సంతోష్ సమక్షంలో గుర్ల మండల కలవచర్ల గ్రామనకి చెందిన వైఎస్సార్‌సిపి కార్యకర్తలు పల్లె సత్యనారాయణ, బెవర కూర్మారావు, వై.సంతోష్ సారధ్యంలో సుమారు 50 కుటుంబాలు వైఎస్సాఆర్‌సిపి పార్టీ వీడి జనసేన పార్టీలో చేరిన సందర్భంగా వారిని అభినందించారు. పార్టీ తరపున ప్రతి కార్యకర్తకు పార్టీ అండదండలు ఉంటాయని ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అట్టాడ కనకంనాయుడు, సారికి రామారావు, రెడ్డి రమణ, కెల్ల నూకరాజు, పాండు, చందక బాల, సిగడం రామచంద్రుడు, నేరేడుబిల్లి సూర్యనారాయణ, సత్యజి, జనసేన శంకర్ తదతరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు వన మహోత్సవ కార్యక్రమాలు వేదికగా నిలవాలి

గరివిడి, నవంబరు 17 ప్రభాతవార్త



వన మహోత్సవ కార్య క్రమాలు సామాజిక సంఘాలు సమైక్యతకు వేదికలుగా నిలవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్‌మల్లిక్ నాయుడు, గరివిడి మండల జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు కోరారు. స్థానిక చిన్న శ్రీనుతోటలో గరివిడి దేవాంగ సామాజికుల వన మహోత్సవ కార్యక్రమం ఉత్సాహ భరిత వాతావరణలో ఆనందదాయకంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రామమల్లిక్ నాయుడు, వాకాడ శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి కుటుంబాలు పిక్నిక్ వేదికగా కలవడం సంతోష వాతావరణానికి చిరునామాగా నిలుస్తుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పిక్నిక్‌లు జరుపుకుని ఉల్లాసంగా గడపడం ముదావహమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టీడీపీ అధ్యక్షుడు సారిపాక సురేష్, టీడీపీ నాయకులు తూట శ్రీను, అడపా సూర్యనారాయణ సహాయస్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడుప ఉప్పు శ్రీను, కొండపాలెం సర్పంచ పి.ప్రమీల, ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్, మాజీ రాష్ట్ర నీటిపారుదల కార్పొరేషన్ డైరెక్టర బమ్మిడి అప్పలస్వామి మాజీ డిసిసబి డైరెక్టర్ శివుకు కాంతారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాంగ సంఘ కుటుంబీకులు ఉల్లాసంగా చేసిన నీత్యాలు ఆహుతులను అలరించాయ. అనంతరం కేక్ కట్ చేసి కిమిడి దేవాంగ కుటుంబీకుల్లో ఉత్సాహం నింపారు. కాగా దేవాంగ సంఘ ప్రతినిధులు కిమిడి రామమల్లిక్ నాయుడుకి దుశ్శాలువతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## నారా రామ్మూర్తి నాయుడు మృతికి సంతాపం

రామభద్రపురం, నవంబరు 17 ప్రభాతవార్త



నారా రామ్మూర్తి నాయుడు మృతికి సంతానం బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయుడు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోదరులు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు గత కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో హైదరాబాద్‌లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శనివారం మధ్యాహ్నం ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. వారి మరణానికి చింతిస్తూ ఆదివారం బేబినాయన పలువురు టీడీపీ నాయకులు సంతాపం తెలిపారు.

## రామ్మూర్తినాయుడుకు ఘన నివాళులు అర్పించిన నాయకులు



గజపతినగరం,నవంబరు 17 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సోదరుడు, మాజీ ఎంఎల్ఎ నారా రామ్మూర్తినాయుడు మరణం పట్ల గజపతినగరం నియోజక వర్గ నాయకులు ఆదివారం నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామ్మూర్తినాయుడు చిత్రపటానికి పార్టీ నాయకులు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తండ్రి కొండపల్లి కొండలరావు, గంట్యాడ మండల కమిటి అధ్యక్షుడు కొండపల్లి భాస్కరనాయుడు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ డైరక్టర్ అల్లు విజయ్, సీనియర్ నాయకులు అర్జున మహేష్, రొంగలి కృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే గజపతినగరంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పివివి గోపాలరాజు రామ్మూర్తినాయుడు చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. కొద్ది సేపు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వైకుంఠం ప్రదీప్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు

## శ్రీశైలం మల్లన్నకు విన్నపాలు : మంత్రి

సాలూరు, నవంబరు 17 ప్రభాతవార్త



శ్రీశైలం మహాక్షేత్రంలో వెలిసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని రాష్ట్ర మహిళా శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కుటుంబ సమేతంగా దర్శనం చేసుకున్నారు. ఆదివారం అక్కడికి చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు వేద పండితులు పూర్ణ కలశంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు మంత్రికి అందజేశారు. ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలని కోరారు. అనంతరం భ్రహరాంబ అతిథి గృహంలో మంత్రి సంధ్యారాణికి గిరిజనులు వినతి పత్రాలు అందించారు. శ్రీశైలం పరిధిలో ఉనన చెందు గిరిజనుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## అగ్ని ప్రమాదంలో పెంకుటిల్లు దగ్ధం

మక్కువ, నవంబరు 17 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో కొవ్వాడ వెంకటరమణ పెంకుటిల్లు అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది. రోజులాగానే వెంకటరమణ వరలక్ష్మి వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయాన్ని పొలానికి వెళ్ళిపోయారు. పొలంకి వెళ్ళిన వారికి తమ ఇల్లు కాలిపోతుందని వార్త తెలిసింది. స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ అదుపులోకి రాకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను అదుపు చేశారు. వెంకటరమణ వరలక్ష్మి ఇంటి వద్దకు చేరేసరికి ఇంటలో ఉన్న సామాగ్రి అంతా ఖాళీ బూడిదైంది. ఇటీవలే రైతు వెంకటరమణ మొక్కజొన్న పంటను అమ్మగా మొక్కజొన్న అమ్మిన డబ్బులు శనివారం నాడు షావుకారు ఇవ్వగా మూడున్నర లక్షలు నగుదు, ఆరు తులాల బంగారం తమ ఇద్దరు పిల్లలు సర్టిఫికేట్లు బీరువలో దాచి ఉంచారన్నారు. ఇంతలో ప్రమాదం జరగడంతో నగదు బంగారు సర్టిఫికేట్లు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. పంట కోసం తెచ్చిన అప్పులు కూడా తీర్చలేదని ఇంతలోనే ఎలా జరిగిందని వెకంటరమణ వరలక్ష్మి దంపతులు ఓరు విలపిస్తున్నారు. ప్రమాదానికి గల కారణం విద్యుత్ షార్ట్ సరూ క్యూట వల్ల అయ్యిండోవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. 15 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని పంటల కోసం తెచ్చి అప్పులు కూడా ఇంకా తీరలేదని ఆమె రోదించారు. ఘటన స్థలానికి స్థానిక విఆర్‌వో పోలీస్ స్బిబ్బంది వచ్చి పరిశీలించారు.

## తప్పుడు ఓటర్ల జాబితా ప్రచురిస్తే చర్యలు తప్పవు

దత్తిరాజేరు, నవంబరు 17 ప్రభాతవార్త



సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబందించి తప్పుడు ఓటర్లు జాబితా విడుదల చేసిన అధికారులపై చర్యలు తపపవని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖాధికారులు ప్రజాప్రతినిధులు అడిగి ప్రశ్నలకు సమాధానాలు తెలిపారు. సాగునీటి ఎన్నికలకు సంబందించిన అధికారులు సర్వసభ్య సమావేవానికి రైల్వే హాజర్‌పై ఎంపిపి జడ్పీటీసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములేని రైతులకు ఓటు మక్కు కల ఇపంచి భూములున్న రైతులు పేర్లను పొందుటకు తొలగించారని ఇరిగేషన్ ఏఈని నిలదీశారు. కొన్ని గ్రామ పంచాయతీలో రైతులకు ఎరువులు సక్రమంగా అందలేదని వ్యవసాయ అధికారివారికి సర్పంచ ్లు తెలియజేశారు. మండలాఇకి 31 గోకులాలు పెడ్డలు దరఖాస్తులు వచ్చాయని వైద్యాధికారుతెలిపారు. ఉపాధిహామీపై మంజూరైన తారు రోడ్డు పనులు ప్రారంభించారని పిఆర్‌జెఈ అన్నారు. గ్రామంలో సర్పంచ్‌కు తెలియకుండా తీర్మానం చేస్తే కార్యదర్శిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి, ఎంపిడివో వై.వి.రాజేంద్రప్రసాద్, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## గరుగుబిల్లి అభివృద్ధి పనులు షూరూ

మెరకముడిదాం, నవంబరు 17 ప్రభాతవార్త :



మండలంలో గరుగుబిలి పంచాయతీ లో పలె పండుగలో భాగంగా ఉపాధి హామీ పథకంలో సిసి రోడ్లు డ్రైనేజి పనులు సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు ఆధ్వర్యంలో మ్మురంగా సాగుతున్నాయి. గ్రామానికి 14 లక్షల ఈ అభివృద్ధిపనులకు మంజూరయ్యాయి. ఈ 14 లక్షలు ఎస్సీ వీధికి ఐదు లక్షల, గొల్లవీధికి తొమ్మిది లక్షలు అంచనా విలువతో పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈ అభివృద్ధి పనులు చేపడుతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీవారి దేవాలయ నిర్మాణం ఆద్భుతం పోటెత్తుతున్న వేలాది మంది భక్తులు

శృంగవరపుకోట, నవంబరు 17 ప్రభాతవార్త



తిరుమల తిరుపతి ఏడు కొండలపై వెలిసిన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని మరిపించేలా మరో శ్రీవారి దేవాలయాన్ని విజయనగరం జిల్లా గంట్యాడ మండలం ఎగువ కొండపర్తి ప్రాంతంలోని ఎత్తయిన కొండ ప్రాంతంలో నిర్మించారు. ఈ దేవాలయాన్ని వైకుంఠగిరి అనే పేరుతో కూడా భక్తులు పిలుస్తుండటం విశేషం చుట్టూ ఎత్తయిన కొండలు, పచ్చని చెట్లు ఆహ్లాదకరమైన వాతావరణంలో కొండపైన శ్రీవారి దేవాలయాన్ని నిర్మించారు. అంతేకాకుండా దేవాలయం వెనుక నుంచి కొండ ప్రాంతం కిందన చూస్తే తాటిపూడి గొస్తనీ నది దర్శనమిస్తుంది. దీంతో శ్రీవారి దేవాలయం ఇటు భక్తులకు అటు పర్యాటకులకు ఆకర్షణీయంగా కనుల విందుగా మారింది. ఇక నిత్యం ప్రతీ రోజు వైకంఠగిరిలో శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా వివిధ వాహనాలపై తరలి వెళుతున్నట్లు తెలుస్తోంది. ఎస్.కోట నుంచి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో వైకుంంఠగిరి దేవాలయం ఉంది ఏదిఏమైనా కొండ ప్రాంతంలో నిర్మించిన వైకుంఠ గిరి శ్రీవారి ఆలయం ఆద్భుతమని చెప్పవచ్చు.

## నారా రామ్మూర్తినాయుడుకు నివాళులు అర్పించిన బంగార్రాజు

నెల్లిమర్ల,నవంబరు 17 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు. మాజీ ఎంఎల్ఎ నారా రామ్మూర్తినాయుడు మృతి తీరని లోటు అని ఎపి మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. రామ్మూర్తినాయుడు మరణించిన దృష్ట్యా స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం సంతాప కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రామ్మూర్తినాయుడు చిత్ర పటానికి మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రామ్మూర్తినాయుడు మరణం అందర్ని కలచి వేసిందని, దిగ్భ్రాంతిని కలిగించిందని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజుతో పాటు టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ నాయకులు పంచాది సూరినాయుడు, గురాన అసిరినాయుడు, పోతల రాజప్పన్న, లెంక సన్యాసిరావు, కాళ్ల రాజశేఖర్, బయిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, వానపల్లి వీరభద్రరావు, రాజగిరి వాసు, ముడిమంచి లక్ష్మణరావు, మజ్జి ఆదినారాయణ, పంచాది కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుషిణి భూ ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలి

నెల్లిమర్ల,నవంబరు 17 ప్రభాతవార్త

మండలంలోని గుషిణి గ్రామ పరిధిలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని బోర్లు తవ్వుకుని సాగుచేసుకుంటున్న అక్రమార్కులపై చర్యలు చేపట్టాలని ఆ గ్రామానికి చెందిన దళితుడు కనిగిరి శ్రీనివాసరావు డిమాండ్‌చేశారు. ఈ మేరకు నెల్లిమర్ల తహసీల్దార్‌కు లిఖిత పూర్వక పిర్యాదు అందజేసినట్లు ఆయన తెలిపారు ఆ గ్రామ పరిధిలోని సర్వే నం.65,80/1, 79/2 ప్రాంతాల్లో ఆక్రమణలకు పాల్పడ్డారని ఆయన వివరించారు. అక్రమంగా , అనుమతులు లేకుండా బోర్లు తవ్వి వాల్టా చట్టానికి తూట్లు పొడిచారని ఆయన తెలిపారు. అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టాలని శ్రీనివాసరావు కోరారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## 18 మంది జూదరులపై కేసు నమోదు



నెల్లిమర్ల,నవంబరు 17 ప్రభాతవార్త

నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని కొండపేట , మండలంలోని ఒమ్మి ప్రాంతాల్లో పేకాట శిబిరాలపై నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్‌తో పాటు సిబ్బంది దాడులుచేసి జూదరులను అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.కొండపేటలో 11 మంది వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద ఉన్న 5010రూపాయిలను స్వాధీనం చేసుకున్నారు అలాగే ఒమ్మిలో 7 గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుంచి 4050 రూపాయిలను స్వాదీనంచేసుకున్నట్లు ఎస్ఐ గణేష్ వివరించారు. వారిపై కేసులును నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఏ ప్రాంతంలలోనై జూదం ఆడితే తమకు రహస్యంగా 9121109444 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలనుగోప్యంగా ఉంచుతామని గణేష్ స్పష్టం చేశారు.



## పుస్తకాలు చదివే అలవాటు చేయాలి

గరుగుబిల్లి, నవంబరు 17 ప్రభాతవార్త :

పుస్తకాలు చదివే అలవాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి.పారినాయుడు తెలిపారు. గరుగుబిల్లి మండలం తోటపల్లిలో జట్టు ట్రస్టు కార్యాలయంలో గల శ్రీ గరిమళ్ల నారాయణ స్మారఖ గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పారినాయుడు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని ఎంత చదివితే అంత జ్ఞాన సముపార్జన చేయగలమని విజ్ఞానంతోనే సమాజం వికసిస్తుందని ప్రతి గ్రామంలో ప్రతి పాఠశాలలో పఠనాశకి పెంచేందుకు గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ విధానాలు తెలిపి వివిధ పుస్తకాలను పంపిణీ ఏశారు. గ్రంథాలయాల పాఠశాలల్లో బడి తోట నిర్వహిస్తున్న ఉత్తమ కార్యకర్తలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ విధానాలు తెలిపి వివిధ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విస్తీరణలో ప్రకృతి వ్యవసాయ సాహిత్యం బాగా ఉపయోగపడుతుందని ఎన్ఎఫ్ఎ తిరుపతిరావు అన్నారు. ప్రకృతి వ్యవసాయ గ్రంతాలయాన్ని చూసే బాగ్యం కలిగిందని ఎన్ఎఫ్ఎ శారద తెలిపారు. పారినాయుడు ఇచ్చిన పుస్తకాల ద్వారానే వ్యవసాయం పట్ల అవగాహన పొందగలిగానని ఎన్ఎఫ్ఎ అన్నపూర్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎ మునలినాయుడు, మాస్టర్ ట్రైనర్లు ఇతర సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామూర్తి నాయుడుకి ఘన నివాళి



గజపతినగరం, నవంబరు 17 ప్రభాతవార్త :

గజపతినగరం పార్టీ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర టిడిపి కార్యదర్శి పి.వి.వి గోపాలరాజు ఆధ్వర్యంలో నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొద్దిసేపు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వైకుంతం, ప్రదీప్ కుమార్ నాయుకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా రజక సంఘం సమావేశం 19న

నెల్లిమర్ల,నవంబరు 17 ప్రభాతవార్త



విజయనగరం, పార్వతీపురం మన్యం ఉమ్మడి జిల్లాల రజక సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం ఈ నెల 19న మంగళవారం ఉదయం పది గంటలకు విజయనగరంలోని ఘోషా ఆసుపత్రి జంక్షన్‌లో గల ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుందని, ఈ సమావేశానికి రెండు జిల్లాలకు చెందిన అసోసియేషన్ ప్రతినిధులు తప్పని సరిగా హాజరు కావాలని సంఘం అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆల్ ఇండియా టాలెంట్ టెస్ట్‌లో స్టేట్ 16వ ర్యాంకు

మెరకముడిదాం, నవంబరు 17 ప్రభాతవార్త

మండలంలో గాదెల మర్రివలస గ్రామానికి చెందిన ఐదోతరగతి చదువుతున్న చల్ల ప్రేమ్‌కుమార్ ఆల్ ఇండియా ఎలెంట్స్ ఎంకరైజెమెంటు టాలెంట్ టెస్టులో రాష్ట్రస్థాయిలో 16వ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. ఇండియాలో 2605 ర్యాంకు, జోన్లల్లో 425 ర్యాంకు, రాష్ట్రస్థాయలో 16వ ర్యాంకు కైవసం చేసుకోవడంతో గ్రామస్తులు మండల ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. ప్రే9మ్‌కుమార్ తండ్రి చల్ల చిన్నప్పులనాయుడు వ్యాపార రంగంలో రాజకీయరంగంలో ఉన్నారు.

## ప్రభుత్వ వాగ్దానాల కోసం ప్రజలు వెయిటింగ్ : వేణు

సాలూరు, నవంబరు 17 ప్రభాతవార్త



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలనీన అమలు ఏయాలని లేకుంటే భవష్యత్‌లో అందరిని కలుపుకుని పోరాటాలకు సిద్ద పడతామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్.వేణు హెచ్చరించారు. ఆదివారం సిపిఎం రెండవ మహాసభ కామ్రేడ్ సింహాద్రి ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా వేణు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రబుత్వం ఉపాధినిచ్చే నిర్ణయాలు చేయడం లేదని అలాగే మూసివేసిన ఫ్యాక్టరీలను మన్యం జిల్లాలో వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సంక్షేమ పథకాలు ముసుగులో ప్రజలకు ప్రాథమిక అవసరాలైన విద్య, వైద్యం, మౌళిక సదుపాయాలు కల్పించే పరిస్థితి ఉందని అలాగే అనేక విషయాలపై మాట్లాడారు. ప్రభుత్వం హామీలు నెరవేర్చుకుంటే భవిష్యత్‌లో ప్రజలకు కలుసుకుని పోరాడుతామని హెచ్చరించారు. కన్వీనర్ ఎన్.వైనాయుడు, శ్రీనేఇవాస్, శంకర్, ఇందు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నెలాఖరు నాటికి ఇంటింటి కుళాయిలు

### జనరల్ బాడీలో స్పష్టం చేసిన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి

గజపతినగరం,నవంబరు 17 ప్రభాతవార్త



వచ్చే ఏడాది మార్చి నెలాఖరు నాటికి ఇంటింటి కుళాయిల ఏర్పాటు కార్యక్రమం పూర్తి చేయనున్నట్లు ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజినీరింగ్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల పనితీరును సమావేశంలో వివరించారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలోభాగంగా మండలంలో ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు గాను 21.34 కోట్లు నిధులుమంజూరు అయ్యాయని అన్నారు. ఈ మేరకు టెండర్లు కూడా ఆహ్వానించినట్లు చెప్పారు. ఈ పనులు వచ్చే ఏడాది మార్చి మాసాంతం నాటికి పూర్తి అవుతాయని ఆయనతెలిపారు. ట్రాన్స్ కో శాఖ పనితీరును ఆ శాఖ లైన్ ఇనస్పెక్టర్ రామునాయుడు వివరిస్తుండగా, మధుపాడ సర్పంచ్ కె.పైడిపునాయుడు అడ్డు తగిలి విద్యుత్ సమస్యలపై అనేక పర్యాయాలు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చినా పరిష్కారం లభించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కొత్తగ బాధ్యతలు చేపట్టానని, ఇకపై సమస్యలు లేకుండా కృషిచేస్తానని రామునాయుడు హామీ ఇవ్వడంతో సర్పంచ్ పైడినాయుడు శాంతించారు. వ్యవసాయ శాఖ పనితీరును వ్యవసాయ శాఖ అధికారిణి ధనలక్ష్మి వివరిస్తున్న సమయంలో జెడ్‌పిటిసి గార తవుడు కలుగ జేసుకుని ఆర్‌బికే కేంద్రాల్లో ఎరువులు, విత్తనాలు అందుబాటులో లేవని, దీని వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. డిమాండ్ తక్కువ దృష్ట్యా గజపతినగరం కేంద్రంలో మాత్రమే అందుబాటులో ఉంచామని వివరించారు. అలాగే సబ్సిడీపై పశువుల షెడ్‌ల నిర్మాణాల కోసం సర్పంచ్ సంగమయ్య ఆ శాఖ అదికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో డయేరియా ప్రబలకుండా పంచాయతీ అధికారులు, వైద్య అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక, జెడ్‌పిటిసి గార తవుడు సూచించారు. రామన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా తొలగింపు పై కొద్ది సేపు సమావేశంలో ఆ గ్రామ సర్పంచ్ అరుణ, మదుపాడ సర్పంచ్ పైడిపునాయుడు ల మధ్య వాగ్వాదం జరిగింది. ఇంతలో జడ్‌పిటిసి గార తవుడు కలుగుజేసుకుని సభలో తహసీల్దార్ లేనందువల్ల సదరు ఆయా సర్టిఫికేట్‌లు సక్రమమా? అక్రమమా? అనేది చర్చ అనవసరమని తేల్చి చెప్పడంతో ఇరువురు శాంతించారు. అలాగే పలు శాఖల పనితీరును సభలోసమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు కర్రి శ్రీదేవి, గెద్ద దమయంతి, ఎంపీడీఓ బి.కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## టీడీపీ నేతల దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు

### మంచినీళ్లపేటలో జెట్టీ నిర్మాణ పనుల్లో కూలీ చెల్లింపు విషయమై పిలిచి ఘర్షణలకు దిగిన టీడీపీ నాయకులు -వైఎస్సార్సీపీ వర్గీయులపై మూకుమ్మడి దాడి -పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు



ప్రభాతవార్త, కాశీబుగ్గ

పలాస నియోజకవర్గం, వజ్రపుకొత్తూరు మండలం మంచి నీళ్లపేటలో టీడీపీ నేతలు వైఎస్సార్సీపీ వర్గీయులపై దాష్టీకానికి తెగబడిన విషయం తెలిసిందే. ఈ ఘర్షణలో ఇద్దరు మహిళలు, మరో యువకుడిని అనవసరం చితకబాదడంతో వారు పలాస ప్రభుత్వాస్పత్రిలో చేరారు. గ్రామానికి సంబంధించిన డబ్బుల ఖర్చులు, జమ వివరాలపై శనివారం గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వైఎస్సార్సీపీ కార్యకర్త గూడేం చిన్నారావు సమా వేశానికి రావాలని టీడీపీ నేతలు కబురు పంపారు దీంతో.. చిన్నారావుతో పాటు ఆయన మేనత్తలు రట్టి లక్ష్మమ్మ, కదిరి నీలమ్మ కూడా వెళ్లారు. అసలు విషయం పక్కన పెట్టి టీడీపీ నేతలంతా కదిరి నీలమ్మ, లక్ష్మమ్మ, చిన్నా రావులపై దాడి చేశారు. నిజానికి.. 2023లో మంచినీళ్లపేట పర్యటనకు వచ్చిన గౌతు శిరీషను నిలదీశారనే కక్షతో వారిపై కక్ష పెట్టుకుని దాడులకుతెగబడ్డారని బాధితులు తెలిపారు. గాయపడిన వారు పలాస ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిని ఈరోజు పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించారు.

## బ్రాహ్మణుల ఐక్యత చాటండి

ఆముదాలవలస, నవంబర్ 17 ప్రభాతవార్త



సమాజం సంతోషంగా శాంతియతంగా ఉన్నప్పుడే సమాజ పురోగమనం, శ్రేయస్సు అభివృద్ధి సాధ్యమవుతుందని ఏపీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పౌర సమాజం సంతోషంగా ఉండాలంటే సమాజంలో వివిధ వర్గాలు సంతోషంగా ఉండాలన్నారు. ఆదివారం పట్టణంలో వేద గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన భోజన కార్యక్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మిన్ అంటే ఆలోచనలో విశాలమైన తెలివైన జీవనోపాధిలో నీతి, మతం, వ్యక్తిత్వంలో చమత్కారం, సాహసం. నాణ్యతలో నిజాయితీ మానవత్వం, పాత్రలో నమ్రత, నైతికత, పనితీరులో ఆవిష్కరణ, పరిశ్రమ, అభిరుచిలో కొత్తదనం వంటివి అంతర్భాగంగా నిలుస్తాయన్నారు. బ్రాహ్మణ విద్యార్థి, యువత, పురోహితులు మహిళలు సంక్షేమం కోసం గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ ద్వారా చిత్తశుద్ధితో సేవలు అందించడం జరిగిందన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో బ్రాహ్మణ యువత ముందు వరుసలో నిలవాలని సీతారాం ఆకాంక్షించారు. నియోజకవర్గంలో ఉన్న బ్రాహ్మణ కుల అభివృద్ధిలో ముఖ్య భాగస్వామిగా ఉంటూ బ్రాహ్మణ ఐక్యత చాటాలని ఆయన కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు రాజేష్ పంతులు, ప్రధాన కార్యదర్శి రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందపురంలో ఘనంగా రెయ్యమ్మతల్లి ఉత్సవాలు



సంతబొమ్మాళి, నవంబర్ 17 ప్రభాతవార్త

మండలంలోని గోవిందపురంలో రెయ్యమ్మ తల్లి ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ఈ అమ్మతల్లి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలను సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఉత్సవాలకు సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, టెక్కలి మండలాలతో పాటు ఒడిస్సా రాష్ట్రం నుంచి వేలాది మంది భక్తులు తరలి వస్తారు. మంగళవారం చివరి రోజున పెద్దఎత్తున అమ్మవారి ఘటాలతో తిరువీధి కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహక కమిటీ అధ్యక్షులు రెయ్యి ప్రసాదరావు తెలిపారు. ఈ ఉత్సవాలు సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

## శ్రీవరసిద్ధి వినాయక మిత్ర మండలి సామూహిక వన సమారాధన

కొత్తూరు, నవంబర్ 17 ప్రభాతవార్త



మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరుకు ఆనుకుని ఉన్న నేతాజీ నగర్ కాలనీకి చెందిన శ్రీవరసిద్ధి వినాయక మిత్ర మండలి ఆదివారం కార్తీక సోమవారం సందర్భంగా పులిపుట్టి గ్రామంలో దరిలో గల జీడితోటల్లో సామూహిక సమారాధన (సహపంక్తి వన భోజనం) కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నా పెద్దా అనే తేడా వయసుతో నిమిత్తం లేకుండా కార్యక్రమంలో భాగస్వాములైన కుటుంబాలన్నీ ఉత్సాహంగా పాల్గొంటూ ఆట పాటలతో గడిపారు. పలు రకాల ఆటల్లో గెలపొందిన విజేతలకు కమిటీ సభ్యులు సామూహిక సమారాధన నిర్వాహకులు బహుమతులు అందజేశారు. సామూహిక సమారాధనలో పాల్గొన్న వారంతా కొత్త అనుభూతిని పొందినట్లు తెలియజేశారు. ధనిక పేద అనే తేడా లేకుండా మానవ విలువలు తెలుసుకోగలిగామని పలువురు చెప్పడం విశేషం. అలాగే గత రెండేళ్లుగా నేతాజీ నగర్ కాలనీకి చెందిన రెండు వీధుల్లో నివశిస్తున్న కుటుంబాలన్నీ ఘనంగా వినాయక నవరాత్రులు చేపట్టారు. ఈ రెండు వీధుల్లో నివశిస్తున్న కుటుంబాలకు ఏ రకమైన సమస్య గాని, కష్టం గాని వచిచనా ఐకమత్యంతో ఉంటూ ఉమ్మడిగా కలసికట్టుగా సమస్య పరిష్కారానికి కృషి చేయడానికి నిర్ణయించినట్లు కమిటీ సభయులు తెలిపారు. కలసికట్టుగా ఐకమత్యంతో ఉన్నామని తెలిపేందుకు నిదర్శనంగా ఈ యేడాది కార్తీకమాసం సందర్భంగా రెండు వీధుల్లో ఉన్న కుటుంబాలన్నీ శ్రీవరసిద్ధి వినాయక మిత్ర మండలిగా నామకరణం చేసుకుంటూ ఈ సామూహిక సమారాధన (సహపంక్తి వన భోజనం) కార్యక్రమంతో నాంది పలికినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నిర్వాహకులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు బలి కాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

కొత్తూరు, నవంబర్ 17 ప్రభాతవార్త



ఇటీవల కాలంలో సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మోసగాళ్లకు బలి కాకుండా అప్రమత్తంగా ఉండాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్‌లు చింతాడ ప్రసాద్, ఎంఎ అహ్మద్‌లు సంయుక్తంగా ప్రజలకు పిలుపునిచా్చరు. ఆదివారం మండలంలోని సిరుసువాడ గ్రామంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో వీరిరువురూ మాట్లాడుతూ సైబర్ మోసాలు పలు రకాలుగా జరుగుతున్నాయన్నారు. కావున వ్యక్తిగత సమాచారం, ఆధార్ వివరాలు, బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపి నెంబర్లు తెలియని వ్యక్తులకు ఇవ్వరాదన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలు గురించి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడుపుతున్నారని అతివేగం చాలా ప్రమాదకరమని కొత్తూరు సీఐ ప్రసాద్ గ్రామస్తులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా మైనర్లు ఎటువంటి పత్రాలు లేకుండా వాహనాలు నడపరాని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడితే వారితో పాటు తల్లిదండ్రులపై కూడా కేసులు తప్పవని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. వీటితో పాటు విలువైన వస్తువులు పట్ల ముందస్తు జాగ్రత్తలు అవసరమని ఆయన తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో కొత్తూరు సీఐ చింతాడ ప్రసాద్ ఎంఎ అహ్మద్‌తో పాటు సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కంచిలి ఎస్సైగా పారినాయుడు

కంచిలి, నవంబర్ 17 ప్రభాతవార్త

కంచిలి ఎస్సైగా పి.పారినాయుడు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్సై జి.రాజేష్ బదిలీపై శ్రీకాకుళం విఆర్‌కు వెళ్లిపోవడంతో పారినాయుడు ఆదివారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఈయనకు స్థానిక దేశంపార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

## తూర్పు తీరంలో ప్రఖ్యాత చరిత్ర శ్రీముఖలింగం సొంతం

### కళింగపట్నం, పారాదీప్ సముద్రతీరం నుంచి బాలి ద్వీపానికి జైత్రయాత్ర -ఈస్ట్ ఇండియా కంపెనీ రాకతో ఓడరేవు ద్వారా కనుమరుగైన వర్తక వాణిజ్యం -బాలియాత్ర ద్వారా శ్రీముఖలింగం విశిష్టతను చాటాలి : మాజీ స్పీకర్ జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు తమ్మినేని సీతారాం

ప్రభాతవార్త-ఆముదాలవలస



ఈస్ట్ ఇండియా కంపెనీ అసంబద్ధ నిర్ణయం కారణంగా వంశధార తీరంలో గల శ్రీముఖలింగం వద్ద ఏళ్లుగా నిలిచిపోయిన బాలి యాత్రను పునరుద్దరించడం చారిత్రక నిర్ణయమని మాజీ స్పీకర్ మరియు వైసీపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆదివారం శ్రీముఖలింగంలో కనుల పండుగగా ప్రారంభమైన బాలీ యాత్రలో ఆయన కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. బాలియాత్ర యొక్క విశిష్టతను భవిష్యత్తు తరాలకు చాటి చెప్పేలా నిర్వహించేందుకు నిర్వాహకులు ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. ముందుగా శ్రీముఖలింగేశ్వరుడిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు జరుపుకున్న అనంతరం, వంశధార నది తీరంలో తెప్పోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ శ్రీముఖలింగానికి విశిష్టమైన చరిత్ర ఉందన్నారు. తూర్పు గాంగులు ఏళ్ల పాటు శ్రీముఖలింగాన్ని రాజధానిగా చేసుకుని పరిపాలించారన్నారు. మహానది నుంచి గోదావరి తీరం వరకు విస్తరించి ఉన్న కళింగ రాజ్యానికి, శ్రీముఖలింగం కీలకంగా నిలిచిందన్నారు. ఒరియా గజపతిలు, విజయనగర రాజులు తమ పరిపాలన కాలంలో శ్రీముఖలింగాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. తూర్పు గాంగుల కాలంలో నిర్మితమైన ముఖలింగేశ్వర ఆలయం చారిత్రక ప్రసస్తి గాంచిందన్నారు. తూర్పున బంగాళాఖాతంలో గల పారాదీప్, కళింగపట్నం ఓడరేవుల నుంచి సముద్ర మార్గం గుండా అగ్నేయాసియా దేశం అయిన ఇండోనేషియాలో గల బాలి ద్వీపానికి వర్తక, వాణిజ్య కార్యకలాపాలు సాగేవన్నారు. వ్యాపార కార్యకలాపాలు విజయవంతమయ్యేలా శ్రీముఖలింగేశ్వరునికి, వంశధార తీరంలో వివిధ ఘాట్‌లలో ప్రత్యేక పూజలు జరిపి తెప్పోత్సవాలు నిర్వహించడం ఈ ప్రాంత ఆచారంగా ఉండేదని అన్నారు. ఈస్టిండియా పరిపాలన కాలంలో బాలియాత్ర నిలిచిపోయిందన్నారు. అటువంటి చారిత్రక ప్రసక్తి గల బాలీ యాత్రను పునరుద్దరించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పేడాడ తిలక్, నరసింగరావు, రమణి, మనీ, భక్తులు పాల్గొన్నారు.

## సీతంపేట మన్యంలో పర్యాటకుల సందడి

సీతంపేట, నవంబర్ 17 ప్రభాతవార్త



కార్తీకమాసం దృష్టిలో పెట్టుకుని సీతంపేట మన్యంలో పర్యాటకులు సందడి నెలకొంది. ఆడలి యు పాయింట్, ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్, మెట్టుగూడ జలపాతం వద్ద పర్యాటకులు పోటెత్తారు. బోట్ షికార్, హ్యాంగింగ్ బ్రిడ్జ్ చిన్నపిల్లలకు వినోదాలు ఇచ్చే ట్రైన్లు కలిగి ఉండడంతో పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు

సీతంపేట, నవంబర్ 17 ప్రభాతవార్త



మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీతంపేట ఎస్సై అమ్మన్నారావు స్పష్టం చేశారు. ఆదివారం కితాలపాడు సెంటర్‌లో ద్విచక్ర వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వీటిని నివారించడానికి ఇప్పటికే వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మైనర్లుకు వాహనాలు ఇచ్చిన వారిపై చర్యలు తప్పవన్నారు.

## వీఆర్‌ఏల పని భారం తగ్గించాలి

సీతంపేట, నవంబర్ 17 ప్రభాతవార్త

రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మంగళగిరిలో ఉన్న సిసిఎల్‌ఏ కార్యాలయం ఎదుట ధర్నాకు వీఆర్‌ఏలు సిద్దపడుతున్నారు. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లకు పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. ప్రధానంగా వీఆర్‌ఏల పని భారం తగ్గించాలని, ఖాళీగా ఉన్న వీఆర్‌ఏ పోస్టులు భర్తీ చేయాలని, అర్హత ఉన్న వీఆర్‌ఏలకు రికార్డ్ అసిస్టెంట్‌లుగా అడెండర్‌లాగా, డ్రైవర్లుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్నా చేపట్టడానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే సీతంపేట మండల వీఆర్‌ఏలు మంగళగిరి ధర్నాకు పయనమైనట్లు సమాచారం ఉండడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

## కుదమ తిరుమలరావు మాస్టారుకు ఎంఈఓలు ప్రశంసలు

కొత్తూరు, నవంబర్ 17 ప్రభాతవార్త



విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తూ పాఠశాల ప్రగతికి కృషి చేస్తూ, అదనపు సమయాల్లో విద్యా, సామాజిక, సాహిత్య కళా, సేవా రంగాల్లో గణనీయమైన సేవలు అందిస్తున్న కుదమ తిరుమలరావును మండల విద్యాశాఖాధికారులు చందక గోవింద, నిమ్మల శ్రీనివాసరావులు ప్రశంసించారు. ఆదివారం మండల రీసోర్స్ సెంటర్‌లో తిరుమలరావుకు అభినందనలు తెలిపిన సందర్భంగా వారి సేవలను కొనియాడారు. మండల విద్యాశాఖాధికారి చందక గోవింద మాట్లాడుతూ తిరుమలరావు సందర్భోచితంగా గిడుగు, గురజాడ, సర్వేపల్లి, నెహ్రూ జయంతి మరియు విజయనగరం ఉత్సవాల్లో స్వీయ కవితా గీతాలతో పలు సత్కారాలు పురస్కారాలు పొంది మనందరికీ గర్వకారణంగా నిలుస్తున్నారని కొనియాడారు. మండల విద్యాశాఖాధికారి నిమ్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరుమలరావు జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందడంతో పాటు తోటి ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయమయ్యేలా తన కృషిని కొనసాగిస్తున్నారని అభినందించారు. ఎంఆర్‌సి ఉద్యోగులు కొల్ల రాజేష్, పప్పల ఐశ్వర్య, పసుపురెడ్డి స్వప్న, కలగాటి అప్పలనాయుడు, క్లస్టర్ రీసోర్స్ మొబైల్ టీచర్లు అగతముడి గోవిందరావు, గులుమూరు శంకరరావు, పొత్రకండ నాగభూషణరావు, అల్లక హిమబిందు, నగిరికటకం వెంకటరావు, నిమ్మక రామారావు, పెయ్యల సుజాత, చీర సంతోషి పాల్గొన్నారు.

## జిల్లాలో 402 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

కోటబొమ్మాళి, నవంబర్ 17 ప్రభాతవార్త



ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన వరి పంటను విక్రయించేందుకు జిల్లాలో 402 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని సివిల్ సప్లయ్ డీఎం కె.శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ జేడీ త్రినాధరావులు అన్నారు. ఆదివారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయం వద్ద మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్‌లో 3,60,000 ఎకరాల్లో 2,90,000 మంది రైతులు వరి సాగు చేశారని, వీటి ద్వారా 4,90,000 క్వింటాళ్ల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 80 కేజీల ధాన్యం బస్తాను రూ.1849లు గిట్టుబాటు ధర కల్పించామన్నారు. అయితే రైతులు ధాన్యం మార్చిన తర్వాత ఆరబెట్టి మిల్లులకు తీసుకు వెళ్లాలని, మిల్లర్లు కూడా ధాన్యం కొనుగోలు చేసిన 15 రోజుల్లో మిల్లింగ్ చేసి ఎఫ్‌సికి పంపించాలన్నారు. గతంలో కాకుండా గోని సంచులు, రవాణా చార్జీలు రైతులు భరించుకోవాలని, రైతులకు నచ్చిన రైస్‌మిల్లుకు తమ ధాన్యం తీసుకు వెళ్లవచ్చాన్నారు. ధాన్యం మిల్లుకు తీసుకు వెళ్లిన ఆరు గంటల్లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే 48 గంటల్లో మీ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ ఎం.కృష్ణమూర్తి, డిఎస్‌ఓ జి.సూర్యప్రకాశరావు, డీసీఓ నగేష్, డీసీసీబీ సీఈఓ వరప్రసాద్, జీఎం జగదీష్, బీఆర్, బి.మురళీకృష్ణ, దేశం నేతలు బోయిన రమేష్, కర్రి అప్పారావు, నంబాళ శ్రీనివాసరావు, పట్ట సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.



కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం గ్రామ పంచాయతీ చిన్న శ్రీరాంపురం గ్రామంలో సీసీ రోడ్డు వేయడం జరిగింది. నరసింహ ప్రసాద్, శ్రీధర్, ఈశ్వరరావు, కామేష్, కుల రాజు బుజ్జి, లజపతి సురేష్ పెద్దలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి

# శ్రీకాకుళం వార్త



## గరం గరంగా మండల సర్వసభ్య సమావేశం

వీరఘట్టం, నవంబర్ 17 ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దమలపాటి వెంకటరమణ నాయుడు అధ్యక్షతన ఆదివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం గరం గరంగా జరిగింది. అయితే ఉదయం జరగవల్సిన సమావేశాన్ని మధ్యాహ్నానికి వాయిదా వేశారు. ఈ సమావేశం కూడా మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కావల్సిన మండల సర్వసభ్య సమావేశం సభ్యుల కోరం లేకపోవడంతో ఆలస్యంగా 3.20 నిమిషాలకు సమావేశం ప్రారంభమైంది. మండల వ్యవసాయ శాఖకు సంబంధించి వ్యవసాయాధికారి జక్కు సౌజన్య మాట్లాడుతుండగా తూడి గ్రామ సర్పంచ్ కె.వెంకటరమణ అడ్డు తగులుతూ గత ఏడాది ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తూడి రైతు భరోసా కేంద్రంలో ఒక్క ట్రక్ షీట్ కూడా కోయలేదని, మా గ్రామ రైతు భరోసా కేంద్రంలో దశమంతపురం, నర్సిపురం తదితర గ్రామాలకు చెందిన రైతులు వద్ద నుంచి ధాన్యం కొనుగోలుకు ట్రక్ సీట్లు అయ్యేవని ఆయన అన్నారు. అంతేకాకుండా ట్రేడర్స్ వలన ఒక గింజ కూడా కొనుగోలు చేయలేదని ఇప్పుడు ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. గ్రామీణ నీటి సరఫరా విభాగానికి సంబంధించి ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ డి.కావ్యశ్రీ మాట్లాడుతుండగా నీలానగరం సర్పంచ్ వావిలపల్లి పురుషోత్తంనాయుడు అడ్డు తగిలి గ్రామంలో 50 శాతం మందికి తాగునీరు అందడం లేదని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. చలివేంద్రి ఎంపీటీసీ పోరెడ్డి వెంకట్‌నాయుడు మాట్లాడుతూ గ్రామంలో లక్షలాది రూపాయలు వెచ్చించి రక్షిత మంచినీటి పథకం నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ పైపైలైన్లు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించగా గతంలో జలజీవన్ మిషన్ కింద మండలానికి 121 పనులు మంజూరయ్యాయని అందులో భాగంగా 53 పనుల వరకు వివిధ స్థాయిల్లో ఉన్నాయని ఎక్కడైతే పనులు ప్రారంభించలేదో అక్కడ అవి నిలుపుదల చేసినట్లు ఆమె వివరణ ఇచ్చారు. ఎంపీడీఓ బి.వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జంపు కన్నతల్లి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన కళింగ భారత సాంప్రదాయమైన బాలియాత్ర ప్రారంభం

జలుమూరు, నవంబర్ 17 ప్రభాతవార్త



జలుమూరు మండలం శ్రీముఖలింగం గ్రామంలో ప్రాచీన కళింగ భారత సంప్రదాయమైన బాలియాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ యాత్ర ప్రాచీన కళింగ రాజధాని అయిన శ్రీముఖ లింగేశ్వరస్వామి పుణ్య క్షేత్రంలో వంశధార నది తీరాన జరిగింది. ముఖలింగేశ్వరస్వామి దర్శనం అనంతరం వంశధార నది తీరాన ఖారవేలు ఘాట్ వద్ద దీపోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్యే కూన రవికుమార్, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, పలువురు కళింగ పెద్దలు, సంఘం నాయకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు మరియు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పేడాడ నరసింగరావు, స్థానిక సర్పంచ్ తమన్నగారి సతీష్, టీడీపీ నాయకురాలు, మాజీ జెడ్పీటీసీ బగ్గు సుగుణమ్మ, టీడీపీ నాయకులు తర్ర బలరాం, దాలయ్య, బగ్గు గోవిందరావు, పంచరెడ్డి రామచంద్రారావు, గురుబిల్లి రమణమూర్తి, తదితర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## శభాష్ ఎంపీడీఓ..

### చలివేంద్రి సచివాలయ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

వీరఘట్టం, నవంబర్ 16 ప్రభాతవార్త



సచివాలయ వ్యవస్థ వచ్చినప్పటి నుంచి ఏ ఒక్క ఎంపీడీఓ కూడా లోతుగా సచివాలయ సిబ్బందిపై దృష్టి సారించిన దాఖలాలు లేవు. వారు ఆడిందే ఆట, పాడిందే పాటగా కొనసాగుతూ వస్తుందే తప్ప వారి పనితీరును పట్టించుకున్న దాఖలాలు మాత్రం నేటి వరకు కనిపించడం లేదు. అయితే ప్రస్తుత ఎంపీడీఓ బి.వెంకటరమణ సచివాలయాల వ్యవస్థను గాడిలో పెట్టాలనుకున్నారేమో గాని అనుకున్నదే తడువుగా పనిని మొదలు పెట్టేశారు. ఆయన వీరఘట్టం ఎంపీడీఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన్పటి నుంచి సచివాలయాల సిబ్బందికి మీ పనితీరును మార్చుకోండి అంటూ సున్నితంగా హెచ్చరిస్తూ వస్తున్నారే తప్ప నేటి వరకు సచివాలయాల జోలికి పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోయారు. అయితే ఆయన సహనాన్ని సచివాలయాల సిబ్బంది ఎందుకో మరిపెడ చెవిన పెట్టేశారు. దీంతో ఆయన విసుగు చెందినట్లు ఉన్నారేమో గానీ శనివారం నుంచి ఆయన సచివాలయాల వ్యవస్థను గాడిలో పెట్టి వాటి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని చలివేంద్రి సచివాలయాన్ని స్వయంగా వెళ్లి ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బంది పని వేళలను పాటించకపోవడం అలసత్వం వహించినట్లు గుర్తించి డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్‌లకు షాకాజ్ నోటీసులు ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రజలకు అనుకూలంగా పని చేయాలని, ప్రభుత్వం, ఉన్నతాధికారులు అప్పజెప్పిన పనులను తూచా తప్పకుండా నిర్దేశిత సమయంలో చక్కపెట్టాలని ఆయన ఉపోద్ఘాటించారు. అయితే ఎటువంటి మోహమాటాలకు తావు లేకుండా పనే పరమావధిగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓకు ప్రజలు బ్రహ్మారథం పడుతూ శభాష్ ఎంపీడీఓ అంటూ కితాబిస్తున్నారు. ఈ పరిణామంతో రానున్న రోజుల్లో మండలంలోని 24 సచివాలయాల పనితీరు మెరుగుపడుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నారా రామ్మూర్తినాయుడికి ఘన నివాళి



కోటబొమ్మాళి, నవంబర్ 17 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు తమ్ముడు నారా రామ్మూర్తినాయుడు మృతి బాధాకరమని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మండల నాయకులతో కలిసి స్థానిక ఎన్‌టిఆర్ కార్యాలయంలో రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కర్రి అప్పారావు, పూజారి శైలజ, దేవాది సింహాద్రమ్మ, లాడి శ్రీనివాస్, నంబాళ శ్రీనివాస్, పట్ట సింహాచలం, కోరాడ గోవింద తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కోటబొమ్మాళి, నవంబర్ 17 ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం రహదారిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో టెక్కలి మండలం తొలుసురుపల్లి గ్రామానికి చెందిన శిష్టి ప్రసాదరావుకు గాయాలయ్యాయి. తన ఇంటికి వచ్చిన కుమార్తె మౌనికను ఆమె అత్తవారు ఇల్లు అయిన రహమాన్‌పురంకు ద్విచక్ర వాహనంపై తీసుకు వెళ్తుండగా హరిశ్చంద్రపురం రోడ్డులో జాతీయ రహదారికి సమీపంలో ఒక మలుపు వద్ద ఎదురుగా వస్తున్న టాటా ఏసీ వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మౌనిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ తన తండ్రి ప్రసాదరావును తొలుత స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వి.సత్యన్నారాయణ తెలిపారు.

18-11pg10.qxd:18-11pg10.qxd 1/1/02 5:55 AM Page 1



# భారత్ మహిళల హాకీ జట్టు జైత్రయాత్ర

## 3-0తో చైనా ఓటమి



**ఢిల్లీ:** సొంతగడ్డపై భారత మహిళ హాకీ జట్టు తమ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌లో వరుసగా నలుగో విజయం నమోదు చేసింది. పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత చైనా జట్టుతో బీహార్‌లో జరిగిన నాలుగో రౌండ్ లీగ్ మ్యాచ్‌లో భారత్ జట్టు 3-0 గోల్స్ తేడాతో గెలిచింది. భారతన తరపున సంగీత కుమారి 32వ నిముషంలోను, కెప్టెన్ సలీమా టెటె 37వ నిముషంలోను, దీపిక 60వ నిముషంలో ఒక్కో గోల్ సాధించారు.

మ్యాచ్ మొత్తంలో భారత్ జట్టుకు 5 పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. ఇందులో చివరిదైన 5 పెనాల్టీ కార్నర్‌ను దీపిక గోల్‌గా మలిచింది. తమకు లభించిన ఏకైక పెనాల్టీ కార్నర్‌ను చైనా జట్టు వృధా చేసుకుంది. ఈ మ్యాచ్‌లో భారతన జట్టుకు ఆరంభంలో గట్టి పోటీ లభించింది. తొలి రెండు క్వార్టర్‌లు ముగిసే సరికి ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. మూడో క్వార్టర్‌లో భారత్ క్రీడాకారిణులు ఒక్కసారిగా విజృంభించి 5 నిముషాల వ్యవధిలో 2 గోల్స్ సాధించారు. చివరి నిముషంలో దీపిక గోల్‌తో భారత్ విజయం సంపూర్ణమైంది. ఇక ఇతర నాలుగో రౌండ్ లీగ్ మ్యాచ్‌ల్లో జపాన్ 2-1తో మలేషియాపైన, కొరియా 4-0తో థాయ్‌లాండ్‌పై గెలిచాయి. కాగా ఆరు జట్ల మధ్య లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఆడిన 4 మ్యాచ్‌ల్లోనూ గెలిసి 12 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. మూడు మ్యాచ్‌ల్లో నెగ్గిన చైనా జట్టు 9 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ రెండు జట్లకు ఇప్పటికే సెమీ ఫైనల్ బెర్తులు ఖరారయ్యాయి.

# తెలంగాణ గ్రాండ్ మాస్టర్ అర్జున్ సంచలనం



ఢిల్లీ: భారత్ నంబర్ వన్, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ సంచలనం సృష్టించాడు. ప్రపంచ నవంబర్ వన్, నార్వే దిగ్గజం మాగ్నస్ కార్గ్‌సన్‌పై అర్జున్ విజయం సాధించాడు. ఎనిమిదో రౌండ్ గేమ్‌లో అర్జున్ ఎత్తులకు చిత్తయిన కార్గ్‌సన్ 20 ఎత్తుల్లో ఓటమి పాలయ్యాడు. ఓపెన్ విభాగంలో 10 మంది మేటి గ్రాండ్ మాస్టర్ల మధ్య 18 రౌండ్ల పాటు బ్లిట్జ్ టోర్నీ జరుగుతోంది. తొలి రోజు 9 రౌండ్ గేములు జరిగాయి. 9 రౌండ్ గేమ్‌లు ముగిశాక కార్గసన్ 6.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, బారత్ గ్రాండ్ మాస్టర్లు ప్రజ్ఞానంద 6 పాయింట్లతో 2వ స్తానంలోను, అర్జున్ 5.5 పాయింట్లతో 3వ స్థానంలో ఉన్నారు. తొలి రోజు అర్జున్ నొదిర్‌బెక్, నిహాల్ సరీన్, విదిత్, కార్గ్‌సన్‌లపై 4 గేముల్లో గెలిచి, విన్సెంట్, డానిల్ దుబోవ్, నారాయణన్‌తో 3 గేములను డ్రా చేసుకుని, సో వెస్లీ, ప్రజ్ఞానందతో 2 గేముల్లో ఓడిపోయాడు. ఇదే టోర్నీలోని మహిళల బ్లిట్జ్ విభాగంలో తొలి రోజు 9 రౌండ్ గేములు ముగిశాక బారత్ ప్లేయర్లు దివ్య దేశ్‌ముఖ్, వంతిక అగర్వాల్, కోనేరు హంపి 4.5 పాయింట్లతో సంయుక్తంగా నాలుగో స్థానంలో ఉన్నారు. భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక 4 పాయింట్లతో 7వ స్థానంలోను, వైశాలి 3.5 పాయింట్లతో 9వ స్థానంలో ఉన్నారు.



# భారీ స్కోరైనా.. తప్పని ఇంగ్లండ్ ఓటమి

## వెస్టిండీస్ ఓపెనర్ల ఊచకోత

**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో నాలుగోటీ20లో వెస్టిండీస్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టు కుంది. ఇంగ్లీష్ జట్టు విధించిన భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించింది. 5 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించిన వెస్టిండీస్ క్లీన్‌స్వీప్ గండం నుండి బయటపడింది. స్వదేశంలో వెస్టిండీస్ బట్లర్ బృందంతో 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా తొలి మూడు మ్యాచ్‌లల్లో గెలిచిన ఇంగ్లండ్ ఇప్పటికే సిరీస్‌ను కైవలసం చేసుకుంది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య సెయింట్ లూయిస్ వేదికగా ఆదివారం తెల్లవారు జామున నాలుగో టీ20 జరిగింది. డారెన్ సామీ జాతీయ క్రికెట్ స్టేడియంలో టాస్ గెలిచిన వెస్టిండీస్ తొలుత బౌలింగ్‌ను ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు ఫీల్ సాల్ట్, విల్ జాక్స్ అదిరిపోయే ఆరంభం అందించారు. సాల్ట్ 35 బంతుల్లోనే 5 పోర్లు, 4 సిక్స్‌లతో 55 పరుగులు చేయగా, జాక్స్ 12 బంతుల్లోనే 1 ఫోర్, 2 సిక్సర్లుతో 25 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లలో కెప్టెన్ జోస్ బట్లర్ 23 బంతుల్లో 38 పరుగులతో రాణించగా, జాకోబ్ బెతెల్ మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. మొత్తంగా 32 బంతులు ఎదుర్కొన్న బెతెల్ 4 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 62 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆఖర్లో సామ్ కర్రాన్ ధనాధన్ ఇన్నింగ్స్ 13 బంతుల్లో 24 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. ఫలితంగా ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 218 పరుగులు చేసింది. వెస్టిండీస్ బౌలర్లలో గుడకేశ్ మోటీ 2 వికెట్లు, అల్జారీ జోసెఫ్, రోస్టన్ ఛేజ్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఇక కొండత లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ ఆది నుండి దుమ్ము లేపింది. ఓపెనర్లు ఎవిన్ లూయిస్, షాయీ హోప్ సుడిగాలి ఇన్నింగ్‌సతో పరుగుల విధ్వంసం సృష్టించారు. ఇంగ్లండ్ బౌలింగ్‌ను ఊచకోత కోస్తూ లూయిస్ సిక్సర్ల వర్షం కురిపించగా, హోప్ బౌండరీలతో పరుగులు రాబట్టాడు. లూయిస్ మొతతనంగా 31 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సర్లతో 68 పరుగులు చేయగా, హోప్ 24 బంతుల్లో 7 ఫోర్లు 3 సిక్సర్ల సాయంతో 54 పరుగుల స్కోర్ చేశాడు. వీరి మెరుపు అర్ధ శతకాలకు తోడు కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ 38 పరుగులు, షెర్ఫానే రూథర్‌ఫర్డ్ 29 పరుగలతో నాటౌట్‌గా విలువైన ఇన్నింగ్స్ ఆడారు. ఫలితంగా 19 ఓర్లలోనే వెస్టిండీస్ టార్గెట్‌ను పూరిన తచేసింది. 5 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసి ఇంగ్లండ్‌పై ఘన విజయం సాధించింది.

# ఒక్క సెంచరీ చేయని స్టార్స్

## మూడు ఫార్మాట్లలోనూ వైఫల్యం

## ఈ జాబితాలో విరాట్ కోహ్లీ




**ఢిల్లీ:** దేశాలన్నీ ప్రస్తుతం టీ20, వన్డే సిరీస్‌లతో బిజీబిజీగా ఉన్నాయి. ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ20 వరల్డ్ కప్ సహా పలు కీలక సిరీస్‌లు జరిగాయి. చాలా మంది ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. కానీ కొందరు స్టార్ ప్లేయర్లు మాత్రం తీవ్ర నిరాశపరిచారు. మూడు ఫార్మాట్‌లలోనూ ఆకట్టుకోలేకపోయారు. గడచిన 10 నెలల్లో ఇప్పటి వరకూ ఒక్క సెంచరీకూడా నమోదుచేయలేకపోయారు. ఈఏడాది ఒక్క సెంచరీ కూడా లేకుండా ఎక్కువ ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్లుగా నిరాశపరిచారు. అటువంటి వారిలో విరాట్ కోహ్లీ ఒకడు. టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఈ ఏడాది దారుణంగా ఆడుతున్నాడు. ఇప్పటి వరకూ 25ఇన్నింగ్స్‌లు ఆడినప్పటికీ ఒక్కటికూడా సెంచరీ చేయలేకపోయాడు. ప్రస్తుత తరం సెంచరీల రారాజుగా భావించే కోహ్లీ ఈఏడాది పదకొండు నెలలుగడుస్తున్నా ఒక్క శతకం కూడా బాదలేదు. ఇది భారత్‌క్రికెట్ వర్గాలనుసైతం కలవరపాటుకు గురిచేసింది. అంతేకాకుండా పలు మ్యాచ్‌ల్లో రెండంకెల స్కోర్లు కూడా చేయలేక వైఫల్యం చెందాడు. అయితే త్వరలోనే ప్రారంభం కానున్న బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. ఈ సిరీస్ లోనైనా అతడు సెంచరీ చేస్తాడని భావిస్తున్నాయి. ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ ఈ ఏడాది ఇంత వరకూ ఒక్క సెంచరీ కూడా కొట్టలేకపోయాడు. మూడు ఫార్మాట్‌లలో కలిపి ఏకంగా 29 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతడు సాధించిన అత్యధిక స్కోరు 75 పరుగులు మాత్రమే. మొత్తంగా ఈ సంవత్సరంలో బాబర్ ఇంత వరకూ 888 పరుగులు చేశాడు. ఈ లిస్టులో మరో పాకిస్థాన్ ఆటగాడు సైమ్ ఆయుబ్ ఉన్నాడు. ఈ సంవత్సరంలో ఒక్క మ్యాచ్‌లోనూ 100 పరుగులు కూడా చేయలేదు. మొత్తం 29 ఇన్నింగ్స్‌లలో 634 పరుగులు చేశాడు. ఇతని అత్యధిక స్కోరు 82 పరుగులుగా ఉంది. అలాగే న్యూజిలాండ్ ప్లేయర్ గ్లెన్ ఫిలిప్స్ కూడా ఈఏడాది ఇంతవరకూ ఇంకా సెంచరీచేయలేదు. ఈ యేడాది లో 27ఇన్నింగ్స్‌ల్లో 701 పరుగులుచేశాడు. అతడి అత్యధిక స్కోరు 78 పరుగులే కావడం విశేషం. ఇక ఆస్ట్రేలియా కీలక ఆటగాడు మిచెల్ మార్ష్ ఈ ఏడాది 27 ఇన్నింగ్స్‌ల్లో బరిలోకి దిగినప్పటికీ అంతంత మాత్రంగానే ప్రదర్శన చేశాడు. ఒక్క మ్యాచ్‌ల్లోనూ మూడంకెల స్కోర్ నమోదుచేయలేదు. మొత్తం689పరుగులు చేయగా, వీటిల్లో అత్యధిక స్కోరు 80పరుగులే ఉన్నాయి. ఈ స్టార్ ఆటగాళ్లు ఎంతో మంచి ప్రదర్శనతో సెంచరీలు కొడతారని ఆశించిన అభిమానులకు చివరకు నిరాశ తప్పలేదు.

# పురుషుల హాకీ జట్టుకు తొలిసారి జాతీయ టైటిల్




**ఢిల్లీ:** సుదీర్ఘ చరిత్ర కలిగిన జాతీయ సీనియర్ పురుషుల హాకీ ఛాంపియన్‌షిప్‌లో కొత్త ఛాంపియన్ అవతరించింది. చెన్నైలో ముగిసిన ఈ ప్రతిష్టాత్మక ఛాంపియన్‌షిప్‌లో ఒడిశా జట్టు తొలిసారి టైటిల్‌ను సొంతం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో ఒడిశాజట్టు 5-1 గోల్స్ తేడాతో 3సార్లు ఛాంపియన్ అయినహరియాణా జట్టును బోల్తాకొట్టించి జాతీయఛాంపియన్‌గా నిలిచింది. ఒడిశా తరపున శిలానంద్ లాక్రా 48వ నిముషం, 57వ నిముషం, 60 నిముషాల్లో 3 గోల్స్ సాధించగా, రజత్ ఆకాశ్ టేర్కే 11వ నిముషంలో, ప్రతాప్ లాక్రా 39వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. హరియాణా జట్టుకు జోగేందర్ సింగ్ 55వ నిముషంలో ఏకైక గోల్‌ను అందించాడు. 96 ఏళ్ల చరిత్ర కలిగిన జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ఒడిశా జట్టుకిదే తొలి టైటిల్ కావడం విశేషం.. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ జట్టు 2-1తో మణిపూర్ జట్టును ఓడించింది.

## వాణిజ్యం

# ఈక్విటీ పెట్టుబడుల్లో సెలక్షన్ మస్ట్

**ముంబై, నవంబరు 17:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడం కాస్త రిస్క్‌తో కూడుకున్న వ్యవహారమే. అయితే సరైన అవగాహనతో, పక్కా వ్యూహంతో పెట్టుబడి పెడితే కచ్చితంగా లాభాలు సంపాదించే అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్లో స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్, లార్జ్ క్యాప్ స్టాక్స్ ఉంటాయి. వీటి గురించి కచ్చితమైన అవగాహన ఉండాలి. అప్పుడే వీటిలో పెట్టుబడులు పెట్టి, మీ ఆర్థిక లక్ష్యాన్ని నెరవేర్చుకోగలరు. డైవర్సిఫికేషన్ స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్, లార్జ్ క్యాప్ స్టాక్‌లను కంపెనీల పరిమా



ణం, మార్కెట్ కేపిటలైజేషన్ ఆధారంగా వర్గీకరిస్తారు. భారీ పెట్టుబడితో, పెద్ద స్థాయిలో వ్యాపారం చేసే కంపెనీ స్టాక్‌లను లార్జ్ క్యాప్ స్టాక్స్ అంటారు. ఇలాంటి కంపెనీలు ఎలాంటి ఒడుదొడుకులు వచ్చినా, తట్టుకొని నిలబడ గలుగుతాయి. పెట్టుబడిదారులకు దీర్ఘకాలంలో మంచి రాబడులను అందిస్తాయి. స్మాల్‌క్యాప్ కంపెనీలకు భారీ పెట్టుబడులు ఉండవు. అలాగే వాటి వ్యాపార పరిధి కూడా తక్కువగానే ఉంటుంది. కనుక మార్కెట్ ఒడుదుడుకులను ఇవి తట్టుకోలేవు. కానీ అన్నీ కలిసి వస్తే, ఇవి పెట్టుబడిదారులకు భారీ లాభాలను ఆర్జించిపెట్ట గలవు. మిడ్ క్యాప్ కంపెనీల పరిస్థితి కాస్త భిన్నంగా ఉంటుంది. మిడ్ క్యాప్ కంపెనీలకు భారీ పెట్టుబడుల మద్దతు ఉండదు. కానీ చిన్నపాటి మార్కెట్ అస్థిరతలను ఇవి కొంత వరకు తట్టుకోగలవు. అదే సమయంలో ఇవి మంచి గ్రోత్ పొటెన్షియాలిటీని కలిగి ఉంటాయి. కనుక పెట్టుబడిదారులు తమ పోర్ట్‌ఫోలియోను డైవర్సిఫై చేసుకోవాలి. అంటే తమ పోర్ట్‌ఫోలియోలో తగు నిష్పత్తిలో స్మాల్‌క్యాప్, మిడ్ క్యాప్,లార్జ్ క్యాప్ స్టాక్స్‌ను చేర్చుకోవాలి. అప్పుడే రిస్క్‌తగ్గుతుంది. దీర్ఘకాలంలో మంచి రాబడులు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. గ్రోత్ ఆపర్చ్యూనిటీస్ స్మాల్‌క్యాప్ కంపెనీలకు వృద్ధి అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా కొత్తగా ప్రారంభించిన కంపెనీలు, బిజినెస్‌లు, స్టార్టప్‌లకు మంచి గ్రోత్ పొటెన్సియాలిటీ ఉంటుంది. కనుక పెట్టుబడిదారులకు భారీ లాభాలు వచ్చే అవకాశముంది. అయితే వీటికి మార్కెట్ కేపిటలైజేషన్ తక్కువగా ఉంటుంది. కనుక మార్కెట్ ఒడుదుడుకులను ఇవి తట్టుకోలేకపోవచ్చు. ఇది పెట్టుబడిదారులకు కాస్త రిస్క్ అనే చెప్పవచ్చు. లార్జ్ క్యాప్ కంపెనీల వద్ద భారీ స్థాయిలో మూలధనం ఉంటుంది. కనుక మార్కెట్ ఒడుదొడుకులను తట్టుకుని ఇవి నిలబడగలుగుతాయి. కనుక పెట్టుబడిదారులకు నష్ట భయం తక్కువగా ఉంటుంది. పైగా దీర్ఘకాలంలో మంచి రాబడులు సంపాదించే అవకాశముంటుంది. మిడ్ క్యాప్ కంపెనీ పరిస్థితి కాస్త మధ్యస్థంగా ఉంటుంది. దీనిలో రిస్క్, రివార్డ్ రెండూ సమాన స్థాయిలో ఉంటాయి. కనుక మీ పోర్ట్‌ఫోలియోలో ఈ మూడు కేటగిరీల స్టాక్‌లను తగు నిష్పత్తిలో చేర్చుకోవడం మంచిది. ఎకనామిక్ ట్రెండ్స్ మార్కెట్‌ట్రెండ్స్, సెక్టోరల్ పెర్ఫార్మెన్స్ ఆధారంగా స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్ ఫండ్స్ ప్రతిస్పందిస్తూ ఉంటాయి.

# అమ్మకాల్లో ఇ-కామర్స్ జోష్

**న్యూఢిల్లీ, నవంబరు 17:** పండుగ సీజన్ దుమ్మురేపిం ది. బిలియన్ల అమ్మకాలతో ఇ-కామర్స్ రంగం మరింత దూసుకెళ్లింది. భారతదేశంలో దసరానుంచి దీపావళి వరకు పండుగ సీజన్ అమ్మకాలు రికార్డులు బద్దలుకొట్టాయి. టైర్ 2-3 నగరాల ద్వారా నడిచే భారతదేశ ఇ-కామర్స్ రంగం ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో సుమారుగా 14 బిలియన్ల (రూ.1.18లక్షల కోట్ల కంటే ఎక్కువ) స్థూల వాణిజ్య విలువ (జిఎంవి) నమోదు చేసింది. గత సంవత్సరం పండుగ కాలంలో పోలిస్తే, ఈ సంవత్సరం ఫెస్టివల్ సీజన్ 12 శాతం వృద్ధిని సూచిస్తుందని ఒక నివేదిక తెలిపింది. నివేదిక ప్రకారం, శీఘ్ర వాణిజ్యం (చిరు విక్రయాలు), ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, పర్సనల్ కేర్ (బిపిసి), గృహోపకరణాలు, కిరాణాసామాగ్రితో సహా పలువర్గాలలో స్థిరమైన వినియోగదారు ఖర్చులు ఈ వృద్ధికి దోహదపడ్డాయని తెలిపింది. ప్రీమియంఉత్పత్తులు, తక్కువ సగటు అమ్మకపు ధర (ఎఎస్‌పి) వస్తువులతో అధిక కొనుగోళ్లు, ఈ పండుగ సీజన్‌లో (సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 31 వరకు) డైనమిక్ వినియోగదారుల మార్కెట్‌ను సూచించింది. పెద్ద ఉపకరణాలు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్ వంటి అధిక ఎఎస్‌పి ఉత్పత్తులు మెట్రో ప్రాంతాలలో బలమైన డిమాండ్‌ను కలిగి ఉండగా, ఫ్యాషన్, ఎఎస్‌పిలో సరసమైన వస్తువులు ఇతర ప్రాంతాలలో ఫ్రీక్వెన్సీ వృద్ధిని కొనసాగించాయని నివేదిక పేర్కొంది. 'భారత్‌లో 2024 పండుగ సీజన్ (టైర్ 2+ కస్టమర్లు) ఖర్చు సామర్థ్యానికి మాకు భరోసా ఇస్తుంది. ఈ కస్టమర్‌లు ఇ కామర్స్‌పై తమ నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు ఆన్‌లైన్‌లో వాలెట్‌లో ఎక్కువవాటాను తీసుకువచ్చారు. దీంతో రాబోయే కొన్నేళ్లలో ఇకామర్స్ వృద్ధిని కొనసాగించడానికి మేము సిద్ధంగా ఉన్నాము' అని పేర్కొంది. చిన్న నగరాలు ఖర్చులలో అత్యధిక వృద్ధి రేటును ప్రదర్శించాయి. 2024లో 13శాతానికి ఎగబాకాయి. తగ్గింపుల లభ్యత-ఆఫర్లు టైర్2+ కస్టమర్‌లు అధిక ఎఎస్‌పి ఉత్పత్తులను కేటగిరీలలో కొనుగోలు చేయడానికి వీలు కల్పించింది. ఇంకా, ప్రీపెయిడ్ లావాదేవీలలో మార్కెట్ పెరుగుదల ఉంది. ఇది చిన్న పట్టణాలలో షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరిచింది. కొత్త దుకాణదారుల సముపార్జనల రేటు మందగించినప్పటికీ ప్రతి దుకాణదారుల వ్యయం 56 శాతం పెరిగింది.



# ఇ -బ్యాంకుల్లో మీ డబ్బులు సేఫ్: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, నవంబరు 17:** దేశంలో చాలా మంది తమ బ్యాంక్ ఖాతాను తెరవటానికి ముందు వందసార్లు ఆలోచిస్తుంటారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది తమకు సమీపంలోని ఏదైనా గ్రామీణ బ్యాంక్ లేదా పోస్టాఫీసు వద్ద డబ్బును పొదుపు చేసుకునేందుకు అకౌంట్ ఓపెన్ చేస్తుంటారు. ప్రభుత్వ హామీ ఉన్న బ్యాంకులు ఉన్నప్పటికీ

దేశంలో ఇప్పటికీ చాలా మంది మన పెద్దవాళ్లు బ్యాంకులను నమ్మటంలో వెనుకడుగువేస్తుంటారు. దానికి కారణం వారి బాల్యంలో నష్టాలతో కనుమరుగైన అనేక బ్యాంకులేనని వారు చెబుతుంటారు. అయితే ఇప్పుడు ప్రతి ఏటా మాదిరిగానే రిజర్వు బ్యాంక్ దేశంలోని బ్యాంకులకు సంబంధించి ఒక జాబితాను ప్రకటించింది. పతనం అవ్వటానికి ఆస్కారం లేని కొన్ని బలమైన బ్యాంకులకు సంబంధించిన జాబితాను ఈ క్రమంలో ఆర్బీఐ వెల్లడించింది. తాజాగా రిజర్వు బ్యాంక్ డొమెస్టిక్ సిస్టమ్యాటికల్లీ ఇంపార్టెంట్ బ్యాంకుల (డిఎస్ఐబి) జాబితాను విడుదల చేసింది. 2023లోమాదిరిగానే జాబితాను సిద్ధం చేసిందని వెల్లడైంది. సిస్టమ్యాటికల్లీ ఇంపార్టెంట్ బ్యాంకులు ఆర్‌బిఐచే గుర్తించబడిన ఆర్థిక సంస్థలు. వీటి పతనం ఆర్థిక సంక్షోభాన్ని ప్రేరేపించటంతో పాటు మొత్తం ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయి. అందువల్లనే వీటిని ఆర్బీఐ చేత (డిఎస్ఐబి)గా గుర్తించబడ్డాయి. దీనిని 2014లో ప్రారంభించిన తర్వాత.. 2015-16లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంకులు జాబితాలో చోటు దక్కించుకున్నాయి. దీని తర్వాత 2017లో స్టేట్ బ్యాంక్, ఐసీఐసీఐతో పాటుగా హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ డిఎస్ఐబి జాబితాలో చోటు దక్కించుకున్నాయి. తాజా డిఎస్ఐబి రూల్స్ ప్రకారం స్టేట్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సీ ఫ్రేమ్‌వర్క్ కింద ఏప్రిల్ 2025 నుంచి మరింత కేపిటల్ మెయిన్టెన్ చేయాల్సి ఉంటుంది. ఫ్రేమ్‌వర్క్ ప్రకారం నియమించబడిన బ్యాంకులు వాటి వ్యవస్థాగత ప్రాముఖ్యతను బట్టి తగిన బకెట్లలో ఉంచబడతాయి. అధిక బకెట్‌కు రుణదాత ఇతర ఫైనాన్స్ మెట్రిక్స్



కాకుండా పెద్ద కేపిటల్ బఫర్‌ను నిర్వహించడం అవసరం. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ కేపిటల్ అవసరాలు గతంలో ఉన్న 60శాతం నుంచి 20బేసిస్ పాయింట్లు పెంచబడి 80 శాతానికి చేర్చబడిందని ఆర్బీఐ పేర్కొంది. అలాగే హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ ప్రస్తుతం క్యాపిటల్ అవసరాలను 20శాతం నుంచి 40శాతానికి పెంచుతుందని ఆర్‌బీఐ తెలిపింది. అలాగే ఐసీఐసీఐ బ్యాంక్ 20 శాతం మూలధన అవసరాన్ని నిర్వహించాల్సి ఉంటుందని సెంట్రల్‌బ్యాంక్ తన నివేదికలో తేటతెల్లంచేసింది. దీని ప్రకారంప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు ప్రైవేటు రంగానికి చెందిన ఐసీఐసీఐ, హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంకులు ఖాతాలు తెరవటానికి అత్యంత సురక్షితమైనవిగా పేర్కొనబడ్డాయి.


# కాసులు కురిపిస్తున్న స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 17:** ప్రస్తుతం స్టాక్‌మార్కెట్‌పైనా శ్రద్ధ చూపుతున్నారు. అయితే ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం భారతీయ కుటుంబాలు గత పదేళ్లలో స్టాక్ మార్కెట్ ద్వారా ఒక లక్ష కోట్ల డాలర్లు సంపాదించాయి. దేశంలో స్టాక్ మార్కెట్‌కు పెరుగుతున్న ఆదరణకు ఈలెక్కలు ప్రమాణికంగా నిలుస్తున్నాయి. గతంతో పోల్చితే ఇప్పుడు స్టాక్ మార్కెట్‌కు ఆదరణ పెరిగినందున పెట్టుబడులు, రాబడి కూడా పెరిగే అవకాశంఉంది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ అయిన మోర్గాన్ స్టాన్లీ ఈ నివేదికను వెల్లడించింది. దీని ప్రకారం, భారతీయులు స్టాక్ మార్కెట్ నుంచి లాభాలు ఆర్జిస్తున్నారు. అయితే ఈక్విటీలలో మాత్రం ఇప్పటికీ తక్కువగానే పెట్టుబడి పెడుతున్నారు. ఇది వారి ఆదాయంలో మూడుశాతం మాత్రమే ఉంది. రాబోయే యేడాదిలో ఈ సంఖ్య రెండింతలకు చేరుకుంటుంది. దేశంలో గత పదేళ్లలో జాబితా చేయబడిన అన్ని కంపెనీల మార్కెట్ కేపిటలైజేషన్ మార్చి 2014 నాటికి 1.2 లక్షల కోట్ల డాలర్ల నుంచి 5.4 లక్షల కోట్ల డాలర్లకు చేరుకున్నాయి. ఇది ప్రపంచంలో ఐదో అతిపెద్ద మార్కెట్‌గా మారింది. గ్లోబల్ కేపిటలైజేషన్‌లో దేశం వాటా 2013లో కేవలం 1.6శాతం మాత్రమే ఉండేది. ఇప్పుడు 2024నాటికి 4.3శాతానికి చేరుకుంది. గత దశాబ్దంగా బంగారం 22 శాతం పెరిగిన ఎక్కువ సంపదను తీసుకువచ్చింది. బంగారం, ఈక్విటీలలో పెట్టుబడులు ప్రస్తుతం ఆశాజనకంగానే ఉన్నాయి. పెట్టుబడిదారులకు రాబడిని అందిస్తున్నాయి.



# ఉత్పాదకత పెంపులో ఎఐ బూస్ట్

**న్యూఢిల్లీ, నవంబరు 17:** ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకు తోడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ప్రభావంతో 2025లో టెక్నాలజీ అమలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలకు ప్రాధాన్యత పెరుగుతుందని నాస్కామ్ చైర్‌పర్సన్ సింధు గంగాధరన్ అభిప్రాయపడ్డారు. ఎఐతో పెద్ద ఎత్తున కోతలు ఉంటాయన్న అంశంపై ఆదేశిస్తూ.. నైపుణ్యాల పెంపు, ఉత్పాదకత పెంపొందించడంలో ఏఐని సహాయకారిగా చూడాలన్నారు. దీన్ని అసాధారణ సాంకేతికతగా అభివర్ణించారు. దీనివల్ల ఉద్యోగాల నష్టం తగ్గేనంటూ.. ఊత్పాదకతను కోరుకుంటున్నానని, ఎన్నో ప్రయోజనాలను అందిస్తుందని తెలియజేస్తోంది. మారుతున్న అవసరాలకు అనుగుణంగా కొనసాగాలంటే వ్యాపార సంస్థలు అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని ఆమె చెప్పారు. ఈ సంస్థ పరిమాణంతో సంబంధం ఉంది. సాంకేతికపరంగా వస్తున్న మార్పుల నేపథ్యంలో బలమైన భాగస్వామ్యాలతోనే పెద్ద సవాళ్లను అధిగమించి, రాణించగలమన్నారు. లాంగ్వేజ్ నమూనాలను అర్థం చేసుకుని, వాటిని ఏ విధంగా వినియోగించుకోగలమో చూడాలని సూచించారు. భారత్‌లో ఏఐ మిషన్ నైపుణ్యాల పెంపునకు ప్రాధాన్యత అవ్వాలన్నారు. ఎస్‌ఏపీ ల్యాబ్స్ ఇండియా చీఫ్‌గానూ పనిచేస్తున్న గంగాధరన్ విటా 2,500-3,000 మేర ఉద్యోగులను పెంచుకుంటున్నట్లు చెప్పారు. బెంగళూరు, గురుగ్రామ్, పుణె, ముంబై, హైదరాబాద్‌లో ఎస్‌ఏపీకి కేంద్రాలున్నాయి. ఇక్కడ అత్యుత్తమ నైపుణ్యాలను గుర్తించడం వారికి కీలకమన్నారు. ఎస్పీకి భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి కేంద్రంగా ఉందని సంస్థ సీఈవో క్రిస్టియన్ క్లీన్ తెలిపారు. భవిష్యత్‌లో అతిపెద్ద కేంద్రాల్లో ఒకటిగా అవతరిస్తుంది. ప్రస్తుతం ఎస్పీకి టాప్10 దేశాల్లో ఒకటిగా ఉంటున్నట్లు చెప్పారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.